అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సోమవారం 3-4-2023

సమగ్ర తెలుగు దినపత్రిక



ఆర్‌ఎల్‌వీ ఎల్‌ఈఎక్స్ ప్రయోగం సక్సెస్

కర్నాటక చిత్రదుర్గలో పరీక్ష

వివరాలు 5లో..

సంపుటి : 9 సంచిక : 92 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50

వ్యక్తిగత స్వేచ్ఛను బలిపెట్టొద్దు

న్యాయసమ్మతం కాని సుదీర్ఘ జైలు సరికాదు : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : న్యాయసమ్మతం కాని పద్ధతిలో ఎవరూ జైలు శిక్ష అనుభవించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నేరాలను నిరోధించడం, శాంతి భద్రతలను కాపాడటం రాష్ట్రాల బాధ్యత అయినప్పటికీ, వ్యక్తిగత స్వేచ్ఛను బలిపెట్టకూడదని పేర్కొంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 167 (2)లోని ప్రొవిసో (ఎ) ప్రకారం రిమాండ్ తేదీ నుంచి 60 రోజులలోపు దర్యాప్తు చేస్తున్న సంస్థ చార్జీషీటు దాఖలు చేయడంలో విఫలమైతే, నిందితుడు డిఫాల్ట్ బెయిల్‌కు అర్హుడు. నిర్దిష్ట కేటగిరీ నేరాలకు, నిర్ణీత వ్యవధిని 90 రోజుల వరకు పొడిగించవచ్చు. రిమాండ్ విధించిన తేదీ నుంచే ఆ గడువును లెక్కించాలా? ఆ రోజును మినహాయించాలా? అనే చట్టపరమైన వివాదం సుప్రీంకోర్టు పరిశీలనకు వచ్చింది. ఈ అంశంపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ ...5లో




ఈడీ దాడి

2018 నుంచి 505 శాతం పెరిగిన కేసులు

- 2555 శాతం ఎగబాకిన సోదాలు
- రూ. 95,432 కోట్లు అటాచ్

న్యూఢిల్లీ : మోడీ పాలనలో గత కొన్నేండ్లుగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు అధికమయ్యాయి. ఫెమాకు సంబంధించి మనీలాండరింగ్, పీఎంఎల్‌ఏ కింద అనేక మంది రాజకీయ నాయకులు, వ్యక్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థ కేసులను నమోదు చేస్తున్నది. ఈడీ ద్వారా నమోదైన కేసుల సంఖ్య గత నాలుగేండ్లలోనే 500 శాతానికి పైగా పెరగటం గమనార్హం. ఇలా మోడీ పాలనలో గత కొన్నేండ్లుగా ఈడీ దాడులు, నమోదు చేస్తున్న కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలను, ఆ పార్టీకి విరాళాలు ఇవ్వని సంస్థలు, వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటున్నదనే ఆరోపణలు వెలువడుతున్నాయి. దాడులు, కేసులు ఎన్నున్నా వాటిలో నేర నిరూపణ రేటు కేవలం 0.5 శాతం ఉండటం ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తున్నది. కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలను తమపై రాజకీయ ఆయుధాలుగా వాడుతున్నదని ప్రతిపక్షపార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం విదితమే.

మాటలే..చేతల్లేవ్..



ఉపాధి..విద్య..శిక్షణ.. ఏదీ లేదు • 33 శాతం మంది భారతీయ యువత పరిస్థితిది

మోడీ పాలనలో దేశ యువత పరిస్థితి ఎంత దయనీయంగా ఉన్నదో తెలియజేసే సమాచారమిది. భారత్‌లో మొత్తం 33 శాతం మంది యువత ఎలాంటి ఉద్యోగ, ఉపాధి, విద్య, శిక్షణకు నోచుకోవటం లేదు. అంటే ప్రతి ముగ్గురిలో ఒకరు ఈ కోవకు చెందిన వారే. ఇందులో మహిళల సంఖ్య అత్యధికంగా ఉండటం గమనార్హం. ప్రభుత్వా నికి చెందిన నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్‌ఎస్‌ఎస్‌ఓ)కు చెందిన మల్టిపుల్ ఇండికేటర్ సర్వేలో వెల్లడైన నివేదిక సారమిది. ఈ సర్వేలో భాగంగా 2021లో 2.76 లక్షలకు పైగా ఇండ్ల నుంచి సమాచారాన్ని సేకరించి రూపొందించిన ఈ నివేదికను ఇటీవలే విడుదల చేశారు.

వీరిలో మహిళల సంఖ్యే ఎక్కువ ఎన్‌ఎస్‌ఎస్‌ఓ సర్వే సమాచారం

న్యూఢిల్లీ : భారత జనాభాలో మూడో వంతు ఉన్న యువతను మోడీ సర్కారు విస్మరిస్తున్నది. దేశంలోని యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నది 2014 సాధారణ ఎన్నికల సందర్భంగా మోడీ ఇచ్చిన కీలక హామీల్లో ఒకటి. అయితే, తొమ్మిదేండ్లు గడుస్తున్నా.. ఆ హామీని కేంద్రంలోని ఎన్డీయే సర్కారు నిలబెట్టు కోలేదు. దీంతో దేశ యువత నిరుద్యోగ సమస్యతో సతమతమవుతున్నది.


విద్య, ఉద్యోగం, శిక్షణను పొందలేకపోతున్నది. ఇప్పటికే పలు జాతీయ నివే దికలు ఈ విషయాన్ని స్పష్టం చేయగా, తాజాగా వెలువడిన ఎన్‌ఎస్‌ఎస్‌ఓ సర్వే నివేదిక సైతం ...2లో

మహిళలు చేసే ఇంటి శ్రమ లెక్కలోకి రావడం లేదు. వారు తమ ఇంటి పనుల్లోనే (అన్‌పెయిడ్ డొమెస్టిక్ లేబర్) నిమగ్నమై ఉండటంతో వారికి ఇలాంటి పరిస్థితి ఎదురవుతున్నది. తాము ఇంటి పనుల్లో నిమగ్నమై ఉన్నామని 90 శాతం మంది మహిళలు తెలిపారు. యువకుల విషయంలో ఇది 7.3 శాతంగానే ఉండటం గమనార్హం.

ప్రపంచ సగటు కంటే ఎక్కువ

ఈ నివేదిక ప్రకారం.. భారత్‌లో విద్య ఉపాధి, శిక్షణ లేని (నాట్ ఇన్ ఎడ్యుకేషన్, ఎంప్లాయ్‌మెంట్, ట్రెనింగ్ - నీట్) యువత (15 నుంచి 29 ఏండ్ల మధ్య ఉన్నవారు) సంఖ్య 33 శాతంగా ఉన్నది. అయితే, ఐక్యరాజ్య సమితి వెల్లడించిన గణాంకాల ప్రకారం ప్రపంచ సగటు 22 శాతంగానే ఉండటం గమనార్హం. భారత్‌లో లింగ అంతరం కూడా చాలా ఎక్కువగా ఉన్నది. యువకుల్లో 15.4 శాతం మంది మాత్రమే ఈ జాబితా (నీట్)లో ఉండగా, యువతుల సంఖ్య 51.7 శాతంగా ఉన్నది.

'ఉద్యోగం కంటే పెండ్లికే ప్రాధాన్యతనిస్తున్న తల్లిదండ్రులు'



దేశ యువతకు విద్య, ఉద్యోగం, శిక్షణ వంటివి అందకపోతున్నప్పటికీ.. వారిలో ఏదైనా లక్ష్యాన్ని సాధించాలనే తపన అధికంగానే ఉన్నది. ఇక్కడ కూడా లింగ అంతరం కనిపిస్తున్నది. యువకులే (65.3 శాతం మంది) యువతుల (ఆరు శాతం) కంటే ఉపాధిని కోరటం లేదా ఉపాధి కోసం అందుబాటులో ఉంటున్నారు. 2013 మసాచూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) అధ్యయనాన్ని ఉటంకిస్తూ చక్రవర్తి మాట్లాడుతూ.. మహిళలకు పెండ్లి అనేది ఒక ఆర్థిక నిర్ణయమని తెలిపారు. భారత్‌లోని మహిళలకు ఆర్థిక సాధికారత కోసం పెండ్లి ఒక సాధనమన్నారు. దీర్ఘకాలంలో.. విద్య, ఉద్యోగం కంటే మహిళకు చక్కగా పెండ్లి చేసి పంపించడమే పెద్ద నిర్ణయంగా తల్లిదండ్రులు భావిస్తున్నారని తెలిపారు. అలాగే, పెండ్లి తర్వాత మహిళలు చాలా మంది విద్య, ఉద్యోగాన్ని వదిలేస్తున్నారని చెప్పారు. ఇలాంటి కారణాలతో 'నీట్' అంచనాల్లో స్త్రీల సంఖ్య పెరుగుతున్నదని చక్రవర్తి వివరించారు. సమాజంలో మార్పు రానంత వరకు ఈ సమస్యకు పరిష్కారం లభించదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

కుట్రలు ఆపండి..

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై మంత్రి కేటీఆర్

- కార్పొరేట్ మిత్రులకు కట్టబెట్టే పన్నాగాలు మానుకోవాలంటూ హితవు : కేంద్ర ప్రభుత్వానికి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించే కుట్రలను విరమించుకోవాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కె.తారక రామారావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు, ప్రజలు ఆందోళనలు చేస్తున్నా... దొడ్డిదారిన ప్రయివేటుకు కట్టబెట్టే కుతంత్రానికి కేంద్రం తెరలేపిందని తెలిపారు. వర్కింగ్ కాపిటల్, ముడిసరుకు కోసం నిధుల సమీకరణ పేరిట స్టీల్ ప్లాంట్ తాళాలను ప్రయివేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు కేంద్రం ఏకంగా ఒక నోటిఫికేషన్ జారీ చేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటుకు అప్పగించే కుట్రలను ఆపేయాలని కోరుతూ కేటీఆర్ ఆదివారం కేంద్రానికి లేఖ రాశారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ కుట్రలను భారత రాష్ట్ర సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఆయన పునరుద్ఘాటించారు. కేంద్రంలోని బీజేపీ తన ఎజెండా అమలు కోసం మాత్రమే స్టీల్ ప్లాంట్‌ను క్రమంగా చంపే ప్రయత్నం చేస్తుందన్నారు. స్టీల్ ఉత్పత్తి రంగాన్ని నాన్ స్ట్రాటజిక్ రంగంలోకి మార్చడంలోనే కేంద్ర ప్రభుత్వం కుట్ర దాగి ఉందని వాపోయారు. ఒకప్పుడు ప్రభుత్వ రంగంలో భారీ ఎత్తున సిమెంట్‌ను ఉత్పత్తి చేసిన పరిశ్రమలన్నింటిని పూర్తిగా ప్రయివేటుపరం చేసిన కేంద్రంలోని ప్రభుత్వాలు, ప్రస్తుతం స్టీల్ పరిశ్రమను కూడా అదే ...5లో



డిగ్రీ ఉన్నోళ్లు దేశంలో నిరుద్యోగులు

అది లేనోళ్లకు మాత్రం అత్యున్నత కొలువు...

- ప్రధాని మోడీపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని మోడీని ఉద్దేశించి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ట్విటర్ వేదికగా ఆదివారం సెటైర్లు విసిరారు. కేంద్రంలోని బీజేపీపై సర్కారుపై తీవ్ర స్థాయిలో ఆమె విమర్శలు గుప్పించారు. 'నిజమైన డిగ్రీ సర్టిఫికెట్లు ఉన్న వాళ్లకు దేశంలో ఉద్యోగాలు రావు.. కానీ, డిగ్రీ లేని వాళ్లకు మాత్రం దేశంలోనే అత్యున్నత ...5లో




వివరాలు 5లో..

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై 14నుంచి యాత్ర

- దేశంలో అప్రకటిత ఎమర్జన్సీ..ప్రమాదంలో ప్రజాస్వామ్యంటూ ఆందోళన :సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

అధికారికంగా దొడ్డి కొమురయ్య జయంతి,వర్ధంతి

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ



నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్యయ జయంతి, వర్ధంతుల ను రాష్ట్ర ప్రభుత్వం ...5లో

దళిత స్కాలర్లపై మూకదాడి

ఐదుగురికి గాయాలు..కాషాయ దుండగుల దుశ్చర్య

- మహారాష్ట్రలోని గాంధీ వర్సిటీలో అర్ధరాత్రి ఘటన



ముంబయి : మహారాష్ట్రలో కాషాయ గుండాలు రెచ్చిపోయారు. నిరవధిక దీక్షలో ఉన్న దళిత స్కాలర్లపై దాడికి దిగారు. 'జై శ్రీరామ్' నినాదాలు చేసుకుంటూ వారిని పిడిగుద్దులు గుద్దారు. కులం పేరుతో దూషించారు. ఈ తతంగాన్ని చిత్రీకరిస్తున్న ఇతర విద్యార్థుల మొబైల్ ఫోన్లను లాక్కొని బెదిరించారు. మహాత్మాగాంధీ అంతర్రాష్ట్రీయ హిందీ విశ్వవిద్యాలయ (ఎంజీఏహెచ్‌వీ)లో ఈ ఘటన చోటు చేసుకున్నది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులు గాయపడ్డారు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు, బాధిత విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. పీహెచ్‌డీ ...2లో

సారూ...రైతు ఆత్మహత్యలున్నయ్...



"తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు జీరో స్థాయికి వచ్చాయి" ఒకటో తేదీన మహారాష్ట్ర రైతు సంఘాల నేతలతో సమావేశంలో సీఎం కేసీఆర్. రైతురాజ్యం అని చెప్పకునే చోట అన్నదాత చావులుండొద్దని అందరూ కోరుకుంటారు. అలా జరగాల్సిందే. కానీ, సీఎం సార్ చెబుతున్నట్టు రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఆగలేదని తెలంగాణ సమాజమంతా కోడై కూస్తున్నది. ఏడేండ్లలో తెలంగాణలో 4,396 మంది రైతుల మరణాలు చోటుచేసుకున్నాయని ఎన్సీఆర్‌బీ నివేదిక వాస్తవాన్ని కండ్ల ముందట పెట్టింది. రుణ విమోచన కమిషన్ అసలు ఉన్నదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ఇప్పటికైనా జీరో స్థాయి ఆత్మహత్యలు నివారణ దిశగా చర్యలు తీసుకోవాలని మేధావులు, రైతు సంఘాల నేతలు రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

ఎన్సీఆర్‌బీ నివేదిక ప్రకారం ఏడేండ్లలో 4,396 మరణాలు

ఎవ్వరూ చనిపోలేదనడం అవాస్తవం

- రుణ విమోచన కమిషన్ ఉన్నా లేనట్టే
- రైతు ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలని మేధావుల సూచన

నవతెలంగాణ - పిన్ పాయింట్

రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉన్నది. మార్చి మూడో తేదీన కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఇప్పలపల్లికి చెందిన ముదిగంటి శ్రీనివాస్‌రెడ్డి (39) ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరు లక్షల అప్పుచేయడం, ఈసారీ పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడం వంటి కారణాలతో కుంగిపోయిన ఆ రైతు తనువు చాలించాడు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిదానపల్లిలో యాదయ్య ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలం బచ్చోడు తండాలో దారావత్ రవి అనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇలా రాసుకుంటూపోతే ఈ సంఖ్య వందల్లోనే ఉంటుంది. ప్రతి ఏటా సగటున 600 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎన్సీఆర్‌బీనే రైతుల ఆత్మహత్యల వివరాలను ...2లో

తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యల వివరాలు (ఎన్సీఆర్‌బీ రిపోర్టు)

ఏడాది	మరణాలు
2016	645
2017	851
2018	900
2019	491
2020	466
2021	483
2022	560

APRIL

5న చలో ఢిల్లీ

పెద్ద ఎత్తున తరలిన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు

- ప్రత్యేక రైళ్లు,బస్సుల్లో పయనం వివరాలు 2లో..
- మూడు ప్రాంతాల నుంచి మహాప్రదర్శనలు...
- 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ



నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

మాటలే...చేతల్లేవ్...

(మొదటిపేజీ తరువాయి)

ఇదే విషయాన్ని వెల్లడించింది.

మహిళలకు పెండ్లి..ఇంటి పనులు

ఈ విషయంలో మహిళలు చేసే ఇంటి శ్రమ లెక్కలోకి రావడం లేదు. వారు తమ ఇంటి పనుల్లోనే (అన్‌పెయిడ్ డొమెస్టిక్ లేబర్) నిమగ్నమై ఉండటంతో వారికి ఇలాంటి పరిస్థితి ఎదురవుతున్నది. తాము ఇంటి పనుల్లో నిమగ్నమై ఉన్నామని 90 శాతం మంది మహిళలు తెలిపారు. యువకుల విషయంలో ఇది 7.3 శాతంగానే ఉండటం గమనార్హం. లింగ అంతరం తనకు ఎలాంటి ఆశ్చర్యాన్ని కలిగించలేదని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీకి చెందిన ప్రొఫెసర్, ఆర్థికవేత్త, రచయిత లేఖ చక్రవర్తి అన్నారు. భారత్‌లోని అనేక కుటుంబాలు ఉద్యోగాల కంటే పెండ్లిండ్లను మహిళల 'ఆర్థిక భవిష్యత్తు'గా చూస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాల అలసత్వానికి తోడు.. భారత్‌లో ఉన్న సామాజిక పరిస్థితులు, ఆచారాలు, కుటుంబ కట్టుబాట్లు, మహిళలపై ఉన్న ఆంక్షలు వారిని ముందుకు సాగేలా చేయడం లేదని సామాజిక కార్యకర్తలు కొందరు ఆరోపించారు. 2021 సర్వే అంచనాల ప్రకారం.. 15-29 ఏండ్ల వయస్సున్న గ్రూపు సంఖ్య భారత జనాభాలో మూడోవంతు కావడం గమనార్హం.

యూపీలో లింగ అంతరం ఎక్కువ

ఈ విషయంలో బీజేపీ పాలిత రాష్ట్రం యూపీ ఎక్కువ లింగ అంతరాన్ని కలిగి ఉన్నది. 2021కి సంబంధించిన సర్వే అంచనాల ప్రకారం యూపీ జనాభా దాదాపు 23 కోట్లు(12 కోట్ల మంది పురుషులు, 11 కోట్ల మంది స్త్రీలు). వీరిలో దాదాపు 30 శాతం మంది(6.8 కోట్ల మంది) 15-29 ఏండ్ల మధ్య వయసున్నవారే. వీరిలో మహిళల సంఖ్య 3.23 కోట్లు, పురుషుల సంఖ్య 3.67 కోట్లుగా ఉన్నది. వీరిలో 16 శాతం మంది యువకులు (ప్రతి ఆరుగురిలో ఒకరు) 'నీట్' జాబితాలో ఉన్నారు. ఈ జాబితాలో యువతుల సంఖ్య దాదాపు 60 శాతం (ప్రతి ముగ్గురిలో ఇద్దరు) గా ఉండటం ఆందోళనకరం.

జాబితాలో బీజేపీ పాలిత రాష్ట్రాలు

యూపీ తర్వాత నీట్ జాబితాలో పశ్చిమ బెంగాల్ (15.3 శాతం మంది యువకులు, 58.6 శాతం మంది యువతులు) ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్, పంజాబ్, బీజేపీ పాలిత రాష్ట్రాలు మధ్యప్రదేశ్, అసోం లతో పాటు బీహార్‌లు ఉన్నాయి. నీట్ విషయంలో తక్కువ లింగ అంతరంతో ఈశాన్య రాష్ట్రాలు పర్వాలేదనిపించాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో 4.2 శాతం మంది యువకులు, 5.8 శాతం మంది యువతులు, మిజోరాంలో ఇది వరుసగా 3.5,7.7 శాతంగా ఉన్నది. నాగాలాండ్‌లో యువకులు 8.1 శాతం, యువతులు 18.1శాతంగా ఉన్నారు.

సారూ...రైతు ఆత్మహత్యలున్నయ్...



(మొదటిపేజీ తరువాయి)

ప్రజలను అందుబాటులో ఉంచినా..సీఎం కేసీఆర్ జీరో ఆత్మహత్యలు వచ్చాయని ప్రకటించడం దురదృష్టకరం.

ఆత్మహత్యలకు కారణాలేమిటంటే..

- ప్రకృతి వైపరీత్యాల నష్టం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిహారాలివ్వకపోవడం.
- వ్యవసాయ ఉత్పత్తులను పెట్టుబడికన్నా తక్కువ ధరకు అమ్ముకొని రుణగ్రస్తులు కావడం
- కేంద్ర పంటల బీమా పథకం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం - తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకపోవడం
- మెట్ట ప్రాంతాలకు నీటి వసతులు లేకపోవడం
- మార్కెట్లలో మోసాలు, కనీస మద్దతు ధరల అమలు లేకపోవడం, మార్కెట్ కమిటీల నిర్లక్ష్యం, 15 శాతం పంట ధరను కొనుగోలు దారులు దోపిడీ చేయడం
- నూతన టెక్నాలజీని, యాంత్రీకరణను కౌలుదారులు వినియోగించుకోలేకపోవడం
- పండిన పంటను నిలువపెట్టుకోవడానికి మౌళిక సౌకర్యాలు గోదాముల సౌకర్యం లేకపోవడం వలన 20 శాతం పంటలు నష్టపోవడమో, తక్కువ ధరకు అమ్ముకోవడమో జరుగుతున్నది.
- కేంద్ర ఎఫ్‌సిఐ సంస్కరణలు చేపట్టి అన్ని పంటలను సేకరించకపోవడం (ఉత్తరాదిలో ముతక ధాన్యాలు, పప్పులు, నూనెగింజలు సేకరిస్తున్నారు)
- ఉత్పాదకత తగ్గడం
- పండిన పంటను ప్రాసెసింగ్ చేసే అవకాశాలు లేకపోవడం వలన ముడి ఉత్పత్తులనే అమ్మడం
- బ్యాంకులు రుణాలివ్వకపోవడం వల్ల అధిక వడ్డీలకు ప్రయివేటుగా అప్పులు తెచ్చి పండిన పంట వడ్డీకే చెల్లించడం జరుగుతున్నది.
- కల్తీ విత్తనాల వల్ల పెట్టుబడి పెట్టిన తర్వాత కాతా, పూతా లేకుండా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సంవత్సరం 20 వేల క్వింటాళ్ళ కల్తీ విత్తనాలు పట్టుబడినప్పటికీ కల్తీ వ్యాపారుల, పాలకుల - మిలాఖత్ వల్ల ఎవరిపైనా ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదు.
- కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తించకపోవడం. కౌలు, పెట్టుబడి భారాలు భరించలేనివిగా తయారవ్వడం.

రాష్ట్ర సర్కారు చేయాల్సింది ఇదే..

ఆత్మహత్యల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, రైతు సంఘాలతో కలిపి సమావేశం జరపాలి. ప్రతిష్టకు పోకుండా ఆత్మహత్యలు జరుగుతున్న వాస్తవాన్ని గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం ఇచ్చే రైతుబీమా కొంత మంది ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాలకు వర్తించడంలేదు. వారి పిల్లలు విద్యా, వైద్యం నోచుకోక అనాథలుగా బతుకుతున్నారు. నిపుణులతో కమిటీ వేసి పరిష్కారాలు చూడాలి. రుణ విమోచన కమిషన్ ఉన్నా అది ఆత్మహత్యలను నివారించడంలో శ్రద్ధ చూపడం లేదు. దాన్ని పనిలో పెట్టాలి. చివరికి శాసన సభలో ఎన్‌సీఆర్‌బీ రిపోర్టును చర్చనీయాంశం చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని గుర్తింపజేస్తున్నది. ఇప్పటికైనా బేషజాలకు పోకుండా ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వ శాఖను పనిచేయించాలి. సీఎం కేసీఆర్ వాస్తవాలను గ్రహించి ముందుకెళ్తే మంచిది. రైతు ఆత్మహత్యల నివారణకు మేధావులు, రైతు సంఘాల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

క్రీమీలేయర్ కిరికిరి

- గ్రూప్-1 బీసీ అభ్యర్థుల అగచాట్లు
- మరోసారి ఎడిట్ అవకాశం కల్పించాలని వేడుకోలు
- నాడు అవకాశం ఇచ్చినా సకాలంలో అందని సర్టిఫికెట్లు
- ప్రిలిమ్స్ రద్దుతో ఎడిట్ ఆప్షన్ కోసం విజ్ఞప్తి
- అవకాశం కల్పిస్తే వేలాది మంది అభ్యర్థులకు లబ్ది

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

"ఖమ్మానికి చెందిన స్వాతి తండ్రి పోలీసుశాఖలో ఉన్నతోద్యోగం చేస్తున్నారు. బీసీ (ఏ) కేటగిరీకి చెందిన ఈమె గత అక్టోబర్‌లో జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షల్లో 60 మార్కులు సాధించింది. వాస్తవానికి ఈమె నాన్ క్రీమిలేయర్ పరిధిలోకి వచ్చినప్పటికీ.. తండ్రి పోస్టు ఆధారంగా 'ది క్యాండెంట్ అండర్ క్రీమిలేయర్ (ఆర్) నాన్ క్రీమీలేయర్' అనే ఆప్షన్ కాలమ్‌లో క్రీమిలేయర్ అని పేర్కొంది. వాస్తవానికి ఈమె నాన్ క్రీమిలేయర్ పరిధిలోకి వస్తుంది. అప్లికేషన్‌ల నందర్భంలో టీఎస్‌పీఎస్సీ ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది. ఈ క్రమంలో ప్రీతి నాన్ క్రీమిలేయర్ సర్టిఫికెట్ కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించింది. అక్కడ సమాచార లోపం తలెత్తడం.. సకాలంలో ధ్రువీకరణ పత్రం ఇవ్వకపోవడంతో ఎడిట్ ఆప్షన్‌ను ఆమె వినియోగించుకోలేకపోయింది. ప్రిలిమ్స్ పరీక్షలో 40 మార్కులు వచ్చిన నాన్ క్రీమిలేయర్ అభ్యర్థులు సైతం అర్హత సాధించినా క్రీమిలేయర్ ఆప్షన్ ఇవ్వడంతో 60 మార్కులు వచ్చినా ప్రీతి అర్హత సాధించలేకపోయింది." ఇది ఒక ప్రీతి సమస్యే కాదు. అనేక మంది అభ్యర్థులు కొద్దిపాటి పొరపాట్ల కారణంగా ఎడిట్ ఆప్షన్‌ను సద్వినియోగం చేసుకోలేకపోయారు. ఇప్పుడు ఎలాగూ పేపర్ లీకేజీ కారణంగా గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేసిన నేపథ్యంలో మరోమారు ఎడిట్ ఆప్షన్ అకాశం కల్పించాలని వేలాది మంది అభ్యర్థులు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ని అభ్యర్థిస్తున్నారు.

మరోమారు ఎడిట్ ఆప్షన్ కోసం..

టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను తిరిగి ఈ ఏడాది జూన్ 11వ తేదీన నిర్వహించాలని నిర్ణయించింది. 503 పోస్టులతో గ్రూప్-1 కోసం గతేడాది మే 2వ తేదీన టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆరోజు నుంచే ఆన్‌లైన్ అప్లికేషన్‌ల స్వీకరణ ప్రారంభించింది. గతేడాది జూన్ 4వ తేదీ వరకూ అప్లికేషన్‌ల గడువు విధించింది. ఆ తర్వాత కూడా మరో నాలుగు రోజులు గడువు పొడగించింది. ఆన్‌లైన్ అప్లికేషన్‌ల నేపథ్యంలో సాంకేతిక సమస్యలను దృష్టిలో పెట్టుకుని అన్ని వివరాలను సరిచూసుకునేందుకు అప్లికేషన్ పూర్తి చేసిన తర్వాత మూడు నిమిషాల వరకూ టైం ఇచ్చింది. ఈలోగా సరిచూసుకుని సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ఈక్రమంలో కొద్దిపాటి సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయనే అభ్యర్థనల దృష్ట్యా ఎడిట్ ఆప్షన్‌ను ఇచ్చింది. ఈ పరీక్ష కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. 2,86,051 మంది పరీక్షకు హాజరయ్యారు. మెయిన్స్‌కు 25,150 మంది అర్హత సాధించగా.. పేపర్ లీకేజీతో పరీక్షను రద్దు చేశారు. తిరిగి జూన్‌లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిస్తున్న దృష్ట్యా ఈలోగానే ఓ వారం, పది రోజుల పాటు ఎడిట్ ఆప్షన్‌కు అవకాశం ఇవ్వాలని అభ్యర్థుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి.

నాన్ క్రీమిలేయర్ సర్టిఫికెట్ కోసం..

చాలామంది వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు క్రీమిలేయర్ సర్టిఫికెట్ విషయంలో కొన్ని అపోహలతో ఉన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు తరచుగా దీని విషయంలో పొరబడుతున్నారు. కుటుంబ వార్షికాదాయం రూ.8లక్షలకు లోపు ఉంటే వారు నాన్ క్రీమిలేయర్ కిందకు వస్తారు. బీసీ విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ లేదా ఫీజు టైంలో ఈ సర్టిఫికెట్‌ను ఇస్తే రాయితీలు లభిస్తాయి. ఆన్‌లైన్‌లో దీన్ని సబ్మిట్ చేసేటప్పుడు ది క్యాండెంట్ అండ్ క్రీమిలేయర్ (ఆర్) నాన్ క్రీమీలేయర్ అనే ఆప్షన్లు వస్తాయి. రూ.8లక్షలకు లోపు ఆదాయం ఉన్న వారు నాన్ క్రీమిలేయర్‌గా పరిగణించబడతారు. అలాంటివారు మీ సేవలో ఫామ్-7ఏ అప్లికేషన్‌ను పూర్తి చేసి, ఆధార్, క్యాస్ట్, ఇన్‌కమ్‌తో పాటు లాయర్ నుంచి అఫిడవిట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ అఫిడవిట్‌ను ఫామ్-7బీకి పొందుపరచాలి. అప్లికేషన్ వరకే మీ సేవ.. మిగతా ప్రక్రియంతా ఆఫ్‌లైన్‌లోనే చేయాల్సి ఉంటుంది. బీసీ ఏ,బీ,సీ,డీ,ఈ కేటగిరీకి చెందిన అభ్యర్థులు ఏడాది కాలపరిమితితో కూడిన ఈ సర్టిఫికెట్‌ను తహసీల్దార్ కార్యాలయం నుంచి పొందాల్సి ఉంటుంది. ప్రతి సంవత్సరం ఆదాయ ధ్రువీకరణ ఎలాగైతే పొందుతామో.. క్రీమీలేయర్/ నాన్ క్రీమీలేయర్ సర్టిఫికెట్‌ను కూడా అలాగే తీసుకోవాల్సి ఉంటుంది. అయితే తహసీల్దార్ కార్యాలయంలో ఈ సర్టిఫికెట్ జారీ విషయంలో జాప్యం చోటుచేసుకుంటోంది. ఈ నేపథ్యంలో సంబంధిత వెసులుబాట్లు పొందలేకపోతున్నామని చాలా మంది విద్యార్థులు వాపోతున్నారు.



ఘనంగా వైకోమ్ సత్యాగ్రహ వందో వార్షిక వేడుకలు

- ప్రారంభించిన కేరళ సీఎం పినరయి విజయన్, తమిళనాడు సీఎం ఎంకే.స్టాలిన్

కేరళ : వైకోమ్ సత్యాగ్రహ 100వ వార్షికోత్సవ వేడుకలను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు సీఎం ఎంకే.స్టాలిన్ సంయుక్తంగా వైకోమ్‌లో ప్రారంభించారు. ట్రావెన్ కోర్ సంస్థానంలోని వైకోమ్ పట్టణంలో కులవ వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా మార్చి30, 1924 నుంచి నవంబర్ 23,1925 వరకు పెద్ద ఎత్తున ఉద్యమం జరిగిన విషయం విదితమే. ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా దళితుల ఆలయ ప్రవేశ ఉద్యమాలకు ఉత్ప్రేరకంగా పనిచేసింది.

దళిత స్కాలర్లపై మూకదాడి



(మొదటిపేజీ తరువాయి)

స్కాలర్ అయిన రాజ్‌నీశ్ కుమార్ అంబేద్కర్‌తో పాటు అతని సహ విద్యార్థులు ఐదు రోజుల నిరసన దీక్షలో ఉన్నారు. తన పీహెచ్‌డీ థీసిస్‌ను మూల్యాంకనం చేయాలనే డిమాండ్‌తో దళిత స్కాలర్ రాజ్‌నీశ్ అంబేద్కర్ ఈ నిరసనను చేస్తున్నాడు. అయితే, ఈ విషయంలో యూనివర్సిటీ యాజమాన్యం మాత్రం స్పందించలేదు.

విద్యార్థుల మొబైల్ ఫోన్లు లాక్కొని..

శనివారం రాత్రి కొందరు కాషాయ గూండాలు దొంగ చాటుగా క్యాంపస్‌లోకి ప్రవేశించారు. రాజ్‌నీశ్‌తో పాటు ఇతర విద్యార్థులపై కాషాయమూక దాడికి తెగబడింది. 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేసింది. ఐదు రోజుల దీక్షను భగ్నం చేయాలని యత్నించింది. నిరసన చేస్తున్న విద్యార్థులపై ఇష్టం వచ్చినట్టు భౌతిక దాడికి దిగింది. అక్కడ నిశబ్దంగా ఉన్న వాతావరణాన్ని హింసాత్మకంగా మార్చింది. గుండాలు కులం పేరుతో ఇష్టం వచ్చినట్టుగా దూషించారు. జరుగుతున్న ఈ అల్లరిని తమ మొబైల్ ఫోన్‌లలో చిత్రీకరిస్తున్న ఇతర విద్యార్థులను దుండగులు బెదిరించారు. వారిని ఫోన్లను లాక్కొని వీడియోలు, ఫోటోలను తొలగించారు. ఎవరైనా ఫోటోలు, వీడియోలు తీస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కాషాయ గుండాలు అక్కడి విద్యార్థులను హెచ్చరించారు.

భద్రతా సిబ్బంది ఉన్నా..

ఈ ఘటన గురించి కొందరు విద్యార్థులు పోలీసులకు తెలపడంతో వారు ఘటనా ప్రదేశానికి చేరుకున్నారు. పోలీసులను చూసిన దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. పోలీసులు ఉదయం 4 గంటలకు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులు గాయపడ్డారని రాజ్‌నీశ్ అంబేద్కర్ చెప్పాడు. మరికొందరికి స్వల్పంగా గాయాలయ్యాయని తెలిపాడు. ప్రధాన గేటు మూసివేసి ఉన్నదనీ, క్యాంపస్‌లో భద్రతా సిబ్బంది ఉన్నప్పటికీ.. దుండగులు, కొందరు బయటి వ్యక్తులు వర్సిటీ లోపలికి వచ్చి.. క్యాంపస్ లోపల ఉన్న వారికి సంబంధించిన విద్యార్థి సంఘం నాయకులతో కలిసి ఈ హింసకు తెగబడ్డారు.

దాడిని ఖండించిన దళిత సంఘాలు

కుల పక్షపాతం చూపెడుతున్న యూనివర్సిటీకి వ్యతిరేకంగా, తమ డిమాండ్ల సాధన కోసం నిరసన చేస్తున్న దళిత పరిశోధకులు, స్కాలర్లపై కాషాయ మూకల దాడిని తాము ఖండిస్తున్నట్టు రాజ్‌నీశ్ తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ దాడిని ఇతర దళిత సంఘాలు కూడా ఖండించాయి.

5న చలో ఢిల్లీ

- ప్రత్యేక రైళ్లు, బస్సుల్లో పయనం
- మూడు ప్రాంతాల నుంచి మహాప్రదర్శనలు...
- 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ సర్కారుపై సమరానికి రైతులు, కార్మికులు, కూలీలు సిద్ధమయ్యారు. ఈనెల 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి రాష్ట్రం నుంచి బయలుదేరి వెళ్లారు. ప్రత్యేక రైళ్లు, ప్రత్యేక బస్సుల్లో ఆరేడు వేల మంది ఆదివారం తరలివెళ్లారు. ఢిల్లీలో మూడు ప్రాంతాల నుంచి మహాప్రదర్శనలుగా బయలుదేరి, రాంలీలా మైదానానికి చేరుకుంటాయి. దేశ నలుమూలల నుంచి దాదాపు పది లక్షల మంది ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్టు తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి సాగర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం కార్యాలయం నుంచి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి సాగర్, ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు డిజి నర్సింహారావు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సంపదను గుండు గుత్తగా కార్పొరేట్లకు ఆదానీ, అంబానీలకు అప్పజెప్పడంలో మోడీ సర్కారు తన నిజాయితీ నిరూపించుకున్నదని ఎద్దేవా చేశారు. దేశంలో మొదటి నుండి వామపక్షాలు, ప్రజా సంఘాలు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో డొల్ల, సూట్‌కేస్ కంపెనీలతో అదానీ లక్షల కోట్ల సామ్రాజ్యం కుప్పకూలిపోతోందని హెచ్చరించారు. దీని ఫలితంగా దేశ ప్రజానీకంపై తీవ్రమైన భారాలు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌ఐసీ బ్యాంకింగ్ రంగంలో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉందని తెలిపారు. దేశం కోసం, ధర్మం కోసం పేరుతో భావోద్వేగాలతో ప్రజలను రెచ్చగొట్టి దేశ ప్రజల ఆస్తిని దొంగలు పంచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ సంస్థల పరిరక్షణ, కనీస మద్దతు ధర, విద్యుత్ చట్టానికి వ్యతిరేకంగా, వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం కోసం, నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంతో తెల్చుకునేందుకు ప్రజాసంఘాలు ఛలో ఢిల్లీకి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ధాన్యం సేకరణను ప్రభుత్వమే చేపట్టాలనీ, అందరికీ ఉపాధి కల్పించేలా 200 రోజులపనిదినాలు రూ. 600 రూపాయల వేతనం గ్యారెంటీ చేయాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వ తరహాలో ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు అవసరమైన 14 రకాల వస్తువులను ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. దళితులు, బడుగు బలహీన వర్గాలపై దాడులు మహిళలపై దాడులు అరికట్టాలనీ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అందరికీ విద్య వైద్యం అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేయనున్నట్టు వారు ఈ సందర్భంగా తెలిపారు.

2 లక్షలివ్వలేదని చంపేశారు..

- గో రక్షకుల పేరుతో ముస్లిం వ్యక్తిపై దాడి

బెంగళూరు: గో రక్షణ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఓ ముఠా..తామడిగిన రూ.2 లక్షలు ఇవ్వలేదనే కారణంతో ఓ ముస్లిం వ్యక్తిని కొట్టి చంపేసింది. బీజేపీ పాలిత రాష్ట్రమైన కర్నాటక రాష్ట్రంలో ఈ దుర్ఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం..పశువుల వ్యాపారి ఇద్రిస్ పాషా సంత నుంచి శనివారం ఒక వాహనంలో పశువులను తరలిస్తున్నాడు. పునీత్ కెరెహళ్లి నేతృత్వంలోని కొందరు గో సంరక్షకులమనే పేరుతో ఇద్రిస్ పాషాను రామనగర జిల్లాలోని సాతన్నూర్ గ్రామం వద్ద అడ్డుకున్నారు. రెండు లక్షల రూపాయలివ్వాలని డిమాండ్ చేశారు. అందుకు పాషా నిరాకరించాడు. సంత నుంచి కొన్న వాటిని తరలించేందుకు అనుమతి ఉన్న పత్రాలను వారికి చూపించాడు. అయినప్పటికీ పునీత్, అతడి అనుచరులు వదల్లేదు. తాము డబ్బులడిగితే ఇవ్వలేదనే కక్షతో పాషాను దారుణంగా కొట్టి చంపారు. మృతదేహాన్ని గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి పునీత్, అతని అనుచరులపై హత్యతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు వెతుకుతున్నారు. కర్నాటక పీసీసీ అధ్యక్షులు డీకే శివకుమార్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. బీజేపీ ప్రభుత్వంలో జరుగుతున్న దారుణాలపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.

3 నెలలు.. పెరిగిన అప్పు రూ.3.78 లక్షల కోట్లు

- 2022 సెప్టెంబర్ నాటికి రూ.147.19 లక్షల కోట్ల అప్పు
- డిసెంబర్ నాటికి రూ.150.95 లక్షల కోట్లకు చేరుకున్న వైనం
- కేంద్రం అప్పులపై పబ్లిక్ డెట్ మేనేజ్‌మెంట్ నివేదిక

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం అప్పు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్నది. మూడు నెలల్లో కేంద్రం అప్పు రూ.3.78 లక్షల కోట్లు పెరిగింది. ఈమేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పబ్లిక్ డెట్ మేనేజ్‌మెంట్ (పీడీఎం) కేంద్ర ప్రభుత్వం అప్పులపై నివేదిక ఇచ్చింది. 2022 సెప్టెంబర్ చివరి నాటికి రూ.147.19 లక్షల కోట్లు ఉన్న అప్పు, డిసెంబర్ త్రైమాసికానికి అప్పు రూ.150.95 లక్షల కోట్లకు పెరిగిందని నివేదిక స్పష్టం చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరలోని మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో మూడు నెలల్లోనే కేంద్రం రూ.3.78 లక్షల కోట్లు పెరిగింది. అంటే 2.6 శాతం అప్పు పెరిగిందని పేర్కొంది. 2022 డిసెంబర్ చివరి నాటికి రూ.1,50,95,970.8 కోట్లకు పెరిగినట్లు నివేదిక తెలిపింది. సెప్టెంబర్ 30 నాటికి రూ.1,47,17,572.2 కోట్ల అప్పు ఉందని పేర్కొంది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ మూడు నెలల్లోనే రూ.3,78,398.6 కోట్లు పెరిగిందని తెలిపింది. డిసెంబర్ త్రైమాసికంలో మొత్తం బకాయి రుణాలలో ప్రభుత్వ అప్పు వాటా 89 శాతంగా ఉంది. సెప్టెంబర్ చివరి నాటికి ఇది 89.1 శాతంగా ఉంది. దాదాపు 28.29 శాతం గడువు తేదీ ఉన్న సెక్యూరిటీలు ఐదేళ్ల కంటే తక్కువ కాల వ్యవధిని కలిగి ఉన్నాయి. 2022-23 మూడో త్రైమాసికంలో కేంద్ర ప్రభుత్వం డేటెడ్ సెక్యూరిటీల ద్వారా రూ. 3,51,000 కోట్ల విలువైన మొత్తాన్ని సేకరించింది. అయితే రుణ క్యాలెండర్‌లో నోటిఫై చేసిన రూ. 3,18,000 కోట్లుగా ఉందని నివేదిక పేర్కొంది. నోటిఫై చేసిన దాని కంటే ఎక్కువ అప్పు చేసినట్టు నివేదిక స్పష్టం చేసింది. ప్రైమరీ ఇష్యూల వెయిటెడ్ యావరేజ్ ఈల్డ్ 2022-23 రెండో త్రైమాసికంలో 7.33 శాతం నుండి మూడో త్రైమాసికంలో 7.38 శాతానికి పెరిగిందని తెలిపింది. 2022 డిసెంబరు 7న ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే ఉద్దేశ్యంతో పాలసీ రెపో రేటును 35 బేసిస్ పాయింట్లు, 5.90 శాతం నుండి 6.25 శాతానికి పెంచాలని నిర్ణయించిందని పేర్కొంది. 2023 ఫిబ్రవరి 8న రిజర్వ్ బ్యాంక్ కీలకమైన ప్రధాన ద్రవ్యోల్బణాన్ని పేర్కొంటూ కీలక బెంచ్ మార్క్ పాలసీ రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి 6.5 శాతానికి చేర్చింది.

పదేండ్ల పెండింగ్ కేసులను పరిష్కరించాలి

- 2022 డిసెంబర్ 31 నాటికి క్యాట్‌లో 80,545 కేసులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ

పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరించాలని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (క్యాట్)ని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, లా అండ్ జస్టిస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కోరింది. ఈ మేరకు పార్లమెంట్‌కు సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, లా అండ్ జస్టిస్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన నివేదికను సమర్పించింది. ప్రత్యేకంగా పెన్షనర్లు, సీనియర్ సిటిజన్‌లకు సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించాలని సూచించింది. 2022 డిసెంబర్ 31 నాటికి ట్రిబ్యునల్‌లోని వివిధ బెంచ్‌లలో 80,545 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కమిటీ తెలిపింది. వీటిలో 16,661 కేసులు సున్నా నుండి ఏడాది వరకు, 46,534 కేసులు ఒకటి నుంచి ఐదేండ్ల వరకు, 16,000 కేసులు ఐదు నుంచి పదేండ్ల వరకు, 1,350 కేసులు 10 ఏండ్లకుగాపైగా పెండింగ్‌లో ఉన్నాయని కమిటీ తన నివేదికలో పేర్కొంది. సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (ప్రోసీజర్) రూల్స్-1987 ప్రకారం ప్రతి దరఖాస్తును ఆరునెలల్లోపు పరిష్కరించాల్సి ఉందని కమిటీ పేర్కొంది. ట్రిబ్యునల్‌లో పెన్షన్‌కు సంబంధించి దాదాపు 3,716 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించింది. ఆ కేసులను క్యాట్ పరిష్కరించాలని కమిటీ సిఫార్సు చేసింది. ప్రాధాన్యతా ప్రకారం అవసరమైతే ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించి పరిష్కరించాలని సూచించింది. క్యాట్‌లో కేసులు పెండింగ్‌లో పెరుగుతుండడాన్ని కమిటీ గుర్తించింది. తగినంత సంఖ్యలో సిబ్బంది అందుబాటులో లేకపోవడమే ఆలస్యానికి ప్రధాన కారణాలలో ఒకటిగా భావించింది. క్యాట్‌లో ఆమోదించబడిన సభ్యుల సంఖ్య చైర్మెన్‌తో సహా 70 (35 జ్యుడీషియల్ సభ్యులు, 35 అడ్మినిస్ట్రేటివ్ సభ్యులు) ఉండాలి. ప్రస్తుతం 17 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ట్రిబ్యునల్‌లోని కొన్ని బెంచ్‌లలో సభ్యుల ఖాళీ కారణంగా, తగినంత సంఖ్యలో డివిజన్ బెంచ్‌లు అందుబాటులో లేనందున కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కమిటీ నివేదికలో పేర్కొంది.

రైతుకు 'హమాలీ' కోత..!

- ధాన్యం కొనుగోళ్లలో హమాలీ బిల్లులకు కేంద్రం ఎగనామం
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ.3.50 కోట్లు పెండింగ్ రైతులపై అదనపు భారం
- కేంద్రం నిబంధనలతో హమాలీ చెల్లింపులు నిలిపివేత



నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు విక్రయించిన ధాన్యానికి హమాలీ చార్జీల చెల్లింపుల్లో కేంద్రం కోతలు విధించింది. రైతులకు చెల్లించాల్సిన బిల్లులు ఇవ్వకుండా ఏండ్ల కొద్దీ పెండింగ్‌లో పెడుతోంది. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల చార్జీల పెంపుతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం మాత్రం హమాలీ బిల్లుల చెల్లింపులపై సడీసప్పుడు లేకుండా వ్యవహరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తూ.. కేంద్రం నిబంధనల మేరకు హమాలీ చార్జీలు నిలిపివేసినట్టు చెబుతోంది. కేంద్రం దయ తలిస్తే తప్ప ఇప్పట్లో రైతులకు హమాలీ బిల్లు ఇచ్చేది లేదంటూ అధికారులు తెగేసి చెబుతున్నారు. దాంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పక్కన పెడితే.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు చార్జీలు తడిచిమోపెడవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వరి సాగు రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించారు. ధాన్యం విక్రయించినప్పుడు రైతులు హమాలీ డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన హమాలీ డబ్బుల కోసం వారు నాలుగేండ్లుగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 74,255 మందికి గాను హమాలీ బిల్లుల కింద ప్రభుత్వం నుంచి సుమారు రూ. 3 కోట్ల 50 లక్షలు రావాల్సింది ఉంది. రంగారెడ్డిలో ప్రస్తుత సమాచారం మేరకు 2020-21 వానాకాలంలో 2,698 మంది రైతుల నుంచి 11,200 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా రూ.6.16 లక్షల హమాలీ బిల్లు చెల్లించాల్సి ఉంది. యాసంగిలో 74,278 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 15,283 మంది రైతులకు నుంచి సేకరించారు. వీరికి రూ.40,85,291 రావాల్సి ఉంది. 2021-22 వానాకాలం సీజన్‌లో 9,839 మంది రైతుల నుంచి ప్రభుత్వం 43,564 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, ఇందుకుగాను హమాలీ చార్జీల కింద రూ.73,96,020 చెల్లించాల్సి ఉంది. 2022-23 వానాకాలంలో 13,643 మంది రైతులకు సుమారు రూ. 80 లక్షలు ఇవ్వాల్సి ఉంది. ఇక వికారాబాద్ జిల్లాలో గతేడాది వానాకాలం, యాసంగి సీజన్లలో 37,659 మంది రైతుల నుంచి 1,89,689 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించారు. దానికి సంబంధించి రూ. 1.43 కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాది వానాకాలంలో లక్షా 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 18,779 మంది రైతుల నుంచి సేకరించారు. ఇందుకు హమాలీ చార్జీల్లో ప్రభుత్వం తమ వాటా కింద రూ. 62,97,445 చెల్లించాల్సి ఉంది. మొత్తంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ.3 కోట్ల 50 లక్షలు హమాలీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

కేంద్రం అమోదంతోనే బిల్లులు చెల్లింపు

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు నింపి కాంట వేయడం, లారీలకు ఎత్తడానికి హమాలీలకు రైతుల నుంచి క్వింటాకు రూ.25 నుంచి 30 చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో ప్రభుత్వం వాటా కింద రైతులకు రూ.5.50 చొప్పున చెల్లించాలి. కానీ ప్రస్తుతం ఆ చెల్లింపులకు స్వస్తి చెప్పింది. ఆరు సీజన్లు అంటే 2019 నుంచి ప్రభుత్వం హమాలీ బిల్లులు నిలిపివేసింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగితే.. కేంద్రం మీద.. కేంద్రాన్ని అడిగితే.. రాష్ట్ర ప్రభుత్వం మీద సాకులు చెప్పుకోవడం తప్ప రైతులకు న్యాయం జరిగింది లేదు. కేంద్రం నిబంధనల మేరకు రైతులకు చెల్లించాల్సిన హమాలీ బిల్లులు నిలిపివేసిట్టు పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ ఏడాది కూడా వస్తాయో రావో తెలియని పరిస్థితి ఉందని, కేంద్రం గైడ్‌లైన్స్ వస్తే తప్ప హమాలీ బిల్లులు ఇవ్వడానికి లేదని అధికారులు తెగేసి చెబుతున్నారు. దాంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ చార్జీలు పెరిగాయి. దాంతో రైతులపై అదనపు భారం పడిందని రైతు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే తన వాటా కింద రైతులకు చెల్లించాల్సిన హమాలీ చార్జీలను పునరుద్ధరించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

హమాలీ బిల్లులు ప్రభుత్వం చెల్లించాలి

ఏండ్ల కొద్దీ పేరుకుపోయిన హమాలీ బిల్లులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి. ప్రస్తుతం పెరిగిన ధరల మేరకు హమాలీ చార్జీలు పెరిగాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయ ఖర్చులు గతం కంటే రెండింతలయ్యాయి. రైతులపై అదనపు భారం పడుతుంది. ప్రభుత్వం గతంలో మాదిరిగా హమాలీ బిల్లులు చెల్లించి, రైతులను ఆదుకోవాలి.

- మధుసుధన్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి

4న ఢిల్లీలో బ్యాంకు ఉద్యోగుల ధర్నా : బెఫీ

నవతెలంగాణ- హైదరాబాద్‌బ్యూరో

సామాన్య ప్రజానీకానికి బ్యాంకింగ్ సేవలందిస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, సహకార రంగ రక్షణ కోసం బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నాయకత్వంలో ఈనెల 4న ఢిల్లీలో మహాధర్నాను జయప్రదం చేయాలని బెఫీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరామయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఈ ధర్నాకు బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులు మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశ జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న సామాన్య, మధ్యతరగతి ప్రజలకు, గ్రామీణ ప్రాంతాలతో సహా బ్యాంకింగ్ సేవలందిస్తూ రైతు బంధు, పెన్షన్, తదితర పథకాలు, ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయం, చేతివృత్తులు, చిన్న, చిన్న పరిశ్రమలకు రక్షణ కల్పించి బ్యాంకులు ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు. కానీ ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రభుత్వరంగ బ్యాంకులను, గ్రామీణ బ్యాంకులను ప్రయివేటీకరించి, సహకార రంగాన్ని నీరుగార్చేందుకు కుట్ర చేస్తోందని విమర్శించారు. ఇది దేశాభివృద్ధికి, ప్రజల సొమ్ము భద్రతకు, బ్యాంకింగ్ సేవలకు ప్రమాదమకరమని హెచ్చరించారు. పదేండ్లలో లక్ష మంది నిరుద్యోగులకు ప్రభుత్వ బ్యాంకులు ఉద్యోగాలు కల్పించాయని గుర్తుచేశారు. బ్రప్రభుత్వ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులను ప్రయివేటికరించే ఎన్పీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్ పథకాన్ని ఉద్యోగులందరికీ వర్తింపచేయాలని, రిటైరైన బ్యాంకు ఉద్యోగుల పెన్షన్ సవరణ వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఇండ్లు సాధించేంత వరకు భూ పోరాటం

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ-గోదావరిఖని

నిరుపేదలందరికీ ఇండ్లు సాధించే వరకు సీపీఐ(ఎం) రాష్ట్ర వ్యాప్తంగా భూ పోరాటాలు చేస్తుందని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 16రోజులుగా నిర్వహిస్తున్న భూ పోరాట కేంద్రాన్ని ఆదివారం వారు సందర్శించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే సొంత ఇండ్ల స్థలాలు లేని వాళ్లు దాదాపు 32లక్షల మంది ఉన్నారని తెలిపారు. కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఎన్నికల సమయంలో 2022 వరకు ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టిస్తామని చెప్పి.. మోడీ ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కట్టించిన దాఖలాలు లేవని విమర్శించారు. రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ద్వారా సొంతింటి కల నెరవేరుస్తానని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో లబ్దిదారులకు ఇండ్లు అందించిన పరిస్థితి లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.92 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి చేయగా, 32వేల ఇండ్లు మాత్రమే పంపిణీ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇచ్చేందుకు స్థలంలేదని ప్రభుత్వం చెప్పటం దారుణమన్నారు.కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు యథేచ్ఛగా ఆక్రమించుకొని హద్దులు పెట్టుకుంటే మాత్రం చూసీచూడనట్టు వ్యవహరిస్తోందని విమర్శించారు. గుడిసెలు వేసుకుంటున్న నిరుపేదలపై మాత్రం పోలీసులు, రెవెన్యూ అధికారులతో దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు స్పందించి గోదావరిఖనిలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ తక్షణమే ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో భూ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులు రాజిరెడ్డి, కుమారస్వామి, మహేశ్వరి, నాయకులు ఫైమదా, పిరు మొహమ్మద్, లావణ్య, సాగర్, నాగమణి, రాజకుమార్, కృష్ణ కుమార్, సురేష్, శివ కుమార్ తదితరులున్నారు.

ఆ సన్నివేశాలను తక్షణమే తొలగించాలి

- శిక్షణ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్(సీఐటీయూ) డిమాండ్
- శిక్షణ సెన్సార్‌బోర్డు చైర్మెన్ అనిల్ కుర్మాచలానికి వినతి

నవతెలంగాణ-హైదరాబాద్‌రో

దసరా సినిమాలో అంగన్‌వాడీ ఉద్యోగులను గుడ్లు దొంగతనం చేసేవారిగా చిత్రీకరించిన సన్నివేశాలను తక్షణమే తొలగించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్(సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు సెన్సార్‌బోర్డు చైర్మెన్ అనిల్ కుర్మాచలానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా సినిమాలో హీరోయిన్ అంగన్‌వాడీ టీచర్‌గా నటిచిందని, సాయంత్రం సమయంలో ఆమె సెంటర్ తాళం తీసి కోడిగుడ్లను కొంగులో పెట్టుకుని దొంగతనం చేస్తున్నట్టు డైరెక్టర్ చూపించడం చిరుద్యోగులను అవమానించడమేనని పేర్కొన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులు 45ఏండ్లుగా అతి తక్కువ వేతనాలతో పేద ప్రజలకు సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు, కాగ్ నివేదిక,45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తదితర జాతీయ, అంతర్జాతీయ సంస్థలు అంగన్‌వాడీ సేవలను మెచ్చుకున్నాయని తెలిపారు.దేశంలో మాతా శిశు మరణాలతోపాటు పోషకాహార లోపాన్ని అరికట్టడంలో అంగన్‌వాడీ ఉద్యోగుల కృషి అమోఘమని వివరించారు. ఐసీడీఎస్‌కు కేంద్ర ప్రభుత్వం 60శాతం బడ్జెట్‌ను తగ్గించిందని, రాష్ట్ర ప్రభుత్వం 2017 నుంచి టీఏ,డీఏ, ఇతర బిల్లులను చెల్లించడంలేదని, ఈ క్రమంలో సొంత ఖర్చులతో సేవలందిస్తున్న ఉద్యోగులను కించపరచడం సరైందికాదని తెలిపారు. ఇలాంటి సన్నివేశాలను చిత్రీకరించడం అంగన్‌వాడీ ఉద్యోగులపై దాడిచేయడమేనని, సెన్సార్‌బోర్డు జోక్యం చేసుకుని ఆ సన్నివేశాలను తొలగించాలని కోరారు. లేకుంటే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విషయంపై అనిల్‌కుర్మాచలం సానుకూలంగా స్పందించారని, అభ్యంతరకర సన్నివేశాలను సెన్సార్‌బోర్డు దృష్టికి తీసుకెళ్తానని చెప్పినట్టు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్(సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, ఉపాధ్యక్షులు భూపాల్ ఉన్నారు.

వెంటనే తొలగించాలి : ఐద్వా

దసరా సినిమాలో అంగన్‌వాడీ టీచర్ దొంగతనం చేసినట్టు చూపించిన సన్నివేశాన్ని తక్షణమే తొలగించాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఒక ఉన్నతమైన ఉద్యోగాన్ని, పసిపాపలకు ఓనమాలు నేర్పే పాత్రను పోషిస్తున్న టీచర్‌ను దొంగగా చిత్రీకరించడాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.అరుణజ్యోతి, మల్లులక్ష్మి తీవ్రంగా ఖండించారు. వెంటనే ఆ సన్నివేశాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించడం, బస్తీల్లో ఎక్కడ? ఎంతమంది గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, కౌమార బాలికలు ఉన్నారనే లెక్కలతో సహా డేటా తీస్తూ ప్రభుత్వం సరఫరా చేసినటువంటి కొద్దిపాటి సరుకులను అర్హులకు అందిస్తూ గౌరవ వేతనం పేరుతో శ్రమ దోపిడీకి గురవుతున్న మహిళలను డైరెక్టర్ కించపరచడం తగదన్నారు.

17 నుంచి నిరవధిక సమ్మె

- నేడు నోటీస్ అందజేత
- ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈ నెల 17 నుంచి నిరవదిక సమ్మెలోకి వెళ్లాలని ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం నిర్ణయించింది. ఆదివారం సుందరయ్య విజ్ఞన కేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.రాజ్ కుమార్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కార్యదర్శి జె.వెంకటేష్, ఐకేపీ వీఓఏ గౌరవాధ్యక్షులు ఎస్వీ రమ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నగేష్, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు కె.సుమలత, అనిత, వెంకటయ్య రమేశ్, సుధాకర్, వసియా బేగం, రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు ధనలక్ష్మి, నెహ్రూనాయక్, శ్రీనుగోపాల్, మౌనిక, అంజి, శ్రీనివాస్, జ్యోతి, అనిత పాల్గొన్నారు. నిరవధిక సమ్మె నోటీస్‌ను సెర్ప్ సీఈవోకు సోమవారం అందజేయనున్నారు. దశలవారీ పోరాటంలో భాగంగా నాలుగు నుంచి అన్ని జిల్లాల్లో సమ్మె నోటీసులు అందజేయనున్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల సమావేశాలు నిర్వహించనున్నారు. 10న కేంద్ర కార్మిక సంఘాలు, ఆయా కార్మిక సంఘాల అనుబంధ వీఓఏ సంఘాల సంయుక్త రౌండ్ టేబుల్ సమావేశాన్ని రాష్ట్రస్థాయిలో, 11 నుంచి అన్ని జిల్లాల్లో జరపనున్నారు. 14న అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలను సమర్పించనున్నారు. ఈ నెల 3 నుంచి 16 వరకు ఆన్‌లైన్ వర్క్స్ బంద్ పెట్టనున్నారు. మార్చి 16, 17, 18 తేదీల్లో టోకెన్ సమ్మె నిర్వహించి గత నెల 21 నుంచి ఏప్రిల్ 2 వరకు ఆన్‌లైన్ సేవలు బంద్ పెట్టినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన కరువైంది. దీంతో ఆన్‌లైన్ సేవలను బంద్‌ను కొనసాగిస్తూ దశల వారీ పోరాటానికి వెళ్తున్నట్టు పాలడుగు భాస్కర్ తెలిపారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలనీ, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలనీ, రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలనీ, ఆన్‌లైన్ పనులు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. తెలంగాణ వచ్చాక జీతాలు పెంచుతామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పై అధికారులకు జీతాలు పెంచి, క్షేత్రస్థాయిలో పని చేసే వారిని విస్మరించడం సరికాదని హితవు పలికారు. గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్న వారికి నెలకు రూ.3,900 వేతనం మాత్రమే ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం

- నేడు పోస్టుకార్డు ఉద్యమం
- 8న మంచిర్యాలలో సత్యాగ్రహ దీక్ష
- 10 నుంచి పాదయాత్ర
- గజ్వేల్‌లో నిరుద్యోగ నిరసనసభ
- కులికుతుబ్‌షా మైదానంలో 7న ఇఫ్తార్ విందు
- టీఎస్‌పీఎస్సీని రద్దు చేయాల్సిందే : రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడాలని టీపీసీసీ నిర్ణయించింది. రాహుల్‌గాంధీ అనర్హత వేటుకు నిరసనగా సోమవారం పోస్టుకార్డు ఉద్యమం చేయాలని తీర్మానించింది. ఈనెల 8న మంచిర్యాలలో ఆపార్టీ సత్యాగ్రహ దీక్ష చేపట్టనుంది. ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. అనంతరం రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, నాయకులు బోసురాజు, జి. చిన్నారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, మల్లురవి, సిరిసిల్ల రాజయ్య చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డితో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని టీపీసీసీ ఆధ్వర్యంలో కులికుతుబ్ షా మైదానంలో ఇఫ్తార్ విందు ఇవ్వనున్నట్టు తెలిపారు. 10 నుంచి 25 వరకు తిరిగి పాదయాత్ర కొనసాగించనున్నట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో నిరుద్యోగ నిరసన సభను నిర్వహిస్తామన్నారు. 2014లో రూ. 20వేల కోట్లు ఉన్న అదానీ ఆదాయం 2023 జనవరి 15 నాటికి రూ. 13 లక్షల కోట్లకు ఎగబాకిందన్నారు. మోడీ, అమిత్‌షా సహకారంతోనే అదానీ ప్రజాధనాన్ని లూటీ చేశారని విమర్శించారు. అదానీలకు మోడీ ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారంటూ రాహుల్ ప్రశ్నించినందుకే ఆయన్ను పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేశారని ఆరోపించారు. ఆయన ప్రశ్నకు సమాధానం చెప్పలేకే ఆయనపై బీజేపీ కుట్రలను పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ ఉన్న ఇంటిని కూడా ఖాళీ చేయించి ఆయనపై బీజేపీ ప్రభుత్వం కక్ష సాధిస్తున్నదని చెప్పారు. నడిబజారులో నిలబెట్టి పైశాచిక ఆనందం పొందేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకుపై ఈడీ కేసు నమోదు చేసిందన్నారు. తద్వారా తమ పోరాటం ఫలించిందని తెలిపారు. మంత్రి కేటీఆర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తక్షణమే టీఎస్పీఎస్సీని రద్దు చేసి, కొత్త నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీపై విచారణ ఎదుర్కొంటున్న లింగారెడ్డి బావమరిది రాజశేఖర్ రెడ్డి సీఎంవోలో పని చేస్తున్నారని చెప్పారు. వైఎస్ షర్మిలతో కలిసి రాజకీయంగా ముందుకెళ్లొద్దంటూ తమ కమిటీ సూచించిందని వివరించారు. బీజేపీ నేతలు పేపర్ పులుల్లా టీవీల ముందు రంకెలు వేయొద్దని హెచ్చరించారు. పేపర్ లీక్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, అమిత్ షాకు ఎందుకు ఫిర్యాదు చేయలేదన్నారు. ఈ అంశంపై గవర్నర్‌కు కిషన్‌రెడ్డి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గద్దర్ గళం వినిపిస్తారని వివరించారు.

ఆయన్ను మించినోడు లేడు

సీఎం కేసీఆర్‌పై రేవంత్ ట్వీట్

'ఒకటైతే నిజం...పచ్చి అబద్ధాన్ని కూడా ఇదే నిజం అనిపించేలా సీఎం కేసీఆర్ చెప్పడంలో ఆయన్ను మించినోడు' లేడంటూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. తెలంగాణలో రైతులు ఉరికొయ్యలకు వేలాడుతున్న లెక్కలు ఎన్సీఆర్బీ రికార్డుల్లో భద్రంగా ఉన్నాయని తెలిపారు. లెక్కకు రానివి ఇంతకు పదింతలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు లేవన్న నీ మాటల్లో నిజమెంతో నిగ్గుతేల్చుదాం... రావాలని సవాల్ విసిరారు.

చంద్రబోస్‌కు సొంతూరులో ఘన సన్మానం



నవతెలంగాణ-చిట్యాల

ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌కు సొంతూరులో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఆదివారం ఆయన స్వగ్రామమైన జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. చంద్రబోస్ తన భార్య సుచరిత, తండ్రి నరసయ్యతో కలిసి హాజరయ్యారు. స్థానికులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఆయన శివాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం సమ్మేళనంలో పాల్గొని తల్లి మదనమ్మ ఫొటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ కర్రె మంజుల అశోక్ రెడ్డి, ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, గ్రామస్తులు, బాల్య స్నేహితులు, పూర్వ విద్యార్థులు, గురువులు.. బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, స్నేహితులు మాట్లాడుతూ.. చంద్రబోస్ తమ ఊరివాడు, తమతోటి చదువుకున్నవాడు కావడం ఆనందంగా ఉందని తెలిపారు. 1995లో 'మంచుకొండల్లోన చంద్రమా..' అనే పాటతో సినిమా పాటల రచయితగా రంగ ప్రవేశం చేసి, నేడు త్రిబుల్ ఆర్ సినిమాకి 'నాటు.. నాటు..' పాట రచించి ఆస్కార్ అవార్డు అందుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. గతంలో నంది అవార్డు, పలు అవార్డులు అందుకున్నారని అన్నారు. ఆస్కార్ అవార్డుతో అంతర్జాతీయ స్థాయిలో తమ గ్రామానికి గుర్తింపు వచ్చిందని ఎంపీపీ దాబు వినోద వీరారెడ్డి అన్నారు. 840 చిత్రాల్లో సుమారు 3700 పైచిలుకు పాటలను రచించి ఆస్కార్ అవార్డు అందుకొని తెలుగోడి సత్తా చాటారని కొనియాడారు. ఇలాంటి పాటలు మరెన్నో రచించి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

ఎండ కౌగిలి

చిరాకును కలిగించే ఎండను
కాసేపు వెన్నెలలా కౌగిలించుకుందాం,
పగలే వెన్నెలను పాటలోనే కాదు
మనసులోనూ నింపుకుందాం!

చర్మంపై తీగలుగా సాగే చెమటనది
జారిపోతూ గిలిగింతలు పెడుతుంది,
రాలుతున్న చెమటచుక్కలపై
సూర్యకిరణాలు పడగానే
స్వర్ణపుష్పాలై విరబూస్తాయి!

ప్రతి ముఖం ఒక సూర్యబింబమై
వెయ్యి కాంతులతో వెలుగుతుంది,
తలెత్తి చూడలేని కాంతిని
తలవంచుకొని ఆహ్వానిద్దాం!



కిరణాలు వెళ్లగక్కే నిప్పులమణులపై
తొణకని నడకలు సాగిద్దాం,
వడగాలులై చుట్టుముట్టినా
విరహపు నిట్టూర్పులా హత్తుకుందాం!

కాలంపాత్రకు తగ్గట్లు
దేహాన్ని నీటిలా మార్చివేద్దాం,
మట్టిలో వేళ్ళూనుకున్నట్లు
బతుకునొక దీక్షలా నిలుపుదాం!

బండలాంటి ఎండను పిండిచేసి
పుప్పొడిలా స్వీకరిద్దాం,
పచ్చదనంతో నేలతల్లికి నీడనిచ్చి
చిగురించే ఊపిరిరాగాన్ని ఆలకిద్దాం!

- పుట్టి గిరిధర్
9494962080

'Immature poets imitate; mature poets steal; bad poets deface what they take, and good poets make it into something better or at least something different'

- T.S. Eliot

తెలుగు సాహితీ ప్రపంచంలో వేళ్ళ మీద లెక్కపెట్టే కొద్ది మంది కవులు, కథకులు, నిరంతరం తమదైన మార్గం లో సాహితీ సేద్యం చేసుకుంటూ పోతున్నారు. వాళ్ళు ఏ అవార్డులు రివార్డుల కోసమో! లేక ఏ విమర్శకుల మెప్పు కోసమో! కథల్ని, కవితల్ని రాయట్లేదు. వాళ్ళు ఒక సాహితీ నిబద్ధతతో రాసుకుంటూ పోతున్నారు. సమాజంలో వస్తున్న మార్పుల్ని, తమ చుట్టూ జరుగుతున్న సంఘటనల్ని ఒక బాధ్యత కల్గిన కళాకారులుగా, కవులుగా, కథకులుగా సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ సాహితీ సృజన చేస్తున్నారు. సరిగ్గా అటువంటి సృజనకారుల కోవలోకి వచ్చే వ్యక్తే డాక్టర్ వెల్దండి శ్రీధర్.

కవిత్వానికి క్రాస్ రోడ్ "ఆసు" కవిత్వ సంకలనం



- డాక్టర్ బాణాల శ్రీనివాసరావు
9440471423

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకవృత్తిలో విద్యార్థులకు తెలుగు సాహిత్య పాఠాలు బోధిస్తూ తన ప్రవృత్తి అయిన సాహిత్య మార్గంలో ఉత్తమ సాహిత్యాన్ని అందించడంలో ముందు వరుసలో ఉన్న ప్రతిభావంతుడైన కవి, కథక, విమర్శక, పరిశోధకుడు డాక్టర్ శ్రీధర్. తను నమ్మిన సిద్ధాంతాల కోసం అన్ని సాహితీ ప్రక్రియల్లో తనదైన ముద్రవేసుకున్న ఒక అరుదైన తెలంగాణ సాహిత్య కారుడు డాక్టర్ వెల్దండి. ఈ మధ్యనే తన మొదటి కవితా సంకలనం "ఆసు"కి పీచర సునీతారావు మెమోరియల్ అవార్డ్ పొందడం ఆయన సాహితీ కృషికి సరియైన గుర్తింపుగా భావించవచ్చు. అతడు వెలువరించిన మొట్టమొదటి సంకలనానికే ఈ అవార్డ్ రావడం ముదావహం. అయితే ఈ అవార్డ్ పొందడం మూలానా శ్రీధర్ మీద కవిగా బాధ్యత పెరిగిందని చెప్పొచ్చు. మరి ఈ అవార్డును పొందిన ఆనందంలో ఆయన మరింత ఉత్సాహంతో విరివిగా మెరుగైన కవిత్వం రాస్తాడేమో వేచిచూడాలి.

"ఆసు" కవిత్వ సంకలనములో కవిత్వం ఒక మూస ధోరణిలో కాకుండా సమాజంలోని వివిధ పార్శ్వాల్ని తనదైన ప్రత్యేక అభివ్యక్తితో వ్యక్తపరుస్తాడీకవి. తీసుకున్నవస్తువు ఏదైనా చిన్న చిన్న పదాలతో కవితామయం చేయటం శ్రీధర్ ప్రత్యేకత. శ్రీధర్ కవిత్వం గురించి జూకంటి క్లుప్తమైన ముందుమాటలో...

"....వస్తువు ఎన్నికలో అభివ్యక్తిలో తనదైన తొవ్వను ఎన్నుకొని కవిత్వంలోకి అడుగులు పరావర్తం చెందాడు. వాటిని మనముందు ఆగామి కాలానికి అడుగుజాడలుగా కాంతిమయం చేయాల్సి ఉంది. దీనికి కావలసిన దినుసులు నిర్మొహమాటమైన దృక్పథం, తాత్విక నిరంతర చింతన ఈ ఆసు కవితా సంపుటిలో పుష్కలంగా కనిపిస్తుంది." అంటారు.

ఈ సంకలనములో మొత్తం 60 కవితలు ఉన్నాయి. ఈ అరవై కవితలు కూడా ఏ కవితకాకవిత వస్తుపరంగా, అభివ్యకిపరంగా, భాషాపరంగా, విశిష్టతను సంతరించుకున్నాయని చెప్పొచ్చు. ఈ సంపుటిలో చివరిదైన "ఆసు" కవితా ఖండికను ఈ కవిత్వ సంకలనానికి శీర్షికగా పెట్టడం చాలా సముచితంగా ఉంది. తను చేనేత కుటుంబం నుంచి వచ్చాడు కాబట్టి ఆ నేత కళాకారుల కష్ట నష్టాల్ని వాళ్ళ నేతనేసే దారప్పోగుల సందుల్లోంచి జారి పడుతున్న కన్నీటి దారాల్ని చాలా దగ్గరగా చూసిన అనుభవంతో ఆసు యంత్రం అవసరాన్ని ఇలా ఆవిష్కరించాడు.

సూర్యుని చుట్టూ భూమి తిరిగినట్టు పోగులన్ని ఆసు చుట్టే తిరుగుతుంటాయి... అంటాడు.

గ్లోబలైజేషన్, ఆధునిక యంత్రాల మూలాన చేనేత కార్మికులు ఎలా ఆత్మహత్యలు చేసుకుంటున్నారో, వాళ్ళ జీవితాలు చిన్నాభిన్నమై వలసలు పోయే పరిస్థిని కళ్ళల్లో బొమ్మకడతాడీకవితలో..

ఆసును అమ్మేసి
మగ్గాన్ని ఆటకెక్కించి
మరయంత్రాల కాబూసులో చిక్కుకుపోయిన అన్న
అస్థిపంజరమై తేలి

శ్వాస కోసం తపించే నేత కార్మికుల జీవితాల్లో భాగమైన ఆసు యంత్రమే కన్నీరు పెడుతుందంటాడు.

శ్రీధర్ తన కవితలకు శీర్షికలు ఎన్నుకోవటంలో కూడా సృజనాత్మకను చూపి తన కవితలను రంగులద్దిన పొగులంటాడు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక రైతులు పడే బాధను ఇలా కవిత్వీకరిస్తాడు.

రాజ్యపుగారడీలో పంటలన్నీ
ముఖం వేలాడేస్తున్నాయి
ఇక మిగిలింది
నన్ను నేను మట్టిలో నాటుకోవడమే

మరు
జన్మలోనైనా ఖడ్గమై
మొలిస్తేబాగుణ్ణు
పంటను పెంటలా చూసేవాడి
తలను తుత్తునియలుచేయడానికి.

ఆధునిక యుగంలో మానవ విలువలు రోజురోజుకు క్షీణించి పోతున్నాయి. మరీ ముఖ్యంగా స్త్రీలకు అభద్రతా భావం పెరిగిపోతుంది. ఏ టీవీలో చూసినా, పేపర్లో చూసినా, ఆడవాళ్ల మీద అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. నెలల పసిపిల్లల నుంచి తొంబయి ఏళ్ల ముసలవ్వల్ని కూడా అతిదారుణంగా అత్యాచారం చేసి కిరాతకంగా చంపి శిక్షలనుంచి తప్పించుకు తిరుగుతున్న మృగాళ్ల అంగాలను కత్తిరించాలని ఈ కింది కవితలో చెబుతున్నాడు.

కళ్లులేని మృగాల మర్మాంగాలకు
వాంఛలే కానీ వయసులు కనిపించవు
ఇంద్రునికి దేహమంత కళ్ళున్నట్లు
వీళ్లకు తనువంతా ముళ్లలా పెనిస్ లే

అంటూ కవి తన ఆవేదనను, ఆక్రోశాన్ని అవ్యక్తమైన బాధను పై కవితా పంక్తుల్లో గుండె బరువెక్కేలా కవిత్వమవుతాడు.

నాయన, రొట్టె, నేత ఇల్లు, ఎక్కాలపుస్తకం, జ్ఞాపకం ఊపిరైనప్పుడు. ముఖ్యంగా రొట్టె కవితను తన చిన్నప్పటి ఆకలికేకల దుఃఖానుభవాల్ని కన్నీళ్లసిరాలో ముంచి కవితావస్త్రం నేసి మనపై కప్పుతాడు. "రొట్టె" కవితలో వాళ్ల అమ్మ శ్రమను ఆవిష్కరిస్తాడు.

సూర్యుడిని రొట్టెలా చేస్తూ
నాయిన దేహంపై కాల్చుతుంది అమ్మ
చెమటను రుచిగా అద్ది
ఇంటి లోకపు
ఆకలిని చల్లార్చుతుంది
రొట్టె మట్టిపాటకు ఆదిపల్లవి
నా అక్షరాలకు ఒక అనుపల్లవి.


ఏ కవి తన అమ్మ నాయిన మీద రాసినా, ఆ కవితలు తప్పక పాఠక విమర్శకుల హృదయాల్ని కదిలిస్తాయి. ఆసు సంకలనంలో శ్రీధర్ రెండు, మూడు కవితలు వాళ్ళ నాయిన మీద రాసిండు. "రొట్టె", "ఆసు", "నేత ఇల్లు", "ఏమి మిగిల్చి పోయిండు", "నాయిన" ఇలా ఏ కవిత తీసుకున్నా వాళ్ళ నాయిన ప్రస్తావన లేకుండా కవితలు ముగించలేదు. శ్రీధర్ కవిత్వానికి ప్రధాన భూమిక తన వూరు, ఇల్లు వాళ్ళ అమ్మానాన్నలు, వాళ్ళ వృత్తి అయిన చేనేత. ఈ కింద రాసిన "నాయిన" మీద కవిత మన గుండెల్ని పిండేసే కవితగా చెప్పుకోవచ్చు.

కుటుంబ భారాన్ని
భుజానికెత్తుకొని
పొదరిల్లును
పదిలంగా
కాపాడే జీవగ్రర
వాళ్ల నాయన.

ఈ మాయా ప్రపంచంలో ఎలా బతకాలో నేర్పిన నాయిన నిజంగా ఒక విజ్ఞానవంతుడు .

శ్రీధర్‌లో ప్రజలను ఆలోచింపచేసే కవే మాత్రమే కాకుండా ఒక అజ్ఞాత ప్రేమకవికూడా ఉన్నాడని"జ్ఞాపకం ఊపిరైనప్పుడు" కవిత చదివితే ఇట్టే అర్థం అవుతుంది...

దేహం నిండా నీ మాటల్నే నింపి
నా కళ్ళకు ఇంద్రధనస్సును
తొడిగావంటాడు



ప్రియురాలు దూరమైతే ప్రియుడి జీవితం నీరు లేని వాగులాగా, పచ్చదనం లేని చెట్టులా, చుక్కలు లేని ఆకాశమై ప్రాణ వాయువు లేని ఊపిరితిత్తులవుతాయి అంటాడు. కళ్ళకు ఇంద్రధనస్సులు తొడగడం అనే అద్భుతమైన అభివ్యక్తి శ్రీధర్ భావనా పటిమ ఎంత హృద్యమయ్యిందో అర్థం అవుతుంది.

ప్రియురాలు దూరమైతే ప్రియుడి జీవితం నీరు లేని వాగులాగా, పచ్చదనం లేని చెట్టులా, చుక్కలు లేని ఆకాశమై ప్రాణ వాయువు లేని ఊపిరితిత్తులవుతాయి అంటాడు. కళ్ళకు ఇంద్రధనస్సులు తొడగడం అనే అద్భుతమైన అభివ్యక్తి శ్రీధర్ భావనా పటిమ ఎంత హృద్యమయ్యిందో అర్థం అవుతుంది. S.T.Colridge చెప్పిన "Best words in the best order is a poem" అనే definition శ్రీధర్ కవిత్వానికి చాలా apt గా సరిపోతుంది.

శ్రీధర్‌కి దేహం అనే పదం మీద మమకారమో లేక యాదృచ్ఛికంగా రాసాడో తెలియదు కానీ దాదాపు ఆసు సంకలనంలోని అన్ని కవితల్లో దేహం అనే పదాన్ని కవితాత్మకంగా రాసాడు. ఆ దేహం అనే పదాన్ని పరిహరించుకొని ముందు ముందు ఇంకా మంచి కవిత్వం రాస్తారని కోరుకుంటున్నాను.

హాసినీ రామచంద్ర సాహిత్య ప్రోత్సాహ పురస్కారం

హాసినీ రామచంద్ర సాహిత్య ప్రోత్సాహ పురస్కారం 2023కు కథాసంపుటాల ఆహ్వానిస్తున్నారు. 2022 జనవరి నుంచి 2023 మార్చి మధ్య వెలువడిన తొలి కథా సంపుటాలకు మాత్రమే అవకాశం. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు అందజేయ నున్నారు. ఆగస్టు నెలలో ఖమ్మంలో నిర్వహించే సభలో ప్రోత్సాహాలు అందజే స్తారని నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. ఆసక్తి కలిగిన వారు ఏప్రిల్ 30 లోగా సుభాషిణి తోట, ఇం.నెం. 15-13-309, బ్యాంక్ కాలనీ, ఎస్ బి ఐ బ్యాంక్ దగ్గర, ఖమ్మం - 507002 చిరునామాకు పంపవచ్చు. వివరాలకు 9502818774 నంబరు నందు సంప్రదించవచ్చు.

పాలపిట్ట కథల పోటీ

పాలపిట్ట ఆధ్వర్యంలో అరిశా సత్యనారాయణ - అరిశా ఆదిలక్ష్మిల జ్ఞాపకార్థం కథల పోటీ నిర్వహించనుంది. మొదటి, రెండో, మూడో బహుమతులుగా రూ. 7,000/-, రూ. 5000/-, రూ. 3000/-లతో పాటు ఐదు ప్రత్యేక బహుమతులుగా ఒక్కొక్క కథకు రూ. 1000/- చొప్పున అందివ్వనున్నారు. సొంత కథలకే ప్రాధాన్యమివ్వనున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఏప్రిల్ 30లోగా ఎడిటర్, పాలపిట్ట బుక్స్, ఫ్లాట్ నెం. 2, బ్లాక్ నెం. 6, ఎం.ఎల్.జి - 2, ఏపీహెచ్‌బీ, సుందరయ్య పార్క్ ఎదురుగా, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ - 44 చిరునామాకు ఏప్రిల్ 30లోగా పంపవచ్చు. ఫలితాలను 25 మే 2023న ప్రకటించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 9490099327 నంబరు నందు సంప్రదించవచ్చు.

నాగభైరవ సాహితీ పురస్కారం

నాగ భైరవ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పేరుతో నిర్వహిస్తున్న నాగభైరవ సాహితీ పురస్కారానికి కథా సంపుటాలను ఆహ్వానిస్తున్నారు. ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.10,000/-, రూ.5000/- అందివ్వనున్నారు. 2019 నుంచి 2022 మధ్య ప్రచురితమైన వాటికి ప్రాధాన్యమివ్వనున్నారు. ఆసక్తి కలిగిన వారు నాలుగు ప్రతులను ఏప్రిల్ 30 లోగా డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ, 202, శ్రీ వెంకటసాయి రెసిడెన్సీ, 2వ లైను, రామయ్య నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523002 చిరునామాకు పంపవచ్చు. వివరాలకు 9849799711 నంబరు నందు సంప్రదించవచ్చు.

సభలు వాయిదా ??!!

వాయిదా ! వాయిదా !
సభలు వాయిదా
ప్రజల సమస్యల పరిష్కారమూ వాయిదా !

సభ అంటే జనం ఇబ్బందులు
తమ నాయకుల ద్వారా గొంతు విప్పుకోవడమే కదా
సత్వర లోక ప్రయోజనంగా!
వ్యక్తిగత పార్టీ వివాదాలతో నినాదాలతో
సభలకు ఎప్పుడూ గండమే !!
ప్రగతి పైన బండ పడ్డట్టే
గతి తప్పిన ప్రజాస్వామ్య సభలు
జనానికి ఐదేళ్ల వరకూ నిరీక్షణే

ఎన్నికలు ఎండమావులు !
పంచ వర్ష ప్రణాళికలు ఉద్గ్రంథాలు !
గెలిచిన నాయకులకు రోజూ పండగే !
దేశ స్పృహ లేదు !
ప్రజల పొడ గిట్టదు !

అదిగో ! సభలు మళ్లీ వాయిదా
ప్రజలు గారడి చూస్తున్నారా !!

- కందాళైరాఘవాచార్య, 8790593638

బందీలం!

అనంతమైన ఉక్కు పొరల క్రింద
కందక గర్భాల్లో మందపు గొలుసులతో
భద్రంగా ఎప్పట్నుంచో సమాధుల్లో
తాళాలేసి బంధించి దాచి కొన్ని పెట్టెలు!

పిల్లలు వారి ఆటల్లో వాళ్ళు
యవకులు వారి ఆశల్లో వాళ్ళు
ముసలాళ్ళు వాళ్ళ రోగాల్తో వాళ్ళు
మిగతాజనం వాళ్ళ పనుల్తో వాళ్ళు!

నియంతులు నిరంకుశులు
ఉక్కు పొరల్నీ ఒక్కోటొక్కోటీ త్రవ్వేసీ
తాళాల్ని ఒక్కోటొక్కోటిగా బ్రద్దల్జేసీ
పెట్టెలు అమాంతగా తెరిచేస్తే!

యుద్ధోన్మాదం మతోన్మాదం మూఢత్వం
విషవాయువులు జనాల నషనషాలకెక్కు
ఆడా మగా ప్రాంతం దేశం ప్రపంచం
ఉన్మాదుల చేతుల్లో బందీలం కీలుబొమ్మలం!

- రవి కిషోర్ పెంట్రాల, లండన్
0044-07703327908

ఇప్పుడు వేట మారబోతుంది

ఈ నవమానవ లోకం
మన నవమానవ కలాలకోసం
ఎదురు చూస్తోంది.

మానవత్వం వర్సెస్
మతోన్మాదం మధ్య
యుద్ధం సాగుతుంది.

పాతాళంలో కునుకు తీస్తున్న
పాశవిక పాలకులు
మళ్ళీ విజృంభిస్తున్నారు.

కులమతాల జోడు పిశాచాలు
మనుషుల మధ్య
ఆరని అగ్గిని రాజేస్తూనే ఉన్నాయి.

మత సంతలో
ఓట్లు లాక్కునీ, నేరగాళ్లు
నేలనెలుతున్నారు.

అభివృద్ధి చెందిన
మన ప్రజాస్వామ్యంలో
మౌనం ప్రశ్న ఐతే
ప్రాణం పాతరేయబడుతుంది.

మానవతా మూల్గల నుండి మతోన్మాదం
జలగల్లా నెత్తురు జుర్రుకుంటుంది.

మత మౌఢ్యపు కత్తి కోరలు
కవుల కంఠాల్ని
ఖండిస్తూనే ఉన్నాయి.

ఆకాశమంత ఎత్తుకెదిగినందుకు
పరిహారంగా
తెగ్గొట్టబడుతున్న మేధావుల తలలు..
మంటలై దేశాన్ని దహించి వేస్తాయి.

వంగిన తలలు
పైకి లేస్తున్నాయి.
మానవత్వాన్ని
ఖాళీ చేయిస్తున్న
ఉన్మాదపు బంది పోట్ల గురించి
మానవ లోకానికి ఎరుకచెప్పుతున్నాయి

ఇప్పుడూ.. వేట మారబోతోంది.

రాజు గారు
జంతువులను వేటాడడం కాదు.
జంతువులే రాజు గారిని
వేటాడ బయలు దేరబోతున్నాయి.

మానవత్వం వైపు నిలబడి
మనుషత్వానికి పురుడుపోసి
మనుషులను
పెంచేలా..

కొత్త సంవత్సరం
శుభాకృతిగా మారాలని
కోరుకుందాం!

- మాడుగుల రాములు

కుర్చీ కోసం

నిద్రలోనూ అదే ధ్యాస
సమూహంలోను ఏకాంతంలోనూ
అదే జపం

అతనికొక కుర్చీ కావాలి
ఒక కుర్చీ కావాలి
దాని కోసం అతడు వెతకని జాగా లేదు
దూరని సందు లేదు తొక్కని గడప లేదు
పట్టని గడ్డం లేదు
అతనికొక కుర్చీ కావాలి

వేటగాళ్లు ఎలుకల బొరియల్ని తోడినట్లు
పాములు కప్పల కోసం ఉరికి వురికి
మురికి సూస్తున్నట్లు
అతను కుర్చీకోసం వెతుకుతున్నడు
కుర్చీ కోసం కలవరిస్తున్నడు

అది ఎంత పురాతనమైనదైనా సరే
గుప్తుల నాటిదైనా
అస్తిత్వం లుప్తమై పోయినా
ఏదో ఒక కుర్చీ కావాలి.

అది అటుకు మీద ఆరామ్ చేస్తున్నదైనా
చీకిపోయి కండలూడిన కాళ్ళదైనా
చెదలు తింటున్నదైనా
చివరికి ఒక కాలు ఎండిపోయిందైనా
అతనికో కుర్చీ కావాలి

కుర్చీ వేటలో మొలకల ముక్కులకు
మత్తు మందు పూస్తున్నాడు.
ఎదుగుతున్న పరిమళలాకు
విషపు గాలి చల్లుతున్నాడు
హేమంత సరోవరంలో
గులెర్ దెబ్బలు విసురుతున్నాడు
కుర్చీ కోసం
లుల్లిగాని తీరు ఇల్లిల్లు తిరుగుతున్నడు

అతనికొక కుర్చీ కావాలి
దానిపై అతని రాజసం
హైమాస్ వెలుగుల్ని మించిపోవాలి
అతను దర్జాగా కాలుమీద కాలేసుకొని
ముసలి మీసాలు మెలేస్తున్నపుడు
కబ్జా చేసుకున్న అతని ఠీవిని
మనం చప్పట్ల చినుకులతో తడిపెయ్యాలి

అదిలేక పోతే
అతడు భౌతికంగా దూరమైనా
పెంపుడు పిల్లి కూనలా
మనకాళ్ళ సందుల్లో తిరుగుతుంటడు
కుక్కపిల్ల లాగా తోకూపుతూ వెంట బడతడు
దాని కోసం భజన కాల్లను
వెంట తెచ్చుకున్నడు
దానికోసం కాంది శీకునిలా
ఇంటింటికి తిరుగుతూ
కంట నీరు పెడుతున్నడు.

దాని కోసం పేగు బంధాల్ని తెంపుకొని
రక్తాను రాగాల్ని తుడిచేసుకొని
ఒంటరి ద్వీపమై
అధికార యావకు ఊగులాడుతున్నడు

అందుకే
అది చిలుమెక్కిందయినా
చీకుటం పట్టిందైనా
ఒక కుర్చీ కావాలి
జీవితాంతం
దాన్నే పునుకుతూ పునుకుతూ
మురిసిపోయే ఒక కుర్చీ కావాలి.
అతనికొక కుర్చీ కావాలి.

- డా. ఉదారి నారాయణ
9441413666

ముఖానికి అందమైన ఆభరణం చిరునవ్వు అంటారు కదా? కంతేటి చంద్ర ప్రతాప్ "వెన్నెల హాసం" అలాంటి ఆభరణాలు ఎన్నో తొడుగుతుంది చదువరికి. తెలుగులో హాస్యం చాలా మందే రాసారు. అయినా ఇంకా ఇంకా హాస్యం రాసేవారు కావాలి. నవరసాల్లో ఇది సంజీవని. నాకు పురాణం సీత "ఇల్లాలు ముచ్చట్లు" బాగా నచ్చుతాయి. పడిపడి నవ్వడం తక్కువ, ముసి ముసి నవ్వులు ఎక్కువ అవి చదివితే. అలాంటి అనుభూతే కలిగింది ఈ పుస్తకం చదువుతున్నప్పుడు.

మోతాదు మీరని నవ్వుల మతాబు!

- పరేష్ ఎన్ దోషి

చంద్ర ప్రతాప్ హాస్యం పండించడానికి ఊహాగానాలు చేయలేదు. నిత్య జీవితంలో తను చూసినవి, అనుభవించినవీ కథలుగా చెప్పారు. స్వయంగా ఆయన నవ్వుతూ, నవ్విస్తూ ఉండే మనిషి.

కరోనా వల్ల అనుకోకుండా సంభవించిన లాభకర పరిస్థితులు రాయడానికి మొదలే : "కరోనా" ఎంత అందమైన పేరు! యే హాలీవుడ్ బ్యూటీకో పెట్టవలసిన పేరును ముదనష్టపు రోగానికి పెట్టడమా! అంటారు.

కేవలం హాస్యానికి సంబంధించినవి కాకుండా కొన్ని సీరియస్ కథనాలు కూడా ఉన్నాయి. "గాడిదలే ఏనుగులైతే" లో తెలుగువారు తరచుగా చేసే అచ్చుతప్పుల గురించి అయితే, "కుర్చీ ఫిలాసఫీ" లో మనిషి ఒక పవర్ ఉన్న సీట్ లో ఉన్నప్పుడు పొందే గౌరవ మర్యాదలన్నీ ఆ కుర్చీ కారణంగానే, ఒక్కసారి రిటైర్ అయ్యాక సీనే మారిపోతుంది.

కొంతమందికి విసుగు జాస్తి. అలాంటివాడు కురుక్షేత్ర యుద్ధ భూమి దుర్యోధనుడిలో పరకాయ ప్రవేశం చేస్తే? ఇరుపక్కలా సైన్యాలు మొహరించి వుండగా శ్రీకృష్ణుడు నాన్ స్టాప్‌గా భగవద్గీత చెప్పేస్తుంటే ఇలా స్పందిస్తాడు : సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం దాకా కదా యుద్ధం చేయాలి. ఇలా రోజంతా యుద్ధరంగం నట్టనడుమ మంతనాలా, నకరాలు కాకపోతే.

కొంతమందికి చాంతాడంత పేరు వుంటుంది. వాళ్ళు నిజ జీవితంలో ఎలాంటి తలనొప్పులు ఎదుర్కొంటారో తన స్వీయ జీవితం చెప్పి నవ్విస్తారు. ఓ మాష్టారంటారూ : ఒరే నువ్వు పరీక్షలకు చదవక్కర్లేదురా. నీ పేరు మొత్తం రాస్తే 35 మార్కులు గ్యారంటీ.

కరోనా వల్ల అనుకోకుండా సంభవించిన లాభకర పరిస్థితులు రాయడానికి మొదలే : "కరోనా" ఎంత అందమైన పేరు! యే హాలీవుడ్ బ్యూటీకో పెట్టవలసిన పేరును ముదనష్టపు రోగానికి పెట్టడమా! అంటారు.

"ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటి వాయనం" లో సరదాపడి విజిటింగ్ కార్డులు వేయించుకున్నారు సోదరులు. తత్ ఫలితంగా వాళ్ళు పడ్డ కష్టాలు మనల్ని నవ్వుకునేలా చేస్తాయి.

ఫేస్‌బుక్ పుణ్యమాని మనకు లైకులు, లైకుల పిచ్చి గురించి తెలుసు. అయితే ఒకాయన యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని అందరినీ లైకులు "అడుక్కుంటాడు" అంటారు "అడుక్కు తింటున్నాడు" అన్న కథలో. ఆ నస భరించలేక అందరూ అతన్ని ఎలా బ్లాక్ చేసినదీ మిగతా కథ.



"రాత్రికి రంభ కావాలి" లో ఆ వాక్యం వస్తుంది. విన్నవాళ్ళు నాలాగే స్పందిస్తారు. నాకు రంభ అనే ఒక అప్సరస గురించి తెలుసు. అయితే రంభ అంటే అరటి పండు అన్న అర్థం కూడా వుందట. ఆ ఆఫీసులో జీతాలు పుచ్చుకునే పై అంతస్తు వారు "ఎంతగా దిగజారారో మీరు" అనీ, కింది అంతస్తు వారు వెళితే వారే "డబ్బులంటే చాలు పైపైకి ఎగేసుకుంటూ వస్తారు మీరు" అంటారు.

"నేను వచ్చేదాకా ఆగదా పాము?", "టికెట్ ముక్కల కుంభకోణం" వగైరా కథలలో కొన్ని ఊహించలేని సందర్భాలు నవ్విస్తూనే చెబుతారు.

ఇప్పుడు లోకం యమా సీరియస్ అయిపోయింది. జీవితం కూడా. ఇలాంటి పుస్తకాలు చదివితే మనసు కాస్త తేలిక పడుతుంది.

బోన్సాయ్ వంటి బోన్సెకి కళ

పెద్ద పెద్ద వృక్షాలను కుండీలలో చిన్నవిగా మార్చి పెంచే కళను బోన్సాయ్ అంటారని తెలుసు కదా! అలాగే తెల్లని ఇసుక, చిన్నచిన్న గులకరాళ్ళు ఉపయోగించి ప్రకృతి దృశ్యాలను సృష్టించే కళను 'బోన్సెకి' అంటారు. ఇది కూడా బోన్సాయ్‌లాగా జపాన్ దేశపు అతి పురాతన కళ. బోన్సెకి కళలో ఎక్కువగా పర్వతాలు, సముద్రతీరాలు, తోటలను వర్ణిస్తాయి. నల్లని ట్రేలను ఉపయోగించి వాటిపై చిత్రాలను చిత్రిస్తారు. దీని మూలాలు 7వ శతాబ్దం మధ్యలో ఉన్నట్టుగా తెలుస్తుంది. టోక్యోలోని అనేక ఉద్యానవనాలు బోన్సెకి పద్ధతిలో సుందరీకరించినట్లుగా తెలుస్తున్నది. 13వ శతాబ్దంలో 'కోకన్ షిరేన్' అనే బౌద్ధ సన్యాసి 'రైమ్ ప్రోస్ ఆన్ ఎ మినియేచర్ ల్యాండ్‌స్కేప్ గార్డెన్' అనే వ్యాసంలో 'బోన్సెకి'కి సంబంధించిన వివరాలు పొందుపరిచారు. దీనికి ఆదరణ లభించి పాఠశాలలు ఏర్పాటు చేసే స్థాయికి వెళ్ళినప్పటికీ ఆ తర్వాతి కాలంలో పాశ్చాత్య సంస్కృతికి ఎక్కువ ప్రాధాన్యమివ్వడంతో బోన్సెకి బాగా క్షీణించింది. పాఠశాలలను ఏర్పాటు చేసిన వారిలో 'హొసోకావా సన్సాయి' ప్రముఖులు. ఇటీవలి కాలంలో 'హొసోకావా' పద్ధతులు పునరుద్ధరించబడ్డాయి.

– కందేపి రాణీప్రసాద్





సముద్రంలో కొండలు, ఆకాశంలో చంద్రుడు



దీర్ఘచతురస్రాకారంగా కానీ కోడిగుడ్డు ఆకాకరంలో గానీ ఉన్న ట్రేలను తీసుకొని అలంకరించాలి అనుకున్నాం కదా! ట్రే అడుగు భాగం నలుపు రంగులో ఉంటే చిత్రం బాగుంటుంది. దీని కోసం రకరకాల ఆకారాల్లో రాళ్ళు కావాలి. అలంకరణలో వాడే రాళ్ళు మాత్రమే తెచ్చుకోనవసరం లేదు. గరుకు గరుకుగా, వంకర టింకరగా ఉన్న రాళ్ళు కూడా పనికొస్తాయి. అలాగే ఇసుక కూడా ఎలా ఉన్నా వాడుకోవచ్చు. అంటే మనం తయారుచేసే చిత్రాన్ని బట్టి ఉంటుంది. ఇప్పుడు నేను రెండు పెద్ద పెద్ద రాళ్ళను తీసుకున్నాను. ట్రేలో రెండు కొండల్లాగా లేదా దీలాండ్ లాగా అమర్చాను. ఆ కొండలకు ఆనుకుని కొద్దిగా భూభాగం ఉన్నట్టుగా రాళ్ళతో కూడిన ఇసుకను పోశాను. సహజంగా ఉన్నట్టుగా వచ్చేలా ఇసుకను చల్లాలి. ఆకాశంలో చంద్రుడు ఉన్నట్టుగా గుండ్రంగా తెల్లని ముగ్గు పొడిని వెయ్యాలి. ఆకాశంలో వెన్నెల పరుచుకున్నట్టుగా ముగ్గను అక్కడక్కడా చల్లాలి. అదే విధంగా నీళ్ళు ఉన్నట్టుగా దాని మీద నురగ కనిపిస్తున్నట్టుగా ముగ్గు పొడిని వెయ్యాలి. ఇప్పుడు చూడండి. సముద్రంలో కొండలు, ఆకాశంలో చంద్రుడు కనిపిస్తూ పెయింటింగ్ వలె అద్భుతంగా ఉన్నది.

ల్యాండ్ స్కేప్

ఈ ఆర్ట్‌లో కొన్ని రకాల



బ్రష్‌లు, నైఫ్‌లు, పక్షి ఈకలు ఉపయోగిస్తారు. ఆ సరంజామా అంతా మనం కొనుక్కోక పోయినా మన ఇంట్లో ఉండే వాటినే వాడుకోవచ్చు. బుగ్గలకు పింక్ షేడ్ వేసుకునే బ్రష్‌నూ, బ్రెడ్‌కు జామ్ రాసుకునే వెడల్పాటి కత్తినీ దీనిలో వాడుకుంటే నాకు అదే ఎఫెక్ట్ వచ్చింది. మా ఇంట్లో పావురాలు గూళ్ళు పెట్టుకుని కాపురముంటున్నాయి. కాబట్టి నాకు పక్షి ఈకలకు కొదవే లేదు. పావురం ఈకల్ని తీసుకుని ఇసుకను దారుల్లా చూపడానికి బాగుంటుంది. దీనిక్కూడా నలుపురంగు ట్రే'ను తీసుకోవాలి. జల్లెడ పట్టిన మెత్తని ఇసుకను తీసుకుంటే చిత్రం బాగా వస్తుంది. దీనికి కావాల్సిన వస్తువులు తక్కువే. కానీ ఊహలోనే ఎక్కువ పనితనం ఉంటుంది. కొండలు ఉన్నట్టుగా ఇసుకను కుప్పలుగా పోయాలి. అక్కడక్కడా మంచు కురిసినట్లుగా, కొద్దిగా చెట్ల మీద మంచు నిలిచినట్లుగా కనిపించేలా తీర్చిదిద్దాలి. ఇందులో వంపులు తిరిగిన రోడ్డులా కనిపించాలంటే ఇసుకను బ్రష్‌తో గానీ పక్షి ఈకతో గానీ మెల్లగా ఒంపులు తిప్పాలి. కార్లటైర్లు తిరిగినట్లుగా గుర్తులు కనిపిస్తాయి. రోడ్డు పక్కన చెట్లు దూరంగా కొండలు ల్యాండ్ స్కేప్ బాగుంటుంది.

రెండు కొండల మధ్య వంతెన

వంతెన కోసం పురికొస తాడున ఉపయోగిస్తే సరిపోతుంది. త్రికోణాకారంలో ఉన్న కొండను చూపెడు తున్నాం కాబట్టి మట్టి బెడ్డను కూడా వాడవచ్చు. ఎండిపోయిన ఎర్రమట్టి గడ్డను తీసుకోవాలి. ట్రేలో రెండు వైపులా రెండుకొండల తీరుగా నిలబెట్టాలి. ఈ కొండలు పూర్తి నలుపురంగులో ఉండకూడదు. ఎందుకంటే ఇది పగటి పూట దృశ్యం కాబట్టి. ఆకాశంలో సూర్యుని వెలుగులు ఉన్నట్లుగా చూపడానికి కాషాయరంగు ముగ్గును వాడుకోవచ్చు. ఈ కొండలు సముద్రంలో ఉన్నట్లుగా చూపడానికి కొద్దిగా నీలం రంగు ఇసుకను గానీ ముగ్గును గానీ వాడాలి. మామూలుగా నదుల మీద తాళ్ళ వంతెనను వేసినట్లుగా మనమిక్కడ కొండల మీద వంతెనను కడుతున్నాం. సూర్యుడున్నట్లుగా గుండ్రంగా తెలుపు రంగును దిద్దాలి. అయితే చంద్రుడికి పెట్టినంత తెల్లగా పెట్టుకూడదు. ఇప్పుడొక సుందర దృశ్యం ఆవిష్కృతమయింది.

పచ్చని ల్యాండ్ స్కేప్



దీన్ని చేయాలంటే ఆకుపచ్చ మొక్కల్ని తుంచి పెట్టాలి. నేల మీద గ్రీనరీ కావాలంటే వానకు వచ్చే నాచును తీసి పెట్టినా బాగుంటుంది. నేనిక్కడ ఆరు పలకలు కలిగిన చెక్క ట్రేను తీసుకున్నాను. ఇది ఎత్తు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇది చాలా సులభంగా చేయవచ్చు. ఈ చెక్క ట్రే నిండుగా మామూలు ఇసుకను నింపాలి. ఇల్లు కట్టుకునేటపుడు వాడే చెక్కతో ట్రేను తయారు చేయించాను. అందుకే ఆరు పలకలుగా చేయించాను. మామూలుగా నాలుగు పలకలు గానే ఉంటాయి కదా! ఇది స్పెషల్ వర్క్ దీంట్లో రాళ్ళు అక్కడక్కడా పెట్టాలి. అక్కడక్కడా ఎండిపోయిన మొద్దులున్నట్టుగా చిన్న కొమ్మల్ని పెట్టాలి. పచ్చని చెట్ల కోసం కొన్ని మొక్కల్ని పెట్టాలి. మనుష్యుల్ని జంతువుల్ని కూడా పెట్టవచ్చు.

ల్యాండ్ స్కేప్‌లో ఇల్లు

ఇది కూడా పచ్చని ల్యాండ్ స్కేపే కానీ దీనిలో ఒక చిన్న ఇల్లు, చెట్లు, కుక్కను పెట్టాము. కుక్క కున్న ఇల్లులా దీన్ని అలంకరించాము. ఇక్కడ పచ్చదనం కోసం ఇసుకకు రంగు కలిపాము. అంతేగానీ పచ్చదనం లేదు. కుక్క అన్నం తినే గిన్నెలు, ఎముకలు, రాళ్ళు కావాలి. రోడ్ల మీద కుక్క బొమ్మలు చాలా తక్కువ ధరలో అమ్ముతుంటారు. వాటిని తీసుకున్నాను. హైదరాబాద్ చౌరస్తాలో తల ఊపే కుక్క బొమ్మలు అమ్ముతారు. చెట్ల పొదల కోసం నాలుగు ఉల్లి కాడల్ని ఇసుకలో గుచ్చాను. అక్కడక్కడా ధర్మోకాల్ బాల్స్ పెట్టాను. చూడండి అలంకరణ ఎలా ఉందో!

మెలకువలు పాటించండి...



చాలా సంస్థలు అనుభవం ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తారు. కొత్త వారికి అంత త్వరగా ఉద్యోగాలు ఇవ్వరు. అలా కొంత మంది ఏ సంస్థకు దరఖాస్తు చేసుకున్నా.. అనుభవం లేదంటూ తిరస్కరణకు గురవుతుంటారు. అలాంటి వారి లిస్టులో మీరూ ఉన్నారా..? అయితే ఇలాంటప్పుడు రెజ్యూమె రూపొందించడంలో మెలకువలు పాటించాలంటున్నారు నిపుణులు.

మిమ్మల్ని మీరు పరిచయం చేసుకొనే ఇంట్రడక్షన్ బలంగా ఉండాలి. పేరు, చిరునామా తర్వాత మీకున్న నైపుణ్యాల వివరాలను క్లుప్తంగా పొందుపరచాలి. దరఖాస్తు చేస్తున్న ఉద్యోగానికి సంబంధించి మీ నైపుణ్యాలెలా ఉపయోగపడతాయో కూడా అక్కడే వివరించడం మంచిది. అది మీ గురించి తక్కువ సమాచారంలోనే కూలంకషంగా తెలియజేసినట్లు అవుతుంది. ఇవన్నీ దరఖాస్తు పరిశీలించేవారికి మీపై సానుకూల అభిప్రాయం కలిగిస్తాయి.

- విద్యార్హత హైలైట్ చేయాలి. తాజాగా పూర్తి చేసిన విద్యార్హత ముందుండాలి. ఎక్కడ, ఏ కాలేజీ లేదా ఇన్‌స్టిట్యూట్, ఏ ఏడాదిలో పూర్తయింది వంటివన్నీ వరుసగా రావాలి. చదువుతోపాటు సాధించిన అవార్డులు, పురస్కారాలు, గౌరవాలు వంటివీ జోడించాలి. ప్రత్యేక కోర్సులాంటివి పూర్తిచేస్తే వాటికీ చోటివ్వాలి. దరఖాస్తు చేసుకున్న ఉద్యోగానికి సంబంధించిన సర్టిఫికేషన్స్ ఉంటే వాటినీ చేర్చాలి. ప్రాముఖ్యతనివ్వాలి.
- ఉద్యోగ అనుభవం లేకపోయినా, మీ నైపుణ్యాలేంటో అవతలివారికి తెలియజేయాలి. వాటి ఆధారంగా ఎంపికయ్యే అవకాశాలూ ఎక్కువే. కమ్యూనికేటర్‌గా మీకు మంచి పేరుండొచ్చు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లో నైపుణ్యం ఉండొచ్చు. ఈ వివరాలన్నీ మీకున్న నైపుణ్యాలుగా పొందుపరిచి చూడండి.
- ఎక్స్‌ట్రాకరిక్యులర్ ఆక్టివిటీస్‌లో పాల్గొన్న అనుభవం, ఏదైనా వలంటీర్ వర్క్, కమ్యూనిటీ సర్వీస్, లీడర్‌షిప్ రోల్స్, టీం వర్క్ అనుభవం వంటి వాటినీ తెలియజేయాలి. వీటిని మీకున్న అదనపు నైపుణ్యాలుగా పరిగణిస్తారు. ఒక్కోసారి మీకు ఉద్యోగాన్ని అందించే అర్హతలుగానూ మారొచ్చు. మీ రెజ్యూమె అవతలివారిని ఇంప్రెస్ చేయగలిగితే చాలు. ఇంటర్వ్యూకు పిలుపొస్తుంది. ఆ తర్వాత పాటించాల్సినవి అనుసరిస్తే ఉద్యోగార్హత సాధించినట్లే.

మనసుకు హత్తుకునేలా...

కొందరి ఇళ్లు చూడగానే ఇట్టే ఆకట్టుకునేలా ఉంటాయి. హంగులూ ఆర్భాటాలూ లేకపోయినా మనసుని హత్తుకుంటాయి. అలా మనమూ ఇంటిని మార్చుకోవచ్చు. కొన్ని మార్పులు చేయాలంతే... అవేంటో తెలుసుకుందాం...

- కొందరు ఇల్లు అందంగా కనిపించాలని రంగు రంగుల దీపాలు ఉపయోగిస్తారు. కానీ రంగు రంగుల దీపాలు ప్రశాంతతనీయవు. ఎబ్బెట్టుగానూ ఉంటాయి. సాధ్యమైనంత వరకూ సహజకాంతి ఇంట్లో ప్రసరించేలా చూసుకోవాలి. దానివల్ల గదిలో వెలుతురు పడి ఆకర్షణీయంగా ఉంటుంది. సూర్యకాంతిని ప్రతిబింబించే అద్దాలు, పాలిష్డ్ లోహాలు గదిలో ఉంచాలి.
- ఇల్లు చిన్నదైనా పెద్దదైనా మొక్కలు పెంచుకోవటానికి స్థలం కేటాయించాలి. ప్రస్తుతం బయోఫిలిక్ డిజైన్‌కు మంచి ఆదరణ ఉంది. ఇంట్లో బోన్సాయి, సక్యులెంట్లు, పొడవాటి మొక్కలు పెంచితే మనసుకు ఎంతో ఆహ్లాదాన్నిస్తాయి.
- ఇల్లంతా గృహోపకరణాలతో నింపేయాలన్నది పాత పద్ధతి. ఎంత తక్కువ వస్తువులు ఉంటే అంత అందమన్నది ఇప్పటి ఫ్యాషన్. మినిమలిజం అనేది విలాస వంతులకు ఒక స్టైల్‌లా కాక జీవన విధానంగా మారింది. ఎక్కువ వస్తువులు లేకుండా ఉంటే ఇళ్లంతా ప్రశాంతంగా ఉంటుంది.
- మన దేశంలో సహజ సిద్ధంగా తయారయ్యే వస్తువులకు కొదవే లేదు. చేనేత వస్తువులు, కళాఖండాలు ఇంట్లో ఉపయోగించాలి. అప్పుడే భవిష్యత్ తరాలకూ ఒక సందేశాన్ని అందించిన వారమవుతాం.
- చేతితో తయారు చేసే ఆభరణాలు, కళాఖండాలు, దుస్తులు, వంటి వాటిని ఎంచుకోవాలి. ఇలాంటివి ఇంట్లో ఉంటే ఆ కళే వేరు.



వ్యక్తిగత స్వేచ్ఛను బలిపెట్టొద్దు

(మొదటిపేజీ తరువాయి)

బివి నాగరత్న ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సెక్షన్ 167 సీఆర్‌పీసీ కింద నిర్దేశించిన 60/90 రోజుల రిమాండ్ వ్యవధిని మేజిస్ట్రేట్ రిమాండ్‌కు పంపించిన తేదీ నుంచి లెక్కించాలని ధర్మాసనం పేర్కొంది. "న్యాయ సంస్థల ఆదేశం లేకుండా ఎవరూ జైలు శిక్ష అనుభవించకూడదు. అయితే, నేరాలను నిరోధించడం, శాంతిభద్రతల పరిరక్షణకు రాష్ట్రం బాధ్యత వహిస్తుంది, వ్యక్తిగత స్వేచ్ఛను బలిపెట్టకూడదు" అని ధర్మాసనం పేర్కొంది. నిర్దేత 60/90 రోజుల వ్యవధిలో చార్జిషీటు లేదా రిమాండ్ కోసం అనుబంధ అభ్యర్థనను దాఖలు చేయడంలో రాష్ట్రం విఫలమైతే, వ్యక్తి హక్కులు, ఆ హక్కులపై పరిమితి మధ్య సమతుల్యతను పాటించాలని, దీర్ఘకాలం నిర్బంధించకుండా నిరోధించాలని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. 'అధికారులు నిందితులను నిర్బంధించడానికి, దర్యాప్తును సులభతరం చేయడానికి చట్టం అనుమతిస్తుంది. సుదీర్ఘమైన జైలు శిక్షను నిరుత్సాహపరచడం కోర్టు బాధ్యత. డిఫాల్ట్ బెయిల్ హక్కు తదుపరి చార్జిషీటు దాఖలు చేయడం ద్వారా ఆపివేయబడదు. డిఫాల్ట్ బెయిల్ పొందే హక్కు కొనసాగుతోంది" అని ధర్మాసనం పేర్కొంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ) డైరెక్టరేట్ విచారిస్తున్న యెస్ బ్యాంక్ మనీలాండరింగ్ కేసులో డిహెచ్‌ఎఫ్ఎల్ మాజీ ప్రమోటర్లు కపిల్ వధావన్, ధీరజ్ వధావన్‌లకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారిస్తున్నప్పుడు న్యాయపరమైన ప్రశ్న తలెత్తడంతో, సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై స్పష్టతనిచ్చింది.

డిగ్రీ ఉన్నోళ్లు దేశంలో నిరుద్యోగులు

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగం ఉంది...' అంటూ మోడీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. దేశంలో నిరుద్యోగ రేటు 7.8 శాతంగా ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు. మోస పూరిత హామీతో దేశ యువతను బీజేపీ ప్రభుత్వం దగా చేసిందని విమర్శించారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 10 లక్షల ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారంటూ ప్రశ్నించారు.

అధికారికంగా దొడ్డి కొమురయ్య జయంతి,వర్ధంతి

(మొదటిపేజీ తరువాయి)

అధికారికంగా జరపాలని నిర్ణయించింది. ఈమేరకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

కుట్రలు ఆపండి..

(మొదటిపేజీ తరువాయి)



రీతిన ప్రయివేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను నష్టాల పాల్జేసి... వాటిని సాకుగా చూపించి లక్షల కోట్ల విలువైన ఆస్తులను అప్పనంగా ప్రయివేట్, కార్పొరేట్ మిత్రులకు అప్పజెప్పేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన ప్రత్యేక ఐరన్ వోర్ గనులను కేటాయించకుండా పథకం ప్రకారం నష్టాల్లోకి నెట్టేందుకు కుట్ర చేస్తోందన్నారు. నష్టాలను సాకుగా చూపించి తన కార్పొరేట్ కంపెనీల మిత్రులకు 12.5 లక్షల కోట్ల రూపాయలను రద్దు చేసిన ప్రధాని మోడీకి.. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై కనికరం ఎందుకు లేదని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో వంద శాతం ఉత్పత్తి జరిగితే కంపెనీ లాభాల బాట పడుతుందని స్పష్టంచేశారు. వర్కింగ్ కాపిటల్ పేరుతో వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేట్ కంపెనీలతో కలిపే ప్రయత్నాన్ని పూర్తిగా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు లక్ష కోట్ల రూపాయలతో తన విస్తరణ ప్రణాళికలను ప్రకటించిన స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్)తో వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కలపవచ్చని సూచించారు. సెయిల్ సంస్థ ఈ దిశగా ముందుకొస్తే తెలంగాణ ప్రభుత్వం ఎన్నాళ్లుగానో డిమాండ్ చేస్తున్న బయ్యారం స్టీల్ ప్లాంట్‌తో పాటు కడపలోనూ మరో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఈకో సిస్టం ఏర్పడుతుందన్నారు. పైగా దేశ మౌళిక రంగానికి అవసరమైన స్టీల్ సరఫరా భద్రత ప్రయివేట్ కంపెనీల దాయాదాక్షిణ్యాల మీద ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. దాదాపు లక్షన్నర కోట్ల రూపాయల ఆస్తులు కలిగిన వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు రూ.25వేల కోట్ల వరకు మాత్రమే రుణాలు తీసుకునే అవకాశం కల్పించిన కేంద్రం... ప్రయివేట్ కంపెనీలకు మాత్రం దాదాపు 70 నుంచి 80 వేల కోట్ల రూపాయల వరకు రుణాలను పొందగలిగే సౌకర్యాన్ని కల్పించిందన్నారు. ప్రయివేట్ కంపెనీలతో సమానంగా విశాఖ స్టీల్ కంపెనీకి రుణ సౌకర్యాన్ని కల్పించే దిశగా చొరవ చూపాలని కోరారు. తక్షణం వైజాగ్ స్టీల్ ప్లాంట్ కి రూ.5వేల కోట్లను కేటాయించాలని సూచించారు. గతంలో ప్రధాన మంత్రులుగా పనిచేసిన పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజ్‌పాయి హయాంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ కి నేరుగా నిధులు కేటాయించారని గుర్తుచేశారు. దేశంలో చేపట్టిన మౌలిక వసతుల ప్రాజెక్టులకు వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుంచి నేరుగా స్టీల్‌ని కొనుగోలు చేయాలని సూచించారు. ప్రపంచ కుబేరుడి జాబితాలో స్థానం పడిపోయిన తమ మిత్రుని కంపెనీకి మేలు చేసేందుకు వీలుగా కేంద్రం వ్యవహరిస్తోందని ఆరోపించారు. మోడీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారనీ..లాభాలను కార్పొరేట్లకు అందిస్తూ, నష్టాలను జాతీయం చేస్తున్నారని విమర్శించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగాల భవిష్యత్తును కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో వారితో కలిసి పని చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. ఇందుకోసం కలిసి వచ్చే వారందరితో కలిసి ప్రజలను మరింత చైతన్యవంతం చేస్తామన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తెలుగు ప్రజల హక్కు.. దాన్ని కాపాడుకోవడం కోసం తెలుగువారందరు కలిసి రావాలని కేటీఆర్ ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు స్టీల్ ప్లాంట్ కార్మికులు, కార్మిక సంఘాలను కలిసి సంఘీభావం తెలియజేయాలని భారత రాష్ట్ర సమితి శాఖ ఏపీ అధ్యక్షులు తోట చంద్రశేఖర్‌కు ఆయన సూచించారు.

విశాఖ గురించి మనం ఇప్పుడు మాట్లాడకపోతే.. మోడీ ప్రభుత్వం ఆ తర్వాత సింగరేణి కాలరీస్ విషయంలోనూ ఇదే ధోరణితో వ్యవహరించే అవకాశం ఉందంటూ ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఇది గుర్తుంచుకోండి.. అంటూ జర్మనీలో నాజీల దురాగతాలను తీవ్రంగా నిరసిస్తూ జర్మన్ క్రైస్తవ మతబోధకుడు మార్టిన్ నీమొల్లర్ చెప్పిన మాటలను ఈ సందర్భంగా తన ట్వీట్‌కు జతచేశారు."మొదట వాళ్లు కమ్యూనిస్టుల కోసం వచ్చారు.. నేను మాట్లాడలేదు.. ఎందుకంటే నేను కమ్యూనిస్టుని కాదు. ఆ తర్వాత వాళ్లు సోషలిస్టుల కోసం వస్తే నేను మాట్లాడలేదు.. ఎందుకంటే నేను సోషలిస్టుని కాదు.. తర్వాత వాళ్లు కార్మిక సంఘం నేతల కోసం వస్తే.. నేను మాట్లాడలేదు.. ఎందుకంటే నేను ట్రేడ్ యూనియనిస్టుని కాదు. ఆ తర్వాత వాళ్లు యూదుల కోసం వచ్చినా.. నేను మాట్లాడలేదు. ఎందుకంటే నేను యూదుడిని కాదు. చివరకు వాళ్లు నా కోసం వచ్చారు. అప్పుడు నా తరవున నిలబడి మాట్లాడటానికి ఎవ్వరూలేరు' అంటూ కేటీఆర్ ముగించారు.

ఆర్ఎల్‌వీ ఎల్ఈఎక్స్ ప్రయోగం సక్సెస్

బెంగళూరు : పునర్వినియోగ లాంచ్ వెహికల్ ల్యాండింగ్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించినట్టు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రకటించింది. కర్నాటక చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్)లో ఆదివారం పునర్వినియోగ లాంచ్ వెహికల్ అటానమస్ ల్యాండింగ్ మిషన్ (ఆర్ఎల్‌వీ ఎల్ఈఎక్స్)ని చేపట్టింది. డీఆర్‌డీఓ, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌తో కలిసి సంయుక్తంగా ఈ పరీక్ష చేపట్టినట్టు ఇస్రో తెలిపింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్), సెంటర్ ఫర్ మిలిటరీ ఎయిర్‌వర్తినెస్ అండ్ సర్టిఫికేషన్ (సీఈఎంఐఎల్‌ఏసీ), ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఏడీఈ) ఏరియల్ డెలివరీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఏడీఆర్‌డీఈ) వంటి సంస్థలు ఈ పరీక్షకు సహకరించినట్టు పేర్కొంది.

ప్రపంచంలోనే తొలిసారి రెక్కలున్న లాంచ్ వెహికల్‌ను హెలికాప్టర్ ద్వారా 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లినట్టు పేర్కొంది. అనంతరం ఆకాశం నుంచి సురక్షితంగా రన్‌వేపై ల్యాండింగ్ చేసినట్టు వెల్లడించింది. ఆదివారం ఉదయం 7:10 గంటలకు భారత వైమానిక దళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా తిరిగి వినియోగించే లాంచ్ వెహికల్ (ఆర్ఎల్‌వీ) 4.5 కిలోమీటర్ల ఎత్తుకు ఎగిరినట్టు ఇస్రో తెలిపింది. అనంతరం ఇంటిగ్రేటెడ్ నావిగేషన్, గైడెన్స్, కంట్రోల్ సిస్టమ్‌ను ఉపయోగించి దానికదే రన్‌వేపై ల్యాండ్ అయినట్లు చెప్పింది. చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్)లో ఆదివారం ఉదయం 7:40 గంటలకు ఆటోమేటిక్ ల్యాండింగ్‌ను అది పూర్తి చేసినట్టు వెల్లడించింది. మానవరహిత రీయూజబుల్ లాంచ్ వెహికల్ (ఆర్ఎల్‌వీ) అంతరిక్షం నుంచి చాలా వేగంగా, కచ్చితత్వంతో వచ్చి భూమిపై ల్యాండ్ అయ్యిందని ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగానికి సంబంధించిన వీడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది.

పరువు నష్టం కేసుపై అప్పీల్‌కు రాహుల్



ఢిల్లీ : పరువు నష్టం కేసులో తనపై విధించిన రెండేండ్ల జైలు శిక్షను సవాల్ చేస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ.. సోమవారం సూరత్ సెషన్స్ కోర్టులో అప్పీల్ చేయబోతున్నారు. 2019 నాటి పరువు నష్టం కేసులో రాహుల్‌గాంధీకి సూరత్ కోర్టు రెండేండ్ల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పు వల్ల రాహుల్ తన లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయారు. దీనిపై ఆయన పైకోర్టు అయిన సూరత్ సెషన్స్ కోర్టులో అప్పీల్ చేయబోతున్నారని సమాచారం. ఈ కేసులో పై కోర్టులో అప్పీల్ చేసుకునేందుకు 30 రోజుల గడువు ఇచ్చారు. సూరత్ కోర్టు తీర్పు వెలువడ్డ మరుసటి రోజే లోక్‌సభ సెక్రెటేరియట్ ఓ నోటిఫికేషన్‌లో రాహుల్ లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు వేస్తున్నట్టుగా పేర్కొంది. అనర్హత వేటు కోర్టు తీర్పు వెలువడిన రోజు నుంచే అమల్లోకి వచ్చినట్టు ఆ నోటిఫికేషన్‌లో తెలిపింది. ఇక, 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి విజయం సాధించారు. కింది కోర్టు తీర్పును కొట్టివేస్తే రాహుల్ గాంధీకి తిరిగి లోక్‌సభ సభ్యత్వం దక్కుతుంది. కానీ, ఆయనను దోషిగా తేల్చిన తీర్పును సమర్థిస్తే రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహించిన కేరళలోని వాయనాడ్ నియోజకవర్గానికి తిరిగి ఎన్నికలు జరపాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంటుంది. అప్పుడు రాహుల్ ఎనిమిదేండ్లపాటు ఎన్నికల్లో పాల్గొనే అవకాశాన్ని కోల్పోతారు.ఇదే వ్యాఖ్యలకు సంబంధించి బీహార్ బీజేపీ నేత సుశీల్ కుమార్ మోడీ దాఖలు చేసిన మరో పరువు నష్టం కేసును కూడా గాంధీ ఎదుర్కొంటున్నారు. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 12న తమ ముందు హాజరుకావాలని పాట్నా కోర్టు రాహుల్ గాంధీని ఆదేశించింది.

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై 14నుంచి యాత్ర

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ ప్రభుత్వం దేశంలో అప్రకటిత ఎమర్జన్సీని కొనసాగిస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో ఆ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డి, పశ్య పద్మ, బి.హేమంతరావు, బాలనర్సింహా, కలవేని శంకర్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 14 నుంచి మే 14 వరకు దేశ వ్యాప్తంగా 'బీజేపీ కో హఠావో, దేశ్ కో బచావో' అనే నినాదంతో రాష్ట్రంలో యాత్ర నిర్వహిస్తామని చెప్పారు. 'ఇంటింటికీ సిపిఐ' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వాల్ పోస్టర్‌ను కూనంనేని ఆవిష్కరించారు. బీజేపీని గద్దె దించాలనే లక్ష్యంతో తమ యాత్ర కొనసాగుతుందనీ, అదే సమయం లో బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పులను కూడా ఎండగడుతామని స్పష్టం చేశారు. దేశంలో 75ఏండ్లలో ఎన్నడూ లేని విధంగా నిర్బంధాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నదని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని హననం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే దేశం, ఒకే ప్రజ అని చెప్పుకునే ఆ పార్టీ నాయకులు.. తమ అవసరాల కోసం ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి మతం పేరుతో ప్రజలను విడదీసేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. బ్యాంకులకు డబ్బు ఎగ్గొట్టిన విజయ్ మాల్యా లలిత్ మోడీ, నీరవ్ మోడీ లాంటి 28 మందితో పాటు ఆదాని లాంటి అక్రమ కార్పొరేట్ వ్యక్తుల సంపదను ప్రభుత్వం జప్తు చేయాలని డిమాండ్ చేశారు. దేశమంతటా బీజేపీ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని ఆయన చెప్పారు. మోడీ అవినీతి, అదానీ, అంబానీలతో ఆయనకున్న అనుబంధం, క్విడ్ ప్రోకో అంశాలపై 2024లో కొత్తగా ఏర్పడే ప్రభుత్వ విచారణలో బహిర్గతమవుతాయని చెప్పారు. అప్పుడాయన జైలుకు పోకతప్పదని హెచ్చరించారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తే ఆ ఉచ్చు ప్రధాని మోడీ మెడకే చుట్టుకుంటుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను ప్రధాని గౌరవించేవారైతే బీజేపీ నేతలు ఇష్టానుసారంగా చేస్తున్న వ్యాఖ్యలను ఎందుకు నియంత్రించలేదని ప్రశ్నించారు. కానీ ఆయనే ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మకు సంబంధించిన అంశంపై ఒక పార్లమెంటు సభ్యుడు వ్యాఖ్యానిస్తే ఆయనపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదని గుర్తుచేశారు. రాహుల్ గాంధీపేరులో గాంధీ ఎందుకు ఉండాలంటూ బీజేపీ నేతలు, ఎంపీలు వ్యక్తిగత దూషణలు చేస్తున్నారనీ, ఇలాంటి దూషణలతో దేశ ప్రతిష్ట ఒక పక్క అంతర్జాతీయంగా మంటగలుస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీరామనవమి రోజున బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ గాడ్సే బొమ్మను, మరో పక్క శ్రీరాముని బొమ్మను పెట్టుకుని ఊరేగింపు తీస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేసేది లేదా? అని ప్రశ్నించారు. విభజన హామీలను అమలు చేయని బీజేపీకి తెలంగాణలో ఓట్లు అడిగే హక్కులేదన్నారు. సీబీఐని వ్యతిరేకిస్తూనే పేపర్ లీకేజీ కేసును సీబీఐకి అప్పగించాలని కాంగ్రెస్ కోరడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కేసును సిట్టింగ్ జడ్జీతో విచారించాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహం నుంచి యాత్ర ప్రారంభం

ఈ నెల 14న చేపట్టబోయే 'ఇంటింటికీ సిపిఐ' ప్రారంభ సభకు సంబంధించి తొలుత లిబర్టీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుంచి యాత్రను ప్రారంభించి, ఇందిరాపార్క్ వద్ద సభను నిర్వహిస్తామన్నారు. ఈ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్‌పాషా, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. మే 14న కొత్తగూడెంలో ముగింపు సభను నిర్వహస్తామన్నారు. ఈ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి కె.రాజన్ పాల్గొంటారని తెలిపారు.

తొమ్మిదిన సీపీఐ,సీపీఐ(ఎం) సంయుక్త సమావేశం

ఈనెల 9న హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సీపీఐ, సీపీఐ(ఎం) సంయుక్త సమావేశం నిర్వహించనున్నట్టు కూనంనేని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సమావేశానికి ఇరు పార్టీల ప్రధాన కార్యదర్శులు సీతారాం ఏచూరి, డి. రాజా, సీపీఐ(ఎం) పొలిట్ సభ్యులు బి.వి.రాఘవులు, సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ హజరవుతారని తెలిపారు. రెండు పార్టీలకు చెందిన ముఖ్యులు, మండల నాయకులు సుమారు పది వేల మంది హాజరవుతారని తెలిపారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల మూలంగా పేదలపై తీవ్రమైన భారాలు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

'రజకుల ఆత్మీయ సమ్మేళనం'లో ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ-నాగోల్

హైదరా బాద్‌లోని నాగోల్‌లో ఆదివారం రజక సంఘం అధ్వర్యంలో నిర్వహించిన రజకుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్ర మానికి ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ విభాగం అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడుగా ఎన్నికయిన బ్రమ్మయ్యను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశం, మరియు రజక సంఘం కార్యవర్గ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తే రాణింపు

చైర్మెన్ ఎం.వెంకటనారాయణ

నవతెలంగాణ- సరూర్‌నగర్

ప్రాథమిక స్థాయిలోని విద్యార్థులను బలమైన పునాదులు వేసే బాధ్యత ఉపాధ్యాయులదని, వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా రాణిస్తారని గౌతమ్ వరల్డ్ పాఠశాల చైర్మెన్ ఎం.వెంకటనారాయణ అన్నారు. సరూర్‌నగర్‌లోని గౌతమ్ వరల్డ్ పాఠశాల 4వ ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మెన్ ఎం.వెంకట



నారాయణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెక్రెటరీ కరస్పాండెంట్, డైరెక్టర్స్ శ్రీకాంత్, భరత్, ప్రిన్సిపల్స్ ప్రత్యూష, కవిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అదానీకి సేల్స్ మ్యాన్‌గా మోడీ : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నవతెలంగాణ-హయత్‌నగర్

అదానీకి సేల్స్ మ్యాన్‌గా మోడీ మారారని ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఈ రెడ్డి గార్డెన్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, కాలనీవాసుల సంక్షేమ సంఘాలతో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బ్యాంకుల్లో అప్పులు చేసి విదేశాలకు పారిపోయిన వారి నల్ల ధనం వెలికి తెస్తామని, మన దేశంలో అప్పులు చేసి విదేశాలకు 22మంది పారిపోయిన వారు ఉండగా అందులో 21మంది గుజరాతీయులేనని గుర్తు చేశారు. మన దేశంలో కొన్ని వేల కేసులు కోర్టులో పెండింగులో ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ విషయంలో మాత్రం వెంటనే తీర్పు రావడం, శిక్ష అమలు చేయడం, అనర్హత వేటు వేయడం, ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయించడం అంత త్వరగా ఎలా సాధ్యం అని ధ్వజమెత్తారు. అధికారం కోసం బీజేపీ ద్వంద్వ నీతి ప్రదర్శిస్తుందని మండి పడ్డారు. ఆయన వెంట ఎమ్మెల్సీ బొగ్గారపు దాయనంద్ గుప్తా, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, మహిళ



అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షుడు టంగుటూరి నాగరాజు, జగదీష్ పాల్గొన్నారు.

కార్పొరేటర్ కొప్పులపై పరోక్ష విమర్శలు చేసిన ఎమ్మెల్యే

బీఆర్ఎస్ నేతలు ప్రజలతో మమేకం అయి వారి కోసం పనిచేస్తున్నారని, కానీ స్థానిక కార్పొరేటర్ బహుళ అంతస్తుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారని, మేము నిరంతరం ముఖ్యమంత్రి, అధికారులతో సమావేశం అయి పనులు చేస్తుంటే, దానికి మరుసటి రోజు అధికారుల వద్దకు వెళ్లి ఒక దరఖాస్తు ఇచ్చి ఫోటోలకు పోజులు ఇస్తూ మేము చేశాము అని సోషల్ మీడియాలో పెట్టుకోవడం బీజేపీ దొంగలకు సాధ్యం అని ఆరోపించారు. ప్రతి ఒక్కరూ పుట్టుక తోనే శ్రీరామనవమి వేడుకలు జరుపుకున్నామని, ఇప్పుడు బీజేపీ నేతలు చెబితేనే హిందూయిజం తెలుస్తుందా అని అన్నారు. తెలంగాణలో ఉన్న కేంద్ర మంత్రి, బీజేపీ అధ్యక్షుడు ఒక్క ప్రాజెక్టును తెలంగాణకు తీసుకురాలేదని, ఒక్క రూపాయి నిధులు విడుదల చేయించలేదని, అటువంటి వారికి తెలంగాణ ప్రజలపై ముడి చమురు ధరలు పెంచే హక్కు లేదని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

- **జల్‌పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి**

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై అనేక మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని జల్‌పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ శ్రీరామ కాలనీకి చెందిన వివిధ పార్టీల యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపటి పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీకి చెందిన 40 మంది యువకులు జల్ పల్లి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని దేశ భవిష్యత్తు, యువకులందరిపైనే ఆధారపడి ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడాలని పనిచేసే ప్రతి కార్యకర్తలందరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



స్థానిక కౌన్సిలర్లు కే.లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, యువ నాయకులు యంజాల అర్జున్, బీసీ సెల్ మున్సిపల్ అధ్యక్షులు ఉస్కెమూరి నిరంజన్ నేత, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నం రాజేష్, 16వ వార్డు అధ్యక్షులు పోలేమోనీ నాగేష్ ముదిరాజ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సూరెడ్డి సత్తిరెడ్డి, కొంగర సుభాష్, గుండు నర్సింగ్, రాజు, మున్సిపల్ మహిళా ఉపాధ్యక్షురాలు కర్నాటి పద్మ, మహిళా నాయకురాలు జి.లక్ష్మి, మాజీ వార్డ్ మెంబర్ కరణమ్మ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చిన్నారికి వినికిడి మిషన్ అందజేత

మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ చెందిన వెంకటేష్‌గౌడ్ కుమార్తె కుమారి వైష్ణవికి వినికిడి లోపం కారణంగా ఆర్థిక స్తోమత లేక స్థానిక కౌన్సిలర్ పల్లపు శంకర్‌ని సంప్రదించగా కౌన్సిలర్ ఈ విషయాన్ని మంత్రి సబితా ఇంద్రారెడ్డికి చెప్పి అభ్యర్థించడం జరిగిందన్నారు. ఆదివారం మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సొంత నిధులతో వినికిడి మిషన్ తెప్పించి క్యాంపు కార్యాలయంలో చిన్నారి వైష్ణవికి అందజేశారు. తన కుమార్తెకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్వయంగా వినికిడి



మిషన్ అందజేసినందుకు వైష్ణవి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తపరుస్తూ స్థానిక కౌన్సిలర్ శంకర్‌తో కలిసి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్‌లోని సర్వే నెంబర్ 58 సుధీర్‌రెడ్డినగర్‌లో గృహ నిర్మాణాలు చేసుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 58జీవో కింద క్రమబద్ధీకరిస్తూ కొంతమంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. దీంతో ఇళ్ళ పట్టాలను అందుకున్న లబ్ధిదా రులు ఆదివారం సుధీర్‌రెడ్డి నగర్ కాలనీలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పురపా లక శాఖ మంత్రి కేటీఆర్,



ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూసిన తమ సమస్య నెరవేరడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మిగిలిపోయిన వారికి కూడా త్వరలో తమకు దగ్గర నుంచి పట్టాలు పంపిణీ చేయాలని కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరారు. తమ పట్టాల కోసం అహర్నిశలు కృషి చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత, నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ డివిజనల్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోలు డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, బీ.ఆర్.ఎస్ మాజీ అధ్యక్షులు సతీష్ యాదవ్, శ్యామసుందర్ రెడ్డి, డీఎస్ఆర్ నగర్ అధ్యక్షుడు శ్రీనివాసులు, కాలనీవాసులు శ్రీకాంత్‌రెడ్డి, కిరణ్, కృష్ణయాదవ్, ఎల్లన్నలతో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

పిల్లిగుడిసెవాసులకు ఇండ్ల పట్టాల పంపిణీ

నవతెలంగాణ-సంతోష్‌నగర్

జీఓ నంబర్ 58 కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన డివిజన్ పరిధిలోని గడ్డిఅన్నారం పిల్లిగుడిసె వాసులకు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల పట్టాలు అందజేశారు. పాతబస్తీ పంజషా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గుడిసెవా సులకు సైదాబాద్ తాసీల్దార్ వేణుగోపాల్‌తో కలిసి ఆయన పట్టాలను అందజేసి మాట్లాడారు. చాలా కాలంగా స్థానికంగా గుడిసెలు వేసుకుని, ఇండ్లు నిర్మించుకున్న పేదలను గుర్తించి అర్హులైనవారికి ప్రభుత్వం పట్టాలను అందజేస్తున్నదని తెలిపారు. ఆరేండ్ల క్రితం 58 జీఓకు కింద దరఖాస్తు చేసుకోవడంతో అర్హులైన వారికి పట్టాలిచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు దళిత బంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్,



డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పంపిణీ వంటి అనేక సంక్షేమ పథ కాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ వేణుగోపాల్, డిప్యూటీ తాసీల్దార్ రాజు, ఎంఐఎం నాయకులు, లబ్ధిదారులు స్థానికులు నాయకులు కార్పొరేటర్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలి

చల్లా నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



ప్రజా వ్యతిరేక విధానాలు అవలం బిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని తిరుమల గార్డెన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబావి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి బంగారు బాబు,జంగారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పేరు మార్చి అమలు చేస్తున్నారని తెలిపారు.

పార్టీకి ప్రజలు, కార్యకర్తలేనన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలను కాపాడు కుంటూ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండ కట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే బడుగు బహీనవర్గాల, మైనార్టీలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మనోహర్, రాళ్లగూడెం సంతోషి శ్రీనివాస్‌రెడ్డి, పి.సుదర్శన్ రెడ్డి, బాలు నాయక్, సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బాల్ లింగని జంగయ్య, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి,వెంకట్‌రెడ్డి, ధన్ రాజ్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, ఐలమ్మ శుభాన్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న వివిధ డివిజన్ల చెందిన కాంగ్రెస్ పార్టీముఖ్య కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

'నడక ఆరోగ్యానికి ఎంతో మేలు'

ప్రతి ఒక్కరు నడకను అలవాటు చేసుకోవాలి



నవతెలంగాణ - సరూర్‌నగర్

నడక ఆరోగ్యానికి ఎంతో మేలు అని, ప్రతి ఒక్కరూ నడకన అలవాటు చేసుకోవాలని వాకర్స్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ జిల్లా గవర్నర్ టి.చక్రపాణి అన్నారు. చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో గ్రేటర్ హైదరాబాద్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు జగిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని15క్లబ్‌ల జాయింట్ ఇన్స్టలేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 పైగా వివిధ ప్రాంతాలకు చెందిన వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిల్‌సుఖ్ నగర్ వాకర్స్ క్లబ్‌లో క్రియాశీలకంగా పనిచేస్తున్న జగిని శ్రీనివాస్ సిల్వర్ డోనర్‌గా 20వేల రూపాయలు ఆర్థికంగా అందజేశారని జిల్లా గవర్నర్ చక్రపాణి తెలిపారు. ఈ సందర్భంగా జగిని శ్రీనివాస్‌కు అవార్డ్‌ను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగిని శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై మరింత బాధ్యత పెట్టిన జిల్లా వాకర్స్ క్లబ్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ అభివృద్ధి కొరకు సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్ కృష్ణ కుమారి, రామనందం, నాగభూషణం, మాధవరావు, ప్రసాద్, మురళీకృష్ణ, శ్రీనివాస్ చారి, అమరేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం : ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

పార్టీ కార్యకర్తలే పార్టీకి బలం అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ డివిజన్లోని గణేష్ నగర్‌లో నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన ఎనిమిది సంవత్సరాలలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి ప్రతీ కాలనీలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలోను కనిపిస్తున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తీ ఆపలేదని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం అని, పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి,అరటికాయల భాస్కర్ ముదిరాజ్, లేతాకుల రఘుపతి రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, మస్కా సుధాకర్, గోరిగే ఐలేష్, జహంగీర్, సత్యపాల్ రెడ్డి, నోముల మైసయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్

ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ బన్నాల

నవతెలంగాణ-ఉప్పల్

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొ రేటర్ బన్నాల గీత అన్నారు. ఆదివారం చిల్కా నగర్ డివిజన్లోని రాఘవేంద్రనగర్ కాలనీలో ఓపెన్ జిమ్ పనులకు ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి స్థానిక కార్పొరేటర్ బాన్నాల గీతతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్‌లో గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరుగుతుందని అన్నారు. కార్పొరేటర్ గీతాప్రవీణ్ ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ ప్రణాళికాబద్ధంగా డివిజన్‌ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని, వారిని అభినంది స్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ నాగేందర్, వర్క్ ఇన్స్‌పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ నాయకులు



బద్దం భాస్కర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్‌రావు, పండ్ల కిషన్, బాణాల నారాయణరెడ్డి, అశోక్‌చారి, అబ్బో భాయ్, మహమూద్, చేర్యాల శ్రీనివాస్, రామానుజం, ఫోటో బాలు, ముద్దం శ్రీనివాస్, బాలేందర్, యాదగిరి, సుందర్, హమీద్, సకినాల ప్రసాద్, శైనాజ్, గరిక సుధాకర్, శ్యామ్ కాలనీ అధ్యక్షులు రోషి రెడ్డి, రామకృష్ణ, నర్సింగ్ రావు, ఫయాజ్, సిదేశ్వర్ మొదలగువారు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ఉప్పల శ్రీనివాసగుప్త

నవతెలంగాణ-నాగోల్

మండుతున్న ఎండలకు దాహంతో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్ మరియు ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ తెలంగాణ అధ్యక్షులు మరియు జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త నిర్వాహకులను అభినందిం చారు. ఆదివారం నగరంలోని ఆల్వాల్‌లో ఐవీఎఫ్ ఆల్వాల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్ర కేంద్ర ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన కొంత సమయం అక్కడే ఉంటూ చలివేంద్రానికి విచ్చేసిన వారికి మంచినీళ్లను, మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో రోజు రోజుకు ఎండల తీవ్రత పెరుగుతుందని, దీంతో ప్రజలు వేసవి తాపానికి గురవుతున్నారని అన్నారు. అనేక అవసరాల కోసం బయటికి వచ్చేవారు మండుతున్న ఎండలకు దాహార్తితో అల్లాడుతున్నారని, దీంతో జనసంచార ప్రాంతాలను గుర్తించి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం



ఎంతో ఉపయోగకరమైందని ఆయన పేర్కొన్నారు. చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడానికి స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు, ప్రయాణికులు బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ.వి.ఎఫ్ మహిళా విభాగం పొలిటికల్ చైర్‌పర్సన్ గీత గుప్తా, ఐవీఎఫ్ అల్వాల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి నరేష్ గుప్తాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ రింగ్ రోడ్డులో దళిత సింహగర్జన



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ రింగ్ రోడ్లో బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో 24 గంటల పాటు తలపెట్టిన దళిత సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి ఏసురి యాదగిరి, మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి సింగారం కార్తిక్ పిలుపునిచ్చారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దళిత బంధు పథకం బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే కాకుండా ప్రతి దళిత కుటుంబానికి అమలు చేయాలనే లక్ష్యంతో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ నేతృత్వంలో ఉప్పల్ రింగ్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద 24 గంటలపాటు తలపెట్టిన దళిత సింహగర్జన కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ బీజేపీ దళిత మోర్చా కన్వీనర్ తాళ్ళపాలి లింగం, మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ దళిత మోర్చా కార్యదర్శి శామీర్‌పేట్ చంద్రయ్య, ఉప్పల్ డివిజన్ బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు దువ్వల రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు మీసాల జంగయ్య, ఉప్పల్ డివిజన్ బీజేపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు జ్యోతి, చిలుకానగర్ డివిజన్ బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు దాసరి యాదగిరి, చిలుకానగర్ డివిజన్ బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు దప్పు దత్తసాయి, ఉప్పల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుండె పునేందర్, అరుంధతి యువజన సంఘం కార్యదర్శి మేకల కృష్ణ పాల్గొన్నారు.

'పది'లో విజయానికి 'పది' సూత్రాలు



సయ్యద్ ఖాసీం అలీ, ప్రిన్సిపల్
శ్రీచైతన్య విద్యాసంస్థలు
కర్మన్ ఘాట్ (8008575145)

నవతెలంగాణ-సంతోష్‌నగర్

తెలంగాణ వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులు బోర్డు పరీక్షలుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో వారిలోని భయాందోళ నలను తొలగించి విజయానికి చేరువగా నిబంధనలపై అవగాహన కల్పించడానికి 'పది' సూత్రాలు పాటింపజేద్దాం.

1. ప్రేరణ : ఎస్.ఎస్.సి. బోర్డ్ స్థాపించినప్పటి నుండి ఎన్నో సంవత్సరాలుగా కొన్ని లక్షల మంది ఈ పరీక్షల్లో విజయం సాధించారని గుర్తించండి. మీరే మొట్టమొదటిసారిగా హాజరు కావడంలేదని గమనించండి. మీ కంటే ముందు రాసిన వారి నుండి ప్రేరణ పొందండి.

2. నోటెన్షన్ : అంతకు ముందు వలెకాక ఇప్పుడు 6 పేపర్లకే పరీక్షల కుదించబడ్డాయని టెన్షన్ తీసుకోవద్దు. పేపర్ల సంఖ్య మీ ఫలితాలను ప్రభావితం చేయకుండా జాగ్రత్త వహించండి. ఎందుకంటే ఇప్పటికే మీరు మీ పూర్తి ప్రయత్నాన్ని చేశారని మరవద్దు.

3 మానసిక సంసిద్ధత : గత జూన్ మాసం నుండి ఇప్పటి వరకు మా స్థాయిలో మీరు అన్ని సబ్జెక్టులలో పట్టు సాధించారు. అన్ని రకాల పరీక్షలు, ప్రీఫైనల్స్ ఉన్నారని గుర్తించండి. ఇవే పరీక్షలు ఇప్పుడు.. మరోచోట రాయబోతున్నారంటే. ఏది ఏమైనా.. కూడా సిద్ధంగా తెలుసుకోండి.

4. ఆత్మ విశ్వాసం : మా ఉపాధ్యాయుల సహకారం, మీ తల్లిదండ్రుల ఆశీర్వాదం, మీ అవిశ్రాంత కృషి, మీ స్కూల్ పరీక్షల ఫలితాలు, మీపై మాకు నమ్మకం, మీ ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్ మా ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తున్నాయని గమనించండి.

5. ఆరోగ్య సంరక్షణ : మంచి పోషకాహారం, తగినంత నీరు తాగడం, నిద్రపోవడం, మంచి ఆలోచనలు, ఆత్మీయులతో ఉల్లా సంగా గడపడం, అనవసరమైన విషయాలను వదిలేయడం, సోషల్‌మీడియాను పూర్తిగా పక్కన పెట్టడం వంటి విషయాలు మీ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సంరక్షిస్తామని తెలుసుకోండి..

6. జాగ్రత్తలు : ఎగ్జామ్ సెంటరుకు గంట ముందు వెళ్ళడం, రోడ్డు ప్రమాదాల నుండి మనల్ని మనం కాపాడుకోవడం, కావల్సిన అన్ని స్టేషనరీ ఐటమ్స్, హాల్ టికెట్, వాటర్ బాటిల్, రైటింగ్ ప్యాడ్ వంటివి ముందు రోజు రాత్రే సిద్ధం చేసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించండి.

7. అభ్యాసం : తక్కువ సమయంలో ఎక్కువగా ప్రిపేర్ అవ్వడానికి మీరు రాసిన అన్ని రకాల ప్రీ-ఫైనల్స్ పరీక్షల జవాబు పత్రాలను, ఆబ్జెక్టివ్ ప్రశ్నలను, సోషల్ మ్యాప్ పాయింటింగ్, బయాలజీలో బొమ్మలు డ్రాయింగ్లు, గణిత, భౌతిక, రసాయన శాస్త్రాలలో నిర్వచనాలు, సూత్రాలు, ముఖ్యాంశాలు, లాంగ్వేజెస్ లో వ్యాకరణాంశాలు, ఛందస్సు, ఉదాహరణలు పునశ్చరణ చేసుకోండి.

8. మెళకువలు (టెక్నిక్స్) : మీ జవాబు పత్రాల ల్యాంహసం (ఇవాల్యుయేషన్) చేసే ఉపాధ్యాయులకు అర్థం అయ్యేవిధంగా చక్కని చేతిరాతతో రాయండి. ఎటువంటి కొట్టివేతలు లేకుండా చూసుకోండి. అన్ని ప్రశ్నలకు తప్పనిసరిగా సమాధానం సరియైన క్రమంలోనే రాయండి. మీకు జవాబులు దాని ప్రశ్నలకు కూడా ప్రయత్నం చేస్తూ, ప్రశ్నల సంఖ్యను వేయండి. ప్రతి జవాబు తర్వాత పెన్సిల్ తో గీత కొట్టింది. నీట్‌గా డ్రాయింగ్స్, బొమ్మలు వేసి, సరియైన భాగాలు గుర్తించండి.

9. నిబంధనలు పాటించండి :
ఎగ్జామ్ సెంటరుకు సరైన సమయానికి వెళ్ళడం, ఎవరి నుండి కూడా ఎటువంటి సహాయం ఆశించకపోవడం, ఎటువంటి కాపీయింగ్ చేయకపోవడం, అపరిచిత వ్యక్తులను నమ్మక పోవడం, ఓ.ఎం.ఆర్. షీట్‌పై అన్ని విషయాలను పూరించడం, టైమ్ మేనేజ్మెంట్‌ను పాటించడం, అడిషనల్ షీట్స్ ఇస్తే, వాటి సంఖ్యను ఖచ్చితంగా రాయడం, నియమాలను ఉల్లంఘించి 'డీబార్ కు గురికాకుండా అన్ని నిబంధనలు పాటించండి.

10 పాజిటివ్ థింకింగ్ : మనం అన్ని విషయాలలో మనపూర్తి ప్రయత్నం ఇప్పటికే చేశాం, కాబట్టి కొన్ని నిబంధనలు, సూచనలు, జాగ్రత్తలు, మెళకువలు పాటిస్తాం కాబట్టి, ఖచ్చితంగా మన ఉత్తీర్ణతకు 10.ఏ.కు, మంచి ఫలితాలకు ఆశావహం దృక్పథం అవశ్యం అని బలంగా నమ్మండి. ..ద్యార్థులూ! విజయీభవ.

నవతెలంగాణ
మల్కాజిగిరి
సోమవారం 03 ఏప్రిల్ 2023

నేడు దివ్యాంగుల బస్ పాస్ మేళా



నవతెలంగాణ-జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డ్వాక్రా భవన్ లో సోమవారం బస్ పాస్ మేళా నిర్వహించనున్నామని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో దివ్యాంగుల సౌకర్యం కోసం బస్ పాస్ మేళా సోమవారం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జవహర్ నగర్ లోని డ్వాక్రా భవన్ జరుగుతుందని వారు తెలిపారు. దివ్యాంగుల బస్సు పాస్ పొందుటకు గాను, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు కాపీ, ఐడీ కార్డ్ తీసుకొని సర్వీస్ ఛార్జ్ కోసం రూ. 50 రుసుముతో రావాలని వారు కోరారు. ఈ బస్సు పాస్ సంవత్సరం వరకు వర్తిస్తుందని తెలిపారు. బస్సు పాస్ మేళాను విజయవంతం చేయాలని అన్నారు.

కార్యవర్గ సభ్యులకు మాజీ మేయర్, కార్పొరేటర్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలో నూతనంగా ఎన్నికైన మోడీ సిల్వర్ ఓక్స్ కార్యవర్గ సభ్యులకు మాజీ మేయర్ రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని,ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోపి చెన్నం , ఉపాధ్యక్షుడు ఫణి కుమార్ ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి ప్రసాద్, ఇతర కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

తార్నాక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రారంభమెప్పుడు..?

- నిర్మాణం పూర్తయ్యి నెలలు కావస్తున్నా ప్రారంభం కాని బ్రిడ్జి
- నిత్యం రద్దీ, ట్రాఫిక్‌తో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు
- త్వరలోనే ప్రారంభిస్తాం : డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

తార్నాకలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. మూడేండ్ల క్రితం "ఫుట్ ఓవర్ బ్రిడ్జి" నిర్మాణం పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే కొందరు స్థాని కులు అక్కడ నిర్మాణం వద్దని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ఎట్టకేలకు ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు నత్తనడకన పూర్తి చేశారు. అయితే పనులు పూర్తి చేసి నెలలు కావస్తున్నా నేటి వరకు ప్రారంభించక పోవడంలో ఏంటని స్థానికులు, వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీ, ట్రాఫిక్‌తో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నా అధికారులు ఏమాత్రం పట్టింపు లేకుండా తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

తార్నాక - లాలాపేట్, మౌలాలి, ఈసీఐఎల్, మార్గంలో ప్రయాణించే ఉద్యోగులకు, స్కూళ్లకు వెళ్లే సమయాలలో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో ఇటీవలే కొందరు రోడ్డు క్రాస్ చేస్తున్న క్రమంలో రెండు మూడు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. రోడ్డు దాటేందుకు వీలు లేకుండా పూర్తిగా ఇటీవలే బారికేడ్‌లు ఏర్పాటు చేశారు. దాంతో రోడ్డు దాటాలంటే సుమారు అటు ఇటుగా అర కిలోమీటర్ నడవాల్సిందే. స్కూల్ బ్యాగులు మోయలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రారంభించలేకపోతున్నామని సంబంధిత అధికారులు తెలియజేశారు. అయితే ఎన్నికల కోడ్ ముగిసి ఇన్ని రోజులు కావస్తున్నా ఎందుకు బ్రిడ్జిని ఎందుకు ప్రారంభించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ఇబ్బందులను అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టిలో ఉంచుకొని తక్షణమే తార్నాక ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆఖరి నిమిషంలో పోస్ట్ ఫోన్

వాస్తవానికి ఈ ఫిబ్రవరి 2న ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రారంభించనున్నట్టు డిప్యూటీ స్పీకర్ కార్యలయం ప్రెస్‌ను ఆహ్వానించారు. బ్రిడ్జిని కూడా పూలమాలలు, బ్యానర్స్ తో అలంకరించారు. ఏం జరిగిందో తెలియదు కానీ చివరి నిమిషంలో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. నాటి నుంచి నేటి వరకు ప్రారంభోత్సవనికి నోచుకోలేదు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జిని త్వరలోనే ప్రారంభిస్తాం



తార్నాక ఫుట్ ఓవర్ బ్రిడ్జిని అధునాతన సౌకర్యాలతో నిర్మా ణం చేశాం. త్వరలోనే స్థానికులకు, బాటసారులకు అందు బాటులోకి తీసుకువస్తాం.

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

వారం రోజుల్లో ప్రారంభించపోతే మేమే ప్రారంభిస్తాం



తార్నాక ఫుట్ ఓవర్ బ్రిడ్జిని వారం రోజుల్లో ప్రారంభించకంటే తామే ప్రారంభిస్తాం అని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. నిర్మాణం పూర్తిచేసు కుని మూడు నెలలు కావస్తున్న వంతెన ప్రారంభించడానికి ప్రజా ప్రతినిధులకు తీరిక దొరకపోవడం ప్రజల పట్ల, వారి సమస్యల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతున్నదన్నారు.

- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్

ప్రజల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ బీఆర్ఎస్



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- బన్సీలాల్‌పేటలో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-బేగంపేట్

నిరంతరం పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడే పార్టీ బీఆర్ఎస్ అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బన్సీలాల్ పేటలోని మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకుముందుగా మంత్రికి పార్టీ నాయకులు, కార్యకర్తలు బన్సీలాల్ పేట కమాన్ నుంచి డప్పు చప్పుళ్ళు, బాణసంచా కాలుస్తూ ఫంక్షన్ హాల్ వరకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఫంక్షన్ హాల్ వద్ద పార్టీ పతాకాన్ని మంత్రి ఆవిష్కరించారు. డివిజన్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలను తెలిపేలా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను మంత్రి వీక్షించారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రోడ్లు, డ్రయినేజీ, వాటర్ లైన్‌ల వంటి అనేక అభివృద్ధి పనులు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. బన్సీలాల్ పేట లోని బండమైసమ్మ నగర్, సీసీ నగర్, పొట్టి శ్రీరాము లు నగర్ తదితర ప్రాంతాలలో అన్ని సౌకర్యాలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఉచితంగా అందజేసిన ఘనత కూడా సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. త్వరలోనే సొంత ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి కార్యక్రమం కింద రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్టు చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ప్రభుత్వ హాస్పిటల్స్ ను ఎంతో అభివద్ధి చేసినట్టు తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.

తెలంగాణా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుంటే బీజేపీ నేతలు అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజల ఓట్లతో ఎంపీగా గెలిచి కేంద్రమంత్రి అయిన కిషన్ రెడ్డి ప్రజలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 8 సంవత్సరాలలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేసిందో ప్రకటించాలని సవాల్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, కార్పొరేటర్‌లు హేమలత, కొలన్ లక్ష్మి, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, పద్మారావు నగర్, బీఆర్ఎస్ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సర్వ సభ్య సమావేశం ఆదివారం కాలనీలోని పార్క్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి కుషాయిగూడ ఎస్సై ఉపేందర్ యాదవ్ హాజరై సీసీ కెమెరాల ఉపయోగం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. నేర రహిత సమాజం కోసం ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

అనంతరం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసుకుంటున్న సీసీ కెమెరాలను పరిశీలించి తగు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ కాలనీల్లో సీసీ కెమెరాలు అమర్చుకుంటు న్నందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నిఘా వ్యవస్థను కాపాడటానికి పోలీసులు ఎంతో కృషి చేస్తున్నా రని చెప్పారు. నేరాలు రుజువైతే సరైన శిక్ష పడుతుందని హెచ్చరించారు., సైబర్ నేరాల పట్ల ప్రజలు పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరా లు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌ల లో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని డి దశరథ, ఎమ్ నరసింహ చారిల అధ్యక్షతన కాలనీవాసులు ఏకగ్రీవంగా గత కమిటీనే ఎన్నుకున్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఎన్నికలలో వరసగా రెండవసారి అధ్యక్షునిగా గూడూరు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వీఎస్‌వి సత్యానారాయణ (నాగు) లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ. కాలనీ అభివద్ధికి అన్ని విధాల సహకరిస్తున్న కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి లకు కతజ్ఞతలు తెలియజే శారు. ఉపాధ్యక్షులుగా మోహన్ సాంబయ్య, ఉపేందర్ చారి, సహాయ కార్యదర్శులుగా ఆనంద్, కృష్ణారెడ్డి, పాండు, కోశాధికారిగా ఓం ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా నరసింహ గౌడ్, నరసింహ రెడ్డి, సద్గురు చారి, ఎస్వీఎస్ కుమార్, రాఘవ రంజిత్, సలహాదారులుగా టీ దశరథ్, నరసింహ చారి లను గా ప్రకటించారు.

ఉచిత శిక్షణ..ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-కాప్రా

టెక్ మహీంద్రా, ఈసీఐఎల్‌లోని క్యాడర్ శిక్షణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కార్యక్రమంలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని అన్నారు. వార్డు కార్యాలయంలో 01-04-2023 నుంచి 05-04-2023 వరకు అప్లికేషన్లు ఇవ్వవచ్చని తెలిపారు. వివరాలకై టెక్ మహీంద్రా సంస్థ మేనేజర్ నాగరాజును 9100056583, 8885512037 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో గల మంగాపురం కాలనీ సంక్షేమ సంఘ భవనంలో గ్రంథాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయం నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచేందుకు కృషి చేయాలని, విద్యార్థులు, ప్రజలు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, సెక్రటరీ రవిందర్ రెడ్డి, శివపాములు, సోములు, శ్రీనివాస్ గౌడ్, రామ్మోహన్ చార్లు, వెంకటరెడ్డి, నాగేశ్వర శర్మ, కిరణ్ కుమార్, శ్రీనివాస్, వేణు గోపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, పురుషోత్తం, కనకయ్య మహిళా నాయకులు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ ఎర్రకుంట మహనీయుల విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్‌ను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, నాచారం ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాచారం ఎర్రకుంట మాత నల్ల పోచమ్మ ఆలయం వద్ద మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మహనీయులను స్మరించుకోవడం అంటే చరిత్రను భావితరాలకు తెలియజేయడమేనని పేర్కొన్నారు. ఆనాడు అంబేద్కర్ ఆహార నిస్సలు కషిచేసిండు కాబట్టే నేడు మనం స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవంతో బతుకుతున్నామని అన్నారు. ప్రతి పౌరుడు మహనీయులను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం ఎర్రకుంట మహనీయుల విగ్రహాల కమిటీ ప్రతినిధులు గద్ద నర్సింగరావు, నక్క నగేష్, జంగం అశోక్, ఆశన్న, శంకర్, టోనీ ఫ్రాన్సిస్, గద్ద క్రాంతి కిషోర్ పాల్గొన్నారు.

అపూర్వం.. ఐఐఎంసీ స్వర్ణోత్సవం..



- కంట్రీ క్లబ్‌లో పూర్వ విద్యార్థుల పలకరింపులు
- పులికింతలతో సందడే సందడి

నవతెలంగాణ-బేగంపేట్

మహారథులను దేశానికి అందించిన ఆ విద్యాలయం సగర్వంగా 50 ఏండ్ల వేడుకలను జరుపుకుంది. అందులో భవితను దిద్దుకున్న ప్రముఖుల అ'పూర్వ' అనుభూతుల ఆనందడోలికల్లో ముంచెత్తింది. బేగంపేటలోని కంట్రీ క్లబ్ ప్రాంగ ణంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల పూర్వ విద్యార్థుల పలకరింపులు పులికింతలతో సందడిగా సాగింది. ఈ సందర్భంగా ఐఐఎంసి మాజీ ప్రిన్సిపాల్ పి.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. మెరుగైన భవిష్యత్తు కోసం మార్పులను అంగీకరించి సమగ్ర విధానాన్ని పొందేందుకు సరైన విలువలను పెంపొందించడమే ఐఐఎంసీ విజన్ గా పేర్కొన్నారు. తమ కళాశాల వ్యవస్థాపకులు కొత్తూరి సీతయ్య గుప్తా మార్గదర్శకత్వంలో 1973లో ప్రారంభమైందనీ ఇలా గోల్డెన్ జూబ్లీకి చేరుకోవడం ఆ వేడుకల్లో తాను పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రిన్సిపాల్ రఘువీర్ మాట్లాడుతూ ఐఐఎంసీ ఏడాదికేడాది తన కీర్తిని చాటుకుంటోందన్నారు. ఐఐఎంసీ పూర్వ విద్యార్థి, కంట్రీ క్లబ్ సిఎండి రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, పూర్వ విద్యార్థులుగా సన్మానాలను అవార్డులను పంచుకోవడం ఆనందంగా ఉందని, ప్రతిష్టాత్మక సంస్థలో భాగం కావడం కల సాకారం లాంటిదని అన్నారు. ఇక్కడ చదివిన తనతో పాటు చాలా మంది విజయాల బాట పట్టారని, తాను సీసీఐఎల్ ద్వారానే సునీల్ దత్, కె.పి.ఎస్ గిల్ వంటి దిగ్గజాలను కలవగలిగానని, మేరీకోమ్, పి.వి.సింధు, కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్ మొదలైన ప్రముఖ క్రీడా ప్రముఖులను కలవగలిగిన విషయం మరువలేనిదన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాషన్ షో, బాలీవుడ్ ఓల్డ్ పాటల మ్యూజిక్ డాన్స్ ఆకట్టుకుంది. అనంతరం మాజీ ప్రిన్సిపాల్ పి.పూర్ణచంద్రరావును కంట్రీక్లబ్ రాజీవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ రఘువీర్‌లతో పాటు విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

తొలగించిన ఓట్లను పునరుద్ధరించేంతవరకు పోరాటం

- మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ మన్నే క్రిశాంక్



నవతెలంగాణ-కంటోన్మెంట్

తొలగించిన ఓట్లను పునరుద్ధరించేంతవరకు పోరాటం చేస్తామనితెలంగాణ మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ మన్నే క్రిశాంక్ అన్నారు. కంటోన్మెంట్ బోర్డు రెండో వార్డు అన్నానగర్‌లో ఆయన బస్తినిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలో తొలగించిన 35వేల ఓట్లను తిరిగి పునరుద్ధరించాలని రాష్ట్ర మంత్రి కేటీఆర్ దష్టిక కూడా తీసుకుపోయామని తెలిపారు. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రికి వారు లేఖ కూడా రాశారని చెప్పారు. బస్తి నిద్ర సందర్భంగా స్థానికులు అనేక మంది వద్దులు తమకు పెన్షన్ రావటం లేదని, సమస్య పరిష్కారించాలని క్రిశాంక్‌ను కోరారు. కార్యక్రమంలో సుమారుగా 700 మంది వరకు స్థానికులు పాల్గొన్నారు. బస్తీ నిద్ర కార్యక్రమానికి ముందు స్థానికులతో కలిసి సామూహిక భోజన కార్యక్రమాన్ని క్రిశాంక్ నిర్వహించారు. మోని, రఘు, ఫహీమ్, సాగర్, సాయి, త్రివేద్, యూనస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నంది పురస్కారం అందుకున్న సిద్దేశ్వర్ స్వామి



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ వాసవి శివనగర్ దేవాలయంలో ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ సిద్దేశ్వర్ స్వామి నంది పురస్కారం అందుకున్నారు. వారు చేస్తున్నటువంటి పూజా కార్యక్రమాలు విద్యను గుర్తించి తెలుగు వెలుగు సంస్థ వారు నంది పురస్కారం అందజేశారు.



జమ్మిగడ్డ బి.జె.ఆర్ కాలనీలో జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి న్యూ విరాట్ నగర్ అధ్యక్షులు సుధీర్ పూల మాలవేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ బి.జె.ఆర్ కాలనీ అధ్యక్షులు రహీం ,వాసవి శివానగర్ మాజీ అధ్యక్షులు శేఖర్ ,కాప్రా కార్పెంటర్ సోషల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ చారి, జమ్మిగడ్డ వాసులు సంఘ ప్రతినిధులు దయానంద్, కాంత రావు నాగేష్ శ్రీనివాస్ కొండల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

వేసవి క్రీడలకు సర్వం సిద్ధం: కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

జీహెచ్ఎంసీ నిర్వహించే వేసవి క్రీడలకు సర్వం సిద్ధమైనట్టు మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అందజేసే సమ్మర్ క్రీడా సామాగ్రి క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్ కిట్లు, టెన్నిస్ కిట్లు, చెస్ బోర్డులు, చెస్ కాయిన్స్, ఆఫ్ మ్యాట్ టెన్నిస్ బాల్స్, షటిల్ రాకెట్స్, కాక్స్‌లను విద్యార్థులకు, క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వేసవికాలంలో విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జీహెచ్ఎంసీ క్రీడా సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి సహకారం అందిస్తూ ప్రత్యేక తర్ఫీదు అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. సమ్మర్ క్యాంపులను విద్యార్థినీ, విద్యార్థులు, క్రీడాకారులు సద్వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పైళ్ల ప్రవీణ్, కొల్లూరి రవి కిరణ్ ,విద్యార్థులు, క్రీడాకారులు మెండ రఘు, సాయి రెడ్డి, శశి,ఆఫ్రోజ్, వీరేశ్, మోఘ్రూజ్, శివారెడ్డి, రాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా



- జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శాంతి సాయిజెన్ శేఖర్

నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని రామ్ రెడ్డి నగర్ లో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గత కొంతకాలంగా రాంరెడ్డి నగర్‌లో మంచినీటి సమస్యతో పాటు అంతరగత రోడ్లు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు స్థానికులు తెలిపారు. మంచినీటి పైపులైన్ పూర్తయిన అనంతరం డ్రయినేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తామని హామీ కార్పొరేటర్ హామీనిచ్చారు. ప్రజలు కార్పొరేటర్‌కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి నగర్ కాలనీవాసులు విజయకుమార్, శ్రీను, ప్రకాష్, నాగభూషణం, భరణి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళ్లు



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ గౌడ సంఘం తరపున ఎన్ఎఫ్‌సీ మెయిన్ రోడ్‌లో స్వామి వివేకనంద టార్చ్ పక్కకు ఫస్ట్ ఫేస్ చౌరస్తాలో ర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే త్వరలో ఏర్పాటు చేయనున్న సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతులు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ఠ కమిటీ చైర్మెన్ ముత్యం వెంకన్న గౌడ్, కన్వీనర్ లయన్ పొదుకునూరి మల్లేష్ గౌడ్, టి.కష్ణ గౌడ్, చారి, పి.బాలయ్య గౌడ్, మొగిలి గౌడ్, జి.సాయన్న గౌడ్, జి.మురారి గౌడ్, ఏ.కష్ణ గౌడ్, ఎం.సురేష్ గౌడ్, చెక్కిళ్ల శేఖర్ గౌడ్, దూసరి నరసింహ గౌడ్, దూసరి నవీన్ గౌడ్, ఎట్టయ్య గౌడ్ పాల్గొన్నారు.





సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనలో భాగంగా ఐక్య ఉద్యమాలకు సిద్దమవుదా మని టీపీసీసీ కార్యదర్శి సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి అన్నారు. ఈసీఐఎల్ చౌరస్తాలో గౌడ జేఏసి రాష్ట్ర కో కన్వీనర్ ముత్యం ముఖేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహిం చగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాపన్న చిత్రపటానికి సోమశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. కేవలం ఎన్నికల వేల అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలపడం ఏంటని ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్.సి సెల్ చైర్మన్ పత్తి కుమార్ పాల్గొని పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే గౌడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల ఆనంద్ గౌడ్, యువజన నాయకులు బుడంపల్లి నిరంత్ గౌడ్, కాసుల సురేందర్ గౌడ్, దూడల సాంబమూర్తి గౌడ్, వంశరాజ్ మల్లేష్, మచ్చ పాండు గౌడ్, పెరుమండ్ల దేవేందర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్, పట్టపర్ల ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి పురస్కరించుకొని మల్కాజిగిరి సర్కిల్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త బత్తిని నర్సింహా గౌడ్ మాట్లాడుతూ మొగల్ చక్రవర్తిని గడ గడలాడించి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన బహుజన విప్లవ వీరుడు పాపన్న గౌడ్ అన్నారు. గౌడ సంఘం నాయకులు చింతల మల్లేష్ గౌడ్,మిట్టపల్లి విజయ్ గౌడ్, బత్తిని నరసింహా గౌడ్, డాక్టర్ నరసింహ గౌడ, మిట్టపల్లి విజయ్ కుమార్ గౌడ్ ,లింగం గౌడ్ శ్రీనివాస్ గౌడ్, బాలగోని, నరసింహ, రమేష్, రాజు, లక్ష్మణ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాకెష్ రెడ్డి ఫౌండేషన్ సభ్యుల ఆర్థిక సాయం



నవతెలంగాణ-అడిక్‌మెట్

నందిపేట్ తల్వేద గ్రామానికి చెందిన మొజాము అలీ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. హైదరాబాద్ లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో అతను చికిత్స పొందుతున్నాడని తెలుసుకున్న రాకెష్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు శ్రేష్ఠి, సురేష్, శివ ఆస్పత్రికి వెళ్లి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

5న బౌద్ధనగర్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్ బౌద్ధనగర్ డివిజన్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరగనుంది. పార్సిగుట్ట సమీపంలో రాఘవ గార్డెన్స్‌లో బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక కార్పొరేటర్ కంది శైలజ అధ్యక్షతన ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ మేరకు వారు ఒక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ పరిశీలకులు డాక్టర్ దాసోజు శ్రవణ్ , ఇతర నాయకులు పాల్గొంటారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, ప్రతినిధులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పది పరీక్షలకు వేళాయె

- నేటి నుంచి పదో తరగతి పరీక్షలు
- 13 వరకు పరీక్షల నిర్వహణ
- రెండు జిల్లాలో 564 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- హాజరు కానున్న 1,16,154 విద్యార్థులు
- గంట ముందుగానే సెంటర్‌లోకి అనుమతి



నవతెలంగాణ-సిటీబ్యూరో/మేడ్చల్ కలెక్టరేట్

హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో నేటి నుంచి మొదలుకానున్న పదో తరగతి పరీక్షలకు విద్యాశాఖ అధికారులు అంతా సిద్ధం చేశారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో రాయాలని కోరారు. నేటి నుంచి పరీక్షలు ప్రారంభమై.. 13వ తేదీన ముగియనున్నాయి. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల పరిధిలో దాదాపు 564 కేంద్రాల ద్వారా 1,16,154 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభమై.. మధ్యాహ్నం 12.30 గంటలకు ముగుస్తాయి. పరీక్ష గదుల్లో విద్యుత్, నీటి సౌకర్యం, రవాణా, వైద్య సదుపాయాల కల్పనకు సంబంధిత అధికారులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించారు. హైదరాబాద్, మేడ్చల్ డీఈవోలు ఆర్.రోహిణీ. విజయ కుమారి ఆధ్వర్యంలో పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థులు మంచి వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు హైదరాబాద్‌లో పరీక్ష కేంద్రానికి ఒకరి చొప్పున చీఫ్



సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను కేటాయించారు. కస్టోడియన్, జాయింట్ కస్టోడియన్‌లతో పాటు 3వేల మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తించనుండగా.. మేడ్చల్ పరిధిలో 4వేలకుపైగా సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. అలాగే సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు.


పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

పరీక్షలు జరగనున్న 564 కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును నియమించి..144 సెక్షన్ పక్కాగా అమలు చేయనున్నారు. పరీక్ష సమయంలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు తెరవకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాలకు సీఎస్‌లు, డీఎస్‌లు మినహా ఇతర సిబ్బంది, ఇన్విజిలేటర్లు సైతం సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

హాల్ టికెట్ చూపిస్తే ఉచిత ప్రయాణం..

పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు తమ హాల్ టికెట్, ఫ్రీ బస్‌పాస్ చూపిస్తే ఆర్టీసీ బస్సులు ఆపేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఇంటి నుంచి పరీక్ష కేంద్రానికి, పరీక్ష ముగిసిన తర్వాత ఇంటికి ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సీహెచ్.వెంకన్న తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి ఆయా పరీక్ష కేంద్రాలకు బస్ సర్వీస్‌లు నడుపుతున్నామని, మొత్తం 11 డిపోల నుంచి 218 పరీక్ష కేంద్రాలకు విద్యార్థుల సౌకర్యార్థం బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేశామని వివరించారు. ఇదిలావుంటే ఉదయం 8.30 గంటల నుంచే పరీక్షా హాల్‌లోకి విద్యార్థులను అనుమతించనున్నారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కాగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో వైద్య సిబ్బందితో పాటు అవసరమైన మందులు, ఓఆర్ఆర్ఎస్ ప్యాకెట్లతో సిద్ధం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా విద్యాశాఖాధికారితో పాటు ఆయా మండల విద్యాధికారులకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తగు చర్యలు తీసుకుంటారని, అందరూ సహకరించి పరీక్షలను విజయవంతం చేయాలని హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల డీఈవోలు కోరారు.


విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి



జిల్లావ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకుంటే ఎలాంటి గందరగోళానికి అవకాశం ఉండదు. 9.35 తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ సెంటర్‌లోకి అనుమతి ఉండదు. స్మార్ట్ ఫోన్లు, వాచ్‌లు, ఇతర పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించం. విద్యార్థులు మాస్‌కాపింగ్‌కు పాల్పడి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసుకోవద్దు. ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

\- ఆర్.రోహిణి, డీఈవో, హైదరాబాద్

ఎవరైనా పరీక్షల్లో పాస్ చేయిస్తామంటే నమ్మొద్దు



పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలి. ఇందుకు తల్లదండ్రులు కూడా పిల్లలకు సహకరించాలి. విద్యార్థులు పరీక్షా సమయానికంటే గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్షల్లో పాస్ చేయిస్తామని ఎవరైనా మాయ మాటలు చెబితే నమ్మవద్దు. కాపీ కొట్టే వారిపై కూడా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎటువంటి సందేహాలు గానీ సమస్యలు గానీ ఎదురైతే టోల్ ఫ్రీ నెంబర్: 040- 35659758 కు సంప్రదించవచ్చు

\- విజయ కుమారి, డీఈవో, మేడ్చల్ మల్కాజిగిరి

ఎమ్మెల్యే కావాలన్న కోరిక ఉంటే సరిపోదు..



- కష్టం, ప్రజల మన్ననలు కావాలి
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- అడిక్‌మెట్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-అడిక్‌మెట్

ఎమ్మెల్యే కావాలన్న కోరికుంటే సరిపోదని, దానికి కష్టం, ప్రజల మన్ననలు కావాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్ మెట్ డివిజన్‌లో కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదివారం నిర్వహించారు.ఈ సమ్మేళన కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,పార్టీ హైదరాబాద్ ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, నగర మాజీ అధ్యక్షులు కట్టెల శ్రీనివాస్, యువ నాయకులు తలసాని సాయికిరణ్, ముఠా జై సింహా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలతో బంగారు తెలంగాణగా మార్చారని తెలిపారు. 24 గంటలు కరెంటు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, దళితులకు దళిత బంధు, రైతులకు రైతుబంధు అందించడం చరిత్రలో కనివిని ఎరుగని పథకాలని అన్నారు. కేంద్ర మంత్రి, ఎంపీ కిషన్ రెడ్డి కనీసం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఏదైనా ఒక్క బస్తీనైనా సందర్శించారా అని ప్రశ్నించారు. ప్రతీ ఇంట్లో గులాబీ జెండాను తమ సొంత జెండా ఆజెండాగా ప్రజలు మార్చుకున్నారని తెలిపారు. కార్యకర్తలు మనలో మనమే విభేదాలు సృష్టించుకోవద్దని సూచించారు. ప్రతీ ఒక్కరికి వెంటనే ఎమ్మెల్యే కావాలని కోరిక సహజంగా ఉంటుందని.. అయితే ఎమ్మెల్యేలు కావాలంటే కేవలం కోరిక ఉంటే సరిపోదని అనునిత్యం ప్రజలతో ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కష్టపడుతూ వారి మన్ననలు పొందాలని తెలిపారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ 40 సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ అనునిత్యం ప్రజలతో ఉంటూ ఎమ్మెల్యే అయ్యారని అన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బల్లా శ్రీనివాసరెడ్డి, ఆర్ మోజెస్, మనోహర్ సింగ్, తదితర నాయకులు పాల్గొన్నారు

ప్రభుత్వాస్పత్రి నిర్మాణానికి స్థలం కేటాయించాలి

- మానికేశ్వరి నగర్ అఖిలపక్ష నాయకులు



నవతెలంగాణ-ఓయూ

ప్రభుత్వాస్పత్రి నిర్మాణానికి స్థలం కేటాయించాలని మానికేశ్వరి నగర్ అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఆస్పత్రి నిర్మాణం జరిగే వరకు పార్టీలకు అతీతంగా పోరాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. తార్నాక డివిజన్ మాణికేశ్వరీ నగర్ లో ప్రభుత్వ ఆస్పత్రిని తక్షణమే నిర్మించాలని పలువురు అఖిలపక్ష నాయకులు ఆదివారం బస్తీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మానికేశ్వరి నగర్ లో ఉన్న ఓయూ భూమిని ఆస్పత్రి నిర్మాణానికి కేటాయించాలని కోరారు. యునివర్సిటీ నిర్మాణానికి రాళ్ల మోసి, తెలంగాణ ఉద్యమంలో వర్సిటీకి తోడుగా నిలిచి పోరాడిన బస్తీ వాసులకు ఆస్పత్రి కేటాయించడంలో ఓయూ అధికారులు ఎందుకు వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. పెట్రోల్ బంకులు, థియేటర్లకు స్థలం ఇస్తున్న వర్సిటీ అధికారులు ఆస్పత్రికి ఇవ్వకపోవడం వెనుక ఆంతర్యమేంటని నిలదీశారు. వెంటనే స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రి నిర్మాణం జరిగే వరకు పార్టీలకు అతీతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమానికి హాజరైన నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, బీ ఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిలు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులకు అండగా అక్కున చేర్చుకున్న ఘనత మీదని, సీఎం కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లి ఆస్పత్రి నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపి నాయకులు బండ చంద్రా రెడ్డి, టీడీపి సికింద్రాబాద్ ఇన్‌చార్జి నాయకులు వల్లారపు శ్రీనివాస్, ఆలకుంట హరి, గండికోట విజయ్ కుమార్, హాజరై సంఘీభావం ప్రకటించి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానికులు భారీగా తరలివచ్చారు.

'మంచి మనసు లేకపోవడమే అసలైన వైకల్యం'



నవతెలంగాణ-హైదరాబాద్

మంచి మనసు లేకపోవడమే అసలైన వైకల్యం అని, శారీరక లోపాలు శాపం కాదని, ఒక సవాలుగా స్వీకరించి ముందుకెళ్లాలని పలువురు వక్తలు అన్నారు. అంగవైకల్యం ఉందని బాధపడకుండా ఇంకొక విధంగా వున్న సామర్థ్యాన్ని వినియోగించుకోగలిగితే దివ్యాంగులు అసాధారణ ప్రజ్ఞావంతులు కాగలుగుతారని పలువురు దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఐడియల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ డిజేబుల్డ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కింగ్ కోఠిలోని ఈడెన్ గార్డెన్ లో జరిగిన ఈ ఇఫ్తార్ సమావేశంలో చెవి, మూగ, అంధ విద్యార్థులు, దివ్యాంగ యువతీ, యువకులు హాజరయ్యారు. ఐడియల్ స్కూల్ దివ్యాంగులకు ఇఫ్తార్ ఏర్పాటు చేయడం పట్ల బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ అభినందించారు. సమావేశంలో జమాఅతె ఇస్లామీ హింద్ స్టేట్ ప్రెసిడెంట్ మౌలానా హామిద్ ముహమ్మద్ ఖాన్, స్కూల్ చైర్మెన్ హాఫిజ్ రషాదుద్దీన్, వైస్ చైర్మెన్ ఖలీలుర్రహ్మాన్, సెక్రటరీ నవీదుర్రహ్మాన్ పాల్గొన్నారు. దివ్యాంగ విద్యార్థులకు ఎమ్మెల్యే షకీల్ ఖర్జూరాలు తినిపించి ఇఫ్తార్ విరమిం పజేశారు. దివ్యాంగులకు మనం అం దించే స్నేహహస్తం వారి చీకటి బతుకుల్లో కాంతిరేఖలను విరజిమ్మి ఆత్మవిశ్వాసాన్ని పెంచి ప్రతిభావంతులుగా నిలబెడుతుందని దివ్యాంగ విద్యార్థులు తమ నాటికల్లో చెప్పకనే చెప్పారు.

హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వర్‌రావుకు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పల్లె నాగేశ్వర్ రావును దోమలగూడ కాలనీవాసులు ఆదివారం సన్మానించారు. కోదాడ మండల ం తొగర్రాయికి చెందిన ప్రముఖ అడ్వకేట్ పల్లె నాగేశ్వర్‌రావు 30 ఏండ్లుగా హైకోర్టులో వివిధ హోదాల్లో పనిచేస్తూ ప్రముఖ లాయర్‌గా కొనసాగుతున్నారు. హైకోర్టు న్యాయవాదుల సంఘానికి శుక్రవారం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పల్లె నాగేశ్వర్‌రావు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దోమలగూడలో నివాసం ఉంటున్న ఆయనను స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలు న్యాయస్థాపన కోసం నడుం బిగించాలి



నవతెలంగాణ-హైదరాబాద్

రంజాన్ నెలలో ముస్లింలు నమాజ్, జకాత్ ఆరాధనలు సామూహికంగా చేపట్టినట్టుగానే దౌర్జన్యాలను రూపుమాపి, న్యాయస్థాపన కోసం నడుంబిగించాలని జమాఅతె ఇస్లామీహింద్ నేషనల్ సెక్రటరీ మలిక్ మోతసిమ్ ఖాన్ అన్నారు. ఆదివారం చత్తాబజార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లింలు ఈ దేశంలో తాము బలహీనులు అనే ఫోబియా నుంచి బయటకు రావాలన్నారు. ముస్లింలను బలహీనపర్చేందుకు మతతత్వ పార్టీలు కుట్రపన్నుతు న్నాయని అన్నారు. ఖురాన్‌లో న్యాయస్థాపన అన్నది ముస్లింల ధార్మిక విధి అని చెప్పే వ్యాఖ్యలను ఆయన ఉటంకించారు. దౌర్జన్యాలు, లైంగికదాడులు అణచివేతలు లేని సమాజ నిర్మాణంలో ముస్లింల పాత్ర కీలకంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచంలోని మిగతా ముస్లిం దేశాలకంటే భారత ముస్లిములు ఇస్లామ్ ధర్మాన్ని, ముహమ్మద్ ప్రవక్తను ప్రాణాలకు మిన్నగా ప్రేమిస్తారని అన్నారు. ఈ సమావేశంలో జమాఅతె ఇస్లామీహింద్ సిటీ సెక్రటరీ షబ్బీర్ అహ్మద్ ఖాన్, డాక్టర్ ఇస్లాముద్దీన్ మజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్లకు మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీ హాస్టళ్లకు మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని, బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమా వేశానికి వారు హాజరై మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు 100 శాతం నుంచి 200 శాతానికి పెరిగాయని, ఇంత పెరిగినా మెస్ చార్జీలు కేవలం 25 శాతం పెంచి అది కూడా విడుదల చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే 100 శాతం మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్లు అద్దె భవనాల్లో ఉన్నాయని, 9 నెలలుగా అద్దె చెల్లించడం లేదన్నారు. హాస్టల్ కరెంట్ బిల్లులు గత పది నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, పరీక్ష సమయంలో హాస్టళ్లకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు.. పెరిగిన ధరల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను రూ. 1500 నుండి రూ.3000 వరకు అలాగే పాఠశాల హాస్టల్ గురు కుల విద్యార్థుల ఆహార చార్జీలు 8 నుంచి 10వ తరగతి వారికి రూ. 1100 నుంచి రూ. 2500కు, మూడు నుంచి ఏడో తరగతి విద్యార్థులకు రూ. 950 నుంచి రూ. 2000 పెంచాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్ లను ఇంటర్ డిగ్రీ కోర్సులకు రూ. 5500, ఇంజనీరింగ్ ఇతర విద్య కోర్సులకు రూ. 6500 ఇస్తున్నారన్నారు. వీటిని పదివేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ కాలేజీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని లేనిపక్షంలో సచివాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బీసీ సంఘం అధ్యక్షులు రాజేందర్, ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్, బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, నిరంజన్, నిఖిల్ తదితర నాయకులు పాల్గొన్నారు

పీస్ ర్యాలీని ప్రారంభించిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ క్రైస్తవ సంఘాలన్నీ కలిసి మట్టలాచి వారం, శుభ శుక్రవారం ఈస్టర్ సందర్భంగా ఆదివారం లాలాపేట్ లోని నఫీస్ గార్డెన్ నుంచి మెథోడిస్ట్ చర్చ్ వాకు పీస్ ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి జెండా ఊపి ర్యాలీను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ జి సుదర్శన్, బాలరాజు, అహరూన్,పాస్టర్ డేవిడ్ రాజ్, పాస్టర్ గోగల్ల సునీల్, పాస్టర్ కే రాజేష్, పాస్టర్ నవీన్ పాల్, ఇతర పాస్టర్లు, చర్చి సహాయ అధికారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు తెలివైనవారు.. అన్నీ గమనిస్తున్నారు

- ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయారెడ్డి



నవతెలంగాణ-బంజరాహిల్స్

ప్రజలు తెలివైన వారని, అన్నీ గమనిస్తున్నారని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయా రెడ్డి అన్నారు. ఆదివారం ఖైరతాబాద్ జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ రోడ్ నెంబర్ 2, బంజారాహిల్స్ లో హాత్ సే హాత్ జోడో యాత్రను వారు కొనసాగిం చారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు మోహన్ యాదవ్, సత్తి గౌడ్, పుల్లయ్య, వి రమేష్, శంకర్, బాబా గౌడ్, లక్ష్మి, బాబు ముదిరాజ్, రాకేష్ ముదిరాజ్, మహేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల జూబ్లీహిల్స్ జోన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జూబ్లీహిల్స్ జోన్ కమిటీ అధ్యక్షులుగా కే యాదగిరి, గౌరవాధ్యక్షులుగా లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుగా శివాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రజక వత్తిదారుల సంఘం హైదరాబాద్ జిల్లా మాజీ కార్యదర్శి రాపర్తి అశోక్ ఆదివారం నూతన సంఘాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ రజక వత్తిదారులకు ఐదు లక్షల రుణం ఇవ్వాలని, ఇల్లు లేని ప్రతి రజక కుటుం బానికి ఇల్లు కానీ, ఇంటి స్థలంగాని కేటాయించాలని డిమాండ్ చేశారు. రజకులకు రక్షణ చట్టం చేయాలని కోరా రు. రజకుల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు జనగాంలో ఈనెల చివరి వారంలో ఉన్నా యని, భవిష్యత్ పోరాటాలకు ఆ మహాసభలో పిలుపునిస్తామని, రజక వత్తిదారులందరూ తప్పక పాల్గొని సభలను జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.

ఆత్మీయ సమ్మేళనంలో కొరవడిన ఆత్మీయత

- అడిక్‌మెట్ ఆత్మీయ సమ్మేళనానికి ప్రస్తుత, మాజీ కార్పొరేటర్లు దూరం
- ఇతర పార్టీలకు ఆయుధంగా మారిన ఆత్మీయుల సమ్మేళనం

నవతెలంగాణ-అడిక్‌మెట్

బీఆర్ఎస్ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల్లో పార్టీలోని నాయకుల మధ్య ఆత్మీయత కొరవడుతోంది. తాజాగా ముషీరాబాద్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనానికి ఏకంగా కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్‌లు, పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు దూరంగా ఉన్నారు. దాంతో ఎమ్మెల్యేపై నాయకులకు ఏ మేరకు అసంతృప్తి ఉందో అర్థం చేసుకోవచ్చని పలువురు చర్చించుకుంటున్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకులు మూఠా జయసింహ ఏకపక్షంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అధికార కార్యక్రమాలకు సైతం సీనియర్ నాయకులను సమన్వయం చేయకుండా తమ కార్యక్రమాలు తాము చేసుకుంటూ వెళ్తున్నారని ఆరోపణలున్నాయి. దాంతో నాయ కులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఇటీవల నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి సీనియర్ నాయకులు ఎమ్ ఎన్ శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు లాస్య నందిత శ్రీనివాస్ రెడ్డి హేమలతలు హాజరు కాకపోవడంతో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ సమస్యను అధిగమించడానికి ఈసారి పూర్తిస్థాయిలో ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతంగా నిర్వహించాలని ఉద్దేశంతో అడిక్ మెట్ డివిజన్ లో ప్రభుత్వ కమ్యూనిటీ హాల్లో చేపట్టిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హైదరాబాద్ ఇన్‌చార్జి దాసోజు శ్రావణ్ హాజరైనా కానీ పూర్తిస్థాయిలో విజయవంతం అవ్వలేదని చెప్పాలి. ముఖ్యంగా డివిజన్ కార్పొరేటర్ సునీత ప్రకాష్ గౌడ్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గెలుపొంది ఇటీవల కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అయితే వారు అప్పటి నుంచి కూడా పార్టీ కార్యక్రమాల్లో, అధికార కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. కనీసం ఆత్మీయ సమ్మేళనంలో అయినా పాల్గొంటారేమో అని కార్యకర్తలు అనుకున్నా వారు రాకపోవడంతో తీవ్ర చర్చనియాంశమైంది. ఇది ఇతర పార్టీలకు ఆయుధంగా కూడా మారవచ్చు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ ప్రారంభించినప్పటి నుంచి కేసీఆర్‌కు విధేయుడుగా ఉన్న మాజీ మంత్రి నాయిని నరసింహారెడ్డి అల్లుడు, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి, లాస్య నందిత కూడా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తు న్నారు. దీన్ని బట్టిముందు నుంచి పార్టీ అభివద్ధికి పాటుపడిన నాయకులకు స్థానిక ఎమ్మెల్యేపై ఏ విధంగా అసంతృప్తి ఉందో తెలుస్తుంది

సీనియర్ నాయకులు ఎమ్ ఎన్ శ్రీనివాసరావు కూడా గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. అన్ని మరిచి ఆత్మీయ సమ్మేళనంలో ఒకటి అవుతారని అనుకున్నా కనీసం అటువైపు కన్నెత్తి చూడకలేదు. ఈ అసంతృప్తి ఇదే విధంగా కొనసాగితే ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. ముఖ్యంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు యువ నాయకుడు ముఠా జయసింహ రాజకీయ భవిష్యత్తును పెంపొందించుకునే విధంగా ఉన్నాయని, ఆత్మీయ సమ్మేళనం అంటే ప్రతీ ఒక్కరిని కలుపుకొని పోయే విధంగా ఉండాలి తప్ప భజన కార్యక్రమంగా ఉండకూడదని, అందులో భాగంగానే సీనియర్ నాయకులు దూరంగా ఉంటున్నారని ప్రచారం జరుగుతుంది.



తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేయాలి

- డాక్టర్ చీమ శ్రీనివాస్

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలపై ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో మాదిగ సంఘాలు మాదిగ మేధావుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ దళితులు అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం భారతదేశంలో ఏ నాయకుడు చేయని విధంగా బాబు జగ్జీవన్ రామ్ కృషి చేసినట్టు తెలిపారు. భారత రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు సంపూర్ణ సహకారం అందించిన వ్యక్తి అన్నారు. అంబేద్కర్ మరణానంతరం రాజ్యాంగాన్ని అమలుపరచడం, రాజ్యాంగ హక్కులను కాపాడిన వ్యక్తి అన్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పి కొట్టాలని మాదిగ సంఘాలకు మేధావులకు పిలుపునిచ్చారు. మాదిగలు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించినట్టు తెలిపారు. మాదిగలు నేడు అన్ని రంగాలలో నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో ఒక్క మాదిగ కులానికి చెందిన మసిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించాలన్నారు.

నగరంలో ఐపీఎల్ సందడి



హైదరాబాద్‌లో ఐపీఎల్ సందడి నెలకొంది. ఆదివారం సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌కు నగరం నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి క్రికెట్ ప్రేమికులు వచ్చి సందడి చేశారు. నాలుగేండ్ల తర్వాత నగరంలో ఐపీఎల్ మ్యాచ్ జరగడంతో అభిమానుల భారీగా తరలివచ్చారు. అయితే ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు ఓడిపోవడంతో కాస్త నిరాశ చెందారు. అయితే బ్యాటర్లు బౌండరీలు బాదుతుంటే మాత్రం వాటిని ప్రేక్షకులు ఎంజాయి చేశారు.



నవతెలంగాణ
కుత్బుల్లాపూర్
సోమవారం 03 ఏప్రిల్ 2023
9

మునీరాబాద్ గ్రామ ఎస్టీ సంఘం ఏర్పాటు



నవతెలంగాణ-మేడ్చల్
మేడ్చల్ మండల పరిధిలోని మునీరాబాద్ గ్రామ ఎస్టీ సంఘాన్ని ఆదివారం వార్డు సభ్యుడు కూతాడి నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మాలోత్ సందీప్, ఉపాధ్యక్షులుగా మాలోత్ శ్రీకాంత్, మాలోత్ లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పిట్టల చంటిబాబు, కార్యవర్గ సభ్యులుగా మాలోత్ కములమ్మ, కూతాడి పద్మ, మాలోత్ చాందిని, మాలోత్ సుశీలను ఎన్నుకున్నట్లు తెలియజేశారు.

ఉచిత వినికిడి పరీక్షల శిబిరం ప్రారంభం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
మనం లైఫ్ సేవర్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ శ్యామ్ కుమార్ ఉచిత వినికిడి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. ఆశ్రయ ఆకృతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వినికిడి పరీక్షలు సుభాష్ నగర్ 130వ డివిజన్ పరిధిలోని సూరారం తెలుగుతల్లి నగర్ కమ్యూనిటీ హాల్‌లో మనం లైఫ్ సేవర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 66 మంది పాల్గొనగా, అందులో 24మందికి వినికిడి సమస్య ఉన్నట్లు గుర్తించడం జరిగింది. వినికిడి సమస్యను సకాలంలో గుర్తించి వైద్యం చేయించుకుంటే దానిని నివారించడం సాధ్యమన్నారు. ఆడియోలజిస్ట్ భార్గవ్‌రావు, కోఆర్డినేటర్ హరికృష్ణ, సంతోష్, మరియు మనం లైఫ్ సెవర్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ శ్యామ్ కుమార్, సంస్థ సభ్యులు పాల్గొని క్యాంపు నిర్వహించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నాం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద
- రంగారెడ్డినగర్, పంచశీల కాలనీ, చెన్నారెడ్డి నగర్‌లలో ఎమ్మెల్యే పాదయాత్ర



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని ఎమ్మెల్యే కేపి వివేకానంద అన్నారు. ఈ మేరకు 37వ రోజు 'ప్రగతి యాత్ర'లో భాగంగా ఆదివారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలో రంగారెడ్డి నగర్, పంచశీల కాలనీ, చెన్నారెడ్డి నగర్‌లలో స్థానిక ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. రంగారెడ్డి నగర్‌లో రూ.1.80 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినందుకు, బస్తీ దవాఖాన ఏర్పాటు చేసినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. పంచశీల కాలనీలో రూ.1.53 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినందుకు స్థానికులు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. చెన్నారెడ్డి నగర్‌లో రూ.62లక్షలతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిగిలి ఉన్న పనులు త్వరలోనే పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. గతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సౌకర్యం, రోడ్లు తదితర వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవాళ్ళమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద కృషితో అభివృద్ధి పనులు చేపట్టడంతో కాలనీల రూపురేఖలు మారాయని ఆయా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా పనిచేస్తున్నామన్నారు. గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. గౌరవ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి పనులకు నిధుల కొరత లేదన్నారు. జఠిలమైన అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏర్వ శంకరయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్, డీఈఈ భాను చందర్, జలమండలి మేనేజర్ పూజిత, కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీవాసులు, గోపాల్‌రెడ్డి, రహీం, రమణరెడ్డి, నాగేందర్, నరేందర్, వెంకటేష్ ముదిరాజ్, పాల్గొన్నారు.

ఘనంగా సెయింట్ ఆంథోనీ ఇంటర్నేషనల్ స్కూల్ 3వ వార్షికోత్సవం





నవతెలంగాణ-దుండిగల్
గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని సెయింట్ ఆంథోనీ ఇంటర్నేషనల్ పాఠశాల 3వ వార్షికోత్సవం శనివారం సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో చిన్నారుల ఆటపాటలు, కేరింతల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నల్సార్ లా యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, భారత క్యాథలిక్ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ రేవ. ఫా.మాథ్యూ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రొ. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్య, ఇష్టపడి చదవడం, సమయ స్ఫూర్తి, పెద్దలను గౌరవించడం లాంటి లక్షణాలు నేర్చుకోవాలి అని, ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్స్‌కు, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని కోరారు. తల్లితండ్రులు పిల్లలుకు ప్రతి రోజు కొంత సమయం కేటాయించి వారికి తమ అనుభవాలను జోడించి స్ఫూర్తి నింపాలని తెలిపారు. అనంతరం మ్యాథ్యూ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటి నుంచి విద్యాసంస్థలలో నిర్వహించే అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలని ముఖ్యంగా సాంస్కృతిక సేవా రంగంలలో పాల్గొనాలని కోరారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారి విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చెట్ల సంరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, నీటి రక్షణ కార్యక్రమం, స్కిట్ రూపంలో చేసిన చేసిన కార్యక్రమం ఎంతగానో చూపరులను ఆకట్టుకున్నాయి.

అనంతరం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సరిఫికెట్లు అందజేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులుకు అతిథుల చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు, ప్రిన్సిపాల్ సరిత విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాలు మంజూరు చేయించిన ఎమ్మెల్సీకి సన్మానం



నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 58 జీఓ కింద అర్హులైన వారికి పట్టాలు మంజూరు చేయించిన సందర్భంగా ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 58జీ.ఓ. కింద ఇళ్ల నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ప్రజల నుంచి స్వీకరించిన విషయం తెలిసినదే. ఇందులో ప్రజలు దరఖాస్తు చేసుకోగా అర్హులైన 1558 వారికి పట్టాలను ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు కృషి వల్ల మంజూరు చేయించిన సందర్భంగా ఆయనను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కొంపల్లి మున్సిపల్ చైర్మెన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ చైర్మన్లు మిద్దెల బాల్ రెడ్డి, నరేందర్ రాజు, జీహెచ్ఎంసి కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కౌన్సిలర్లు శంబీపూర్ క్రిష్ణ, అనంత స్వామి, రవీందర్ యాదవ్, గోపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫీ, సుబ్బారావు, మల్లేష్, సుధాకర్ రెడ్డి,130 డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్,దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శివ యాదవ్, యువజన అధ్యక్షులు శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

"యూరో కిడ్స్ ప్రీస్కూల్"ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ విస్తా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "యూరో కిడ్స్ ప్రీస్కూల్"ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ స్కూల్ యజమాన్యం నిషాంత్‌రెడ్డి, సోనాలి, విశ్వనాథ్, కాలనీ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే కలలు సాకారం

- రాజధాని పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ యాదనరేంద్ర



తెలంగాణ-జగద్గిరిగుట్ట
విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణతోపాటు పట్టుదలతో చదివితే కలలు సాకారం అవుతాయని రాజధాని పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ యాద నరేంద్ర అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట పరిధి పాపిరెడ్డినగర్‌లో గల రాజధాని హై స్కూల్ క్యాంపస్‌లో వార్షిక అవార్డు ప్రదానోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ యాద రేణుకతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైజ్ఞానిక ప్రదర్శనతోపాటు క్విజ్, వ్యాసరచన, చదువులో, సాంస్కృతిక ప్రదర్శనలో, క్రీడల్లో, అటెండెన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ గత రెండున్నర దశాబ్దాలుగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విలువలతో కూడిన విద్య అందిస్తూ ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ వారి మనోభావాల కనుగుణంగా బోధిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రిన్సిపాల్ యాద రేణుక మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ యాద కార్తీక్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా తూము శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - కూకట్‌పల్లి
మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు మూసాపేట్‌లోని కే.పీ.ఎం గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, రవీందర్ రెడ్డి, మందాడి శ్రీనివాస్, శిరీష బాబు రావు, సబిహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ బాబు రావు, మాజీ కౌన్సిలర్ సి. హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ తదితరులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తన జన్మదినం సందర్భంగా విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు తూము శ్రావణ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

సర్దార్ సర్వాయి పాపన్న సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
మొఘల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి గోల్కొండ కోటని 7నెలలు పరిపాలించిన బహుజన వీరుడు, గౌడ కులస్తుల ఆరాధ్యుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు గౌడ సంఘ వక్తలు కొనియాడారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 313 వర్ధంతిని పురస్కరించుకొని చింతల్ డివిజన్ భగత్‌సింగ్ నగర్‌లోని పాపన్న గౌడ్ విగ్రహానికి భగత్ సింగ్ నగర్ గౌడ సంఘ సభ్యులు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బబ్బురి బిక్షపతి గౌడ్, బీసు వెంకటేశంగౌడ్, శ్రీధర్ గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, ప్రవీణ్ కుమార్ గౌడ్, చిన్న కుమార్ గౌడ్, కిషన్ గౌడ్, సతీష్ గౌడ్, తదతరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
ఎమ్మెల్సీ మరియు ప్రభుత్వ విప్ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు సహాయ సహకారాలతో అడపా శేషు ఆధ్వర్యంలో ఆదివారం సుభాష్ నగర్ లాస్ట్ బస్ స్టాప్‌లో సృజన ఆస్పత్రి వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపును డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంపును అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం కూడా ప్రజల యొక్క ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతూ ఉచిత టెస్టులు, శస్త్రచికిత్సలు చేస్తుందన్నారు. అలాగే మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి సుమారు 100 టెస్టను ఉచితంగా చేసేలా కొత్త పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ డాక్టర్లు భరత్ కాంత్‌రెడ్డి, శ్రీ లీల మాధురి, చెన్నకేశవ, స్థానిక నాయకులు అడపా శేఖర్, పద్మజారెడ్డి, లత, విజయ్, శివగౌడ్, రాంబాబు, డివిజన్ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ శీను, వెంకటేశ్వరరావు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నాదర్గుల్ డీపీఎస్‌లో ఘనంగా వార్షికోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో
పుస్తకాలు జ్ఞానాన్ని ప్రసాదిస్తాయి. సాంస్కృతిక కార్యక్రమాలు జ్ఞానంతో పాటు విజ్ఞానం, వినోదాలను అందిస్తాయి. ఆ రెండింటి కలయికే నాదర్గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమం. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ ప్రతిభతో అతిథులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మెన్ మల్కా కొమరయ్య, పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ సీఓఓ మల్కా యశస్వి, మేనేజింగ్ కమిటీ ఆఫ్ డీపీఎస్ బాలాజీ అరుణ్, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. అలాగే ముఖ్య అతిథులుగా రాచకొండ సీపీ దేవేంద్ర సింగ్ చౌహాన్, సినీ నటులు శ్రీ కిరణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నేటి తరం విద్యార్థులు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారని, చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రత్యేక ప్రతిభ కనబరచడం గొప్ప విషయమన్నారు. అలాగే విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, ముఖ్యంగా విద్యార్థులను ఉత్తమ పౌరులను భావి తరాలకు అందిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. నటుడు కిరణ్ ఉపన్యాసం అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ్యోతి తురగా, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, హెడ్మాస్టర్ ఇంద్రిత, లక్ష్మి శిరీషతో పాటు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో ఉన్నతులుగా ఎదుగుతారు

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద
- బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా (ఉత్సవ్ 2023) వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
విద్యతోనే సమాజంలో విద్యార్థులు ఉన్నతులుగా ఎదుగుతారని, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలధిరోహిస్తారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం సాయంత్రం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి, రంగారెడ్డి నగర్‌లో గల బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 14వ వార్షికోత్సవ (ఉత్సవ్ 2023) వేడుకలకు ఆయనతోపాటు పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ వినోద్ కుమార్ జాదవ్, మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు కె.రామేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అప్పుడే వారు అనుకున్న లక్ష్యాన్ని అవలీలగా సాధిస్తారని తెలిపారు. క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉద్యోగాలు వస్తాయని, ఆ దిశగా ప్రయత్నించాలని సూచించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యాన్ని, అధ్యాపక బృందాన్ని, ప్రత్యేకంగా ఆయన అభినందించారు. పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ వినోద్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటు బోధిస్తు విద్యతోపాటు క్రీడలు, సామాజిక విలువల గూర్చి తెలుపుతూ వారి ఉజ్వల భవితకు పునాదులు వేస్తున్నామన్నారు. ఈ ప్రాంతం పారిశ్రామిక వాడ కావడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తూ ప్రతి సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులు మండల, జిల్లా స్థాయిలో చదువులో, క్రీడల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ప్రాంతానికి తలమానికంగా నిలుస్తున్నామన్నారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ఫలితాలు సాధించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులు తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతుల్ని మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో కే.పి.హెచ్ .బి. ఇన్స్‌పెక్టర్ కిషన్ కుమార్, ప్రముఖ మనోతత్వశాస్త్ర నిపుణులు సుధీర్ సండ్ర, విశ్రాంత సైనికులు (కార్గిల్) భీమయ్య, గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాములు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు, ఇంగ్లీషు మోటివేటర్ (యూఎస్‌ఏ) మార్టిన్, పాఠశాల ఇన్‌చార్జ్ ఆయేషా పలు పాఠశాలల కరస్పాండెంట్లు దయాకర్, గడ్డమీది బాలరాజ్ గౌడ్, నర్సింలుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, కోలా వెంకటేశ్ ముదిరాజ్, ఇమాన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు ఏర్వ శంకరయ్య జి.సుధాకర్ స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలే నా బలగం

రూ.8500 కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి

ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



నవతెలంగాణ - కూకట్‌పల్లి
ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కె.చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు, పురపాకల శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో ఆదివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండలో గల గోదాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, బీఆర్ఎస్ పార్టీ చేసిన ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం అని, సాధించుకున్న రాష్ట్రంలో రెండుసార్లు అధికారం చేపట్టి తెలంగాణ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి నేడు దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, పరిపాలన విషయంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందని, నేడు యావత్ దేశం మొత్తం తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనకు నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలోకి చేరేవిదంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని తెలిపారు. ఎనిమిదేళ్ల లో ఏమి చేసామని మరియు రాబోయే రోజులలో ఎం చేయబోతున్నాం అని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, వార్డ్‌ఎ, ఏరియా కమిటీ సభ్యులు,బస్తీ అధ్యక్షలు, మహిళ నాయకులు , పార్టీ ప్రధాన మరియు అనుబంధ కమిటీలు, బస్తీ కమిటీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీగా రెండవసారి ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

-నవతెలంగాణ,దుండిగల్



కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డిని సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్‌తో కలిసి 20వ డివిజన్ సత్యం హైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి గణపతి స్వామి వారికి వెండి నగల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి ఆశీర్వాదం తీసుకోవాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యం హైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుబ్బరాజు, వైస్ ప్రెసిడెంట్ చౌదరి, కమిటీ సభ్యులు జగ్గయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. -నవతెలంగాణ, దుండిగల్

సీజన్ మారినా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ రాత మారలేదు!. సొంతగడ్డపై కిక్కిరిసిన అభిమానుల నడుమ తొలి మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ తేలిపోయింది. రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లు రెచ్చిపోయిన చోట సన్‌రైజర్స్ బ్యాటర్లు చతికిల పడగా.. రాయల్స్ బౌలర్లు మెరిసిన పిచ్‌పై సన్‌రైజర్స్ బౌలర్లు నిరుత్సాహపరిచారు. తొలుత బంతితో, తర్వాత బ్యాట్‌తో పరిపూర్ణ వైఫల్యం చెందిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 72 పరుగుల తేడాతో దారుణ పరాజయం చెందింది. రాజస్థాన్ రాయల్స్ 203/5 పరుగులు చేయగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ 131/8 పరుగులకు పరిమితమైంది.

సన్‌రైజర్స్.. అదే వ్యథ!

రాజస్థాన్ రాయల్స్ రాయల్ విక్టరీ



ఛేదనలో హైదరాబాద్ చతికిల

నవతెలంగాణ-హైదరాబాద్

సన్‌రైజర్స్ చేతులెత్తేసింది. 20 ఓవర్ల ఆటలో కనీసం ఐదు ఓవర్ల పాటైనా ప్రత్యర్థి జట్టుకు పోటీ ఇవ్వలేదు!.ఐపీఎల్ 16ను ఓటమితో ఆరంభించిన సన్‌రైజర్స్ హైదాబాద్.. రాజస్థాన్ రాయల్స్ చేతిలో 72 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. 204 పరుగుల భారీ ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 131/8తో చతికిల పడింది. రాజస్థాన్ పేసర్లు, స్పిన్నర్లు సమిష్టిగా రాణించారు. యుజ్వేంద్ర చాహల్ (4/17), ట్రెంట్ బౌల్ట్ (2/8) సన్‌రైజర్స్ పతనాన్ని శాసించారు.

సన్‌రైజర్స్ తరపున అబ్దుల్ సమద్ (32 నాటౌట్, 32 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), మయాంక్ అగర్వాల్ (27, 23 బంతుల్లో 3 ఫోర్లు), ఉమ్రాన్ మాలిక్ (19 నాటౌట్, 8 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) ఓటమి అంతరాన్ని కుదించే ప్రయత్నం చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 203 పరుగుల భారీ స్కోరు చేసింది. రాయల్స్ టాప్-3 బ్యాటర్లు జోశ్ బట్లర్ (54, 22 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), యశస్వి జైస్వాల్ (54, 37 బంతుల్లో 9 ఫోర్లు), సంజు శాంసన్ (55, 32 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్థ సెంచరీల మోత మోగించారు.

సన్‌రైజర్స్ ధమాల్

204 పరుగుల భారీ ఛేదనలో సన్‌రైజర్స్‌కు ఆరంభ ఓవర్లోనే డబుల్ షాక్ తగిలింది. ట్రెంట్‌బౌల్ట్ ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే రెండు వికెట్లు పడగొట్టి హైదరాబాద్ శిబిరంలో ఒత్తిడి పెంచాడు. ఓపెనర్ అభిషేక్ శర్మ (0), రాహుల్ త్రిపాఠి (0) సున్నా పరుగులకే డగౌట్‌కు చేరుకున్నారు. ఆరంభంలో వికెట్లు చేజార్చుకున్న సన్‌రైజర్స్ మళ్లీ పుంజుకునే ప్రయత్నం చేయలేదు. ఓపెనర్ మయాంక్ అగర్వాల్ (27) క్రీజులో నిలిచినా.. మ్యాచ్ పరిస్థితికి అనుగుణంగా ఆడలేకపోయాడు. భారీ అంచనాల నడుమ హ్యారీ బ్రూక్ (13, 21 బంతుల్లో 1 ఫోర్) నిరాశపరిచాడు. వాషింగ్టన్ సుందర్ (1), గ్లెన్ ఫిలిప్స్ (8) చేతులెత్తేశారు. 52 పరుగులకే 6 వికెట్లు చేజార్చుకున్న హైదరాబాద్ ఓటమి కోరల్లో చిక్కుకుంది. ఇంపాక్ట్ ప్లేయర్ అబ్దుల్ సమద్ (32 నాటౌట్, 13 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), ఆదిల్ రషీద్ (18, 13 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), ఉమ్రాన్ మాలిక్ (19 నాటౌట్, 8 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) సన్‌రైజర్స్ ఓటమి అంతరాన్ని తగ్గించారు. స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ (4/17) నాలుగు వికెట్ల ప్రదర్శన చేయగా.. ట్రెంట్ బౌల్ట్ (2/21) రాణించాడు. 20 ఓవర్లలో 8 వికెట్లకు 131 పరుగులు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 72 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

రాయల్స్ రైడ్

టాస్ నెగ్గిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్లాట్ పిచ్‌పై తొలుత బౌలింగ్ ఎంచుకుంది. గత సీజన్ రన్నరప్ రాజస్థాన్ రాయల్స్ ఉప్పల్ మైదానంలో ఎదురుదాడి మంత్రతో బరిలోకి దిగింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (54), జోశ్ బట్లర్ (54) రాయల్స్‌కు బ్యాంగ్ బ్యాంగ్ ఆరంభాన్ని అందించారు. ఇన్నింగ్స్ రెండో ఓవర్లో ఫరూకీపై విరుచుకుపడిన జైస్వాల్.. రెండు ఫోర్లతో 14 పరుగులు పిండుకున్నాడు. స్వింగ్‌స్టర్ భువనేశ్వర్‌పై భారీ సిక్సర్‌తో ధనాధన్ మొదలెట్టిన జోశ్ బట్లర్.. సన్‌రైజర్స్ బౌలర్లను ఊచకోత కోశాడు. వాషింగ్టన్ సుందర్‌ను వరుస బంతుల్లో వరుస సిక్సర్లు కొట్టిన బట్లర్.. 20 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. ఓ వైపు బట్లర్, మరోవైపు జైస్వాల్ జోరుతో పవర్‌ప్లేలో (36 బంతులు) రాజస్థాన్ 85 పరుగులు పిండుకుంది. పవర్‌ప్లే చివరి ఓవర్లో బట్లర్‌కు మూడు బౌండరీలు కోల్పోయిన ఫరూకీ.. మెరుపు బంతితో అతడి ఇన్నింగ్స్ ముగించాడు. బట్లర్ వికెట్ పడినా.. సన్‌రైజర్స్ పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదు. కెప్టెన్ సంజు శాంసన్ (55) తోడుగా జైస్వాల్ ఇన్నింగ్స్‌ను దూకుడుగా నడిపించాడు. పది ఓవర్ల అనంతరం రాజస్థాన్ రాయల్స్ 122/1తో నిలిచింది. కెప్టెన్ సంజు శాంసన్ సైతం రెండు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 28 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. టాప్-3 బ్యాటర్లు ధనాధన్ అర్థ సెంచరీలు నమోదు చేయటంతో రాయల్స్ 200 పైచిలుకు పరుగులు సునాయాసంగా చేసేలా కనిపించింది. కానీ చివరి ఓవర్లలో సన్‌రైజర్స్ కాస్త మెరుగ్గా బౌలింగ్ చేసింది.

ఆదిల్ రషీద్, టి. నటరాజన్ డెత్ ఓవర్లలో ఆకట్టుకున్నారు. ఈ ఇద్దరు కట్టుదిట్టంగా బంతులేయటంతో 200 పరుగుల మార్క్ చేరుకునేందుకు రాయల్స్ కష్టపడక తప్పలేదు. చివరి పది ఓవర్లలో రాయల్స్ 81 పరుగులే చేయగల్గింది. దేవదత్ పడిక్కల్ (2), రియాన్ పరాగ్ (7)లు నిరాశపరిచారు. షిమ్రోన్ హెట్‌మయర్ (22 నాటౌట్, 16 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) మెరుపులతో రాయల్స్ 200 ప్లస్ పరుగులు చేసింది. సన్‌రైజర్స్ బౌలర్లలో ఫరూకీ, నటరాజన్‌లు రెండేసి వికెట్లు పడగొట్టారు. భువనేశ్వర్ కుమార్ 3 ఓవర్లలోనే 36 పరుగులు సమర్పించుకోగా.. ఫరూకీ 4 ఓవర్లలో 41 పరుగులు ఇచ్చాడు.

స్టేడియం ఫుల్, వినోదం నిల్!

ఆరెంజ్ ఆర్మీ అభిమానులను సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి మ్యాచ్‌లో దారుణంగా నిరాశపరిచింది. రాయల్స్‌తో మ్యాచ్‌కు ఉప్పల్ స్టేడియానికి 37,713 మంది అభిమానులు తరలి వచ్చారు. ఆరెంజ్ ఓషియన్‌ను తలపించిన ఉప్పల్ స్టేడియంలో ఆతిథ్య జట్టు ఘోరంగా విఫలమైంది. బంతితో బౌలర్లు తేలిపోగా, బ్యాట్‌తో బ్యాటర్లు పేడకల ఇన్నింగ్స్ ఆడారు!. పవర్‌ప్లేలోనే పస లేని ఆటతో మ్యాచ్‌పై ఆశలు కోల్పోయిన సన్‌రైజర్స్ ఓటమితో సీజన్‌ను ఆరంభించింది. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌లో 10 ఓవర్ల ఆట ముగియకు ముందే స్టేడియం సగానికి పైగా ఖాళీ అయిపోయింది. ఫలితంతో సంబంధం లేకుండా సన్‌రైజర్స్ గట్టి పోటీ ఇచ్చి ఉంటే.. అభిమానులకు ఫుల్ కిక్ ఉండేది. ఆదివారం ఆరెంజ్ ఆర్మీకి గ్రౌండ్‌లో, స్టాండ్స్‌లో ఏమాత్రం కలిసిరాలేదు!.

స్కోరు వివరాలు

రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (సి) మయాంక్ (బి) ఫరూకీ 54, జోశ్ బట్లర్ (బి) ఫరూకీ 54, సంజు శాంసన్ (సి) అభిషేక్ (బి) నటరాజన్ 55, పడిక్కల్ (బి) ఉమ్రాన్ 2, రియాన్ (సి) ఫరూకీ (బి) నటరాజన్ 7, హెట్‌మయర్ నాటౌట్ 22, అశ్విన్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 08, మొత్తం : (20 ఓవర్లలో 5 వికెట్లకు) 203.

వికెట్ల పతనం : 1-85, 2-139, 3-151, 4-170, 5-187.

బౌలింగ్ : భువనేశ్వర్ కుమార్ 3-0-36-0, ఫరూకీ 4-0-41-2, వాషింగ్టన్ సుందర్ 3-0-32-0, నటరాజన్ 3-0-23-2, ఆదిల్ రషీద్ 4-0-33-0, ఉమ్రాన్ మాలిక్ 3-0-32-1.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్ : అభిషేక్ శర్మ (బి) ట్రెంట్ బౌల్ట్ 0, మయాంక్ అగర్వాల్ (సి) బట్లర్ (బి) చాహల్ 27, రాహుల్ త్రిపాఠి (సి) జేసన్ (బి) ట్రెంట్ బౌల్ట్ 0, హ్యారీ బ్రూక్ (బి) చాహల్ 13, వాషింగ్టన్ సుందర్ (సి) హెట్‌మయర్ (బి) జేసన్ 1, గ్లెన్ ఫిలిప్స్ (సి) అసిఫ్ (బి) అశ్విన్ 8, సమద్ నాటౌట్ 32, రషీద్ (స్టంప్డ్) సంజు (బి) చాహల్ 18, భువనేశ్వర్ (బి) చాహల్ 6, ఉమ్రాన్ మాలిక్ నాటౌట్ 19, ఎక్స్‌ట్రాలు :7, మొత్తం : (20 ఓవర్లలో 8 వికెట్లకు) 131.

వికెట్ల పతనం : 1-0, 2-0, 3-34, 4-39, 5-48, 6-52, 7-81, 8-95.

బౌలింగ్ : ట్రెంట్ బౌల్ట్ 4-1-21-2, అసిఫ్ 3-0-15-0, జేసన్ హెూల్డర్ 3-0-16-1, అశ్విన్ 4-0-27-1, చాహల్ 4-0-17-4, నవదీప్ సైని 4-0-34-0.

సింధు తడబాటు!

- ఫైనల్లో తెలుగు తేజం ఓటమి
- రన్నరప్ టైటిల్‌కు పరిమితం

స్పెయిన్ మాస్టర్స్ సూపర్ 300



మాడ్రిడ్ (స్పెయిన్) : రెండు సార్లు ఒలింపిక్ మెడలిస్ట్, మహిళల సింగిల్స్ మాజీ వరల్డ్ నం.2 పి.వి సింధు కెరీర్‌లో ఊహించని ఓటమి చవిచూసింది!. ప్రపంచ బ్యాడ్మింటన్‌లో అగ్రశ్రేణి షట్లర్‌గా ఎంతో మంది ప్రత్యర్థులకు, టాప్ క్రీడాకారుణులకు దారుణ పరాభవాలు రుచి చూపించిన సింధు.. స్పెయిన్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నీలో ఆ చేదు అనుభవం చవిచూసింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో పి.వి సింధు చిత్తుగా ఓడింది. ఇండోనేషియా అమ్మాయి 21-8, 21-8తో 29 నిమిషాల్లోనే టైటిల్‌ను సొంతం చేసుకుంది. చాంపియన్‌షిప్ టైటిల్ కోసం అర గంట కూడా పోరాడలేకపోయిన రెండో సీడ్ రన్నరప్ టైటిల్‌తో సరిపెట్టుకున్నది.

పోటీ ఏదీ!

ఓఇండోనేషియా షట్లర్, ఐదో సీడ్ గ్రిగోరియ మారిస్క టన్‌జంగ్‌పై సింధుకు 7-0తో ఎదురులేని రికార్డుంది. దీంతో ఫైనల్లో తెలుగు షట్లరే టైటిల్ ఫేవరేట్‌గా బరిలో నిలిచింది. కానీ సెమీఫైనల్లో రియో ఒలింపిక్స్ చాంపియన్, లోకల్ స్టార్ కరొలినా మారిన్ (స్పెయిన్)పై విజయం నమోదు చేసిన టన్‌జంగ్ ఆ జోరు ఫైనల్లోనూ చూపించింది. తొలి గేమ్ ఆరంభంలోనే 5-1తో ఆధిక్యం సొంతం చేసుకున్న టన్‌జంగ్.. సింధును ఇబ్బంది పెట్టింది. 5-7తో సింధు తేరుకున్నా.. ఆ తర్వాతే ఇండోనేషియా అమ్మాయి విశ్వరూపం మొదలైంది. 11-6తో విరామ సమయానికి ముందంజ వేసిన టన్‌జంగ్.. ద్వితీయార్థంలో సింధును చిత్తు చేసింది. లైన్ స్మాష్‌లతో సింధుపై వరుస పాయింట్లు సంపాదించింది. విరామం అనంతరం రెండు పాయింట్లే సాధించిన సింధు.. 11 నిమిషాల్లోనే తొలి గేమ్‌ను కోల్పోయింది. ఇక రెండో గేమ్ ఏమాత్రం భిన్నంగా సాగలేదు. 11-3తో విరామ సమయానికి తిరుగులేని ఆధిక్యం సాధించిన టన్‌జంగ్.. ఆ తర్వాత క్రాస్ కోర్టు స్మాష్‌లు, నెట్ దగ్గర డ్రాప్ షాట్లతో సింధుపై ఆధిపత్యం చెలాయించింది. భారత షట్లర్ కోలుకునేందుకు చేసిన ఏ ప్రయత్నం ఫలించలేదు. 21-8తో రెండో గేమ్‌ను గెల్చుకున్న టన్‌జంగ్ 29 నిమిషాల్లోనే ఫైనల్స్‌ను ముగించి స్పెయిన్ మాస్టర్స్ చాంపియన్‌గా అవతరించింది.

మహిళల సింగిల్స్ వరల్డ్ నం.11 పి.వి సింధు ప్రస్తుతం విధి చౌదరి వద్ద శిక్షణ పొందుతుంది. గతంలో కొరియా కోచ్ పార్క్ సంగ్ వద్ద శిక్షణ పొందిన పి.వి సింధు టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం, కామన్‌వెల్త్ క్రీడల్లో పసిడి పతకం సాధించింది. గాయంతో సుమారు ఆరు నెలలు బ్యాడ్మింటన్‌కు దూరమైన సింధు ఈ ఏడాది ఇండియా ఓపెన్‌తో పునరాగమనం చేసింది. ఇండియా ఓపెన్, మలేషియా ఓపెన్, ఆల్ ఇంగ్లాండ్‌లో తొలి రౌండ్లోనే ఓడిన సింధు.. స్విస్ ఓపెన్‌లో రెండో రౌండ్లో నిష్క్రమించింది. తాజాగా స్పెయిన్ మాస్టర్స్‌లో రన్నరప్‌గా నిలిచి సీజన్లో తొలిసారి మెప్పించే ప్రదర్శన చేసింది.

మనోళ్ళని పట్టించుకోవట్లే..

- అక్కడా, ఇక్కడా వివక్షే
- క్రీడాకారులకే నయం..
- అవార్డులు ఎలాగూ ఇవ్వరు
- మనోళ్ళకి ప్రోత్సాహం కరవు
- తెలుగు చిత్ర పరిశ్రమ కూడా అంతే..
- సినిమా ఫంక్షన్లలో మెరుస్తారు..
- ఇకనైనా పరిశ్రమ స్పందించాలి
- చంద్రబోస్ ఏం చేస్తున్నారంటే...

ఆస్కార్.. ప్రపంచవ్యాప్తంగా అందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తారు. నటీనటులు, సాంకేతిక నిపుణులు తమ జీవిత కాలంలో ఒక్కసారైనా ఆస్కార్‌ని దక్కించుకోవాలని ఆరాటపడుతుంటారు. తొమ్మిదిన్నర దశాబ్దాల ఆస్కార్ చరిత్రలో ఇంత వరకు మన దేశానికి ఒక్క ఆస్కార్ కూడా రాలేదు. అయితే ఆ చరిత్రను తిరగరాస్తూ 95వ ఆస్కార్ వేడుకల్లో రెండు ఆస్కార్లతో మన దేశం విజయకేతనం ఎగురవేసింది. 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలోని 'నాటు..' పాట ఒరిజినల్ సాంగ్ విభాగంలో, 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ కేటగిరీలో ప్రెస్టేజియస్ ఆస్కార్‌లను కైవసం చేసుకుని మనందర్ని గర్వపడేలా చేశాయి. అయితే 'ది ఎలిఫెంట్ విస్పరర్స్'తో పోలిస్తే విశ్వవ్యాప్తంగా ఎలుగెత్తి చాటిన తెలుగు సినిమా పాట మన దేశంలోనే వివక్ష ఎదుర్కోవటం గమనార్హం.





ఆస్కార్‌ని అందుకున్న **'ది ఎలిఫెంట్ విస్పరర్స్'** దర్శక, నిర్మాతలను, నటీనటులను తమిళనాడు ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. అంతేకాదు దర్శకురాలు కార్తికి గోన్‌స్లేవ్‌కి ఏకంగా **కోటి రూపాయల నగదుని** ముఖ్యమంత్రి **స్టాలిన్** అందజేశారు. అలాగే నటీనటులుకు సైతం చెరొక లక్ష రూపాయలు ఇచ్చారు. ప్రకృతితో మమేకమై మనుషులు ఎలా జీవించాలి?, జంతువులను ఎలా సంరక్షించాలి అనేదానికి ప్రతిబింబంగా ఈ షార్ట్ ఫిల్మ్ నిలిచిందని **రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర సమాచారశాఖా మంత్రి** వంటి తదితరులు ప్రశంసల వర్షం కురిపించి, షార్ట్ ఫిల్మ్ దర్శక, నిర్మాతల కష్టాన్ని, ప్రతిభను సముచితంగా గౌరవించారు.

సరిగ్గా ఒక్క రోజు క్రితం మహిళల ప్రపంచ బాక్సింగ్ పోటీల్లో వరుసగా రెండోసారి బంగారు పతకం సాధించిన **నిఖత్ జరీన్**కు శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో ఘనస్వాగతం లభించింది. క్రీడాశాఖామంత్రి శ్రీనివాస్‌గౌడ్, తర్వాత క్యాంప్ ఆఫీస్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమెను ఘనంగా సత్కరించారు. ఇది మచ్చుకి ఒక ఉదాహరణ మాత్రమే..

మరి ఆస్కార్‌లాంటి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకుని వస్తే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేశాయి?, చిన్న చిన్న సినిమా ఫంక్షన్లలోనూ మెరిసే సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పరిశ్రమకి ప్రభుత్వం అండగా ఉంటుందని పలుమార్లు సినిమా వేదికలపై చెప్పిన కేటీఆర్, ఏపీ ముఖ్యమంత్రి సైతం ఇదే కోవలో ఉన్నారు. కేవలం అభినందనల ట్వీట్లకే పరిమితం అయ్యారు. కేంద్రప్రభుత్వం దీనికి భిన్నంగా షార్ట్ ఫిల్మ్ దర్శక, నిర్మాతల ప్రతిభని ఆకాశానికి ఎత్తేస్తోంది. మంచిదే. గర్వకారణం కూడా. మరి ఆస్కార్‌తోపాటు అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా సత్తా ఏమిటో చాటినోళ్ళ గురించి ఒక్క ముక్క కూడా మాట్లాడకపోవడం విడ్డూరం కాదా.

తెలుగు రాష్ట్రాల విభజన జరిగిన తర్వాత సినిమా వాళ్ళకి అవార్డులు ఇవ్వడం మానేశారు. అలాంటిది ప్రతిష్టాత్మక అవార్డు తీసుకొస్తే పట్టించుకోకపోవడం బాధాకరం. ఇక తెలుగు సినిమా పరిశ్రమ మాత్రం తక్కువేం తినలేదు. తమ సినిమాల ప్రీ రిలీజ్ వేడుకలపై పెట్టే శ్రద్ధలో హీరోలు, దర్శకులు, నిర్మాతలు ఒక్కశాతం కూడా వీళ్ళ మీద పెట్టలేదు. ఓ పెద్ద వేదికపై మనోళ్ళని మనమన్నా గౌరవించి, ప్రోత్సహిద్దామనే ఆలోచనే చేయలేదు. అయితే వ్యక్తిగతంగా పలువురు విజేతలకు శాలువాలు కప్పి ఆస్కార్ తమకే వచ్చినంత చందానా ముద్దాడి మురిసిపోయారు. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాల తరపున వివక్షతకు గురైన తెలుగు పాటకి సముచిత గౌరవం అందించాల్సిన తెలుగు చిత్రసీమ కూడా స్పందించకపోవడం అత్యంత విచారకరం. ఇప్పటికైనా కనీసం తెలుగు చిత్రసీమ స్పందించి ఆస్కార్ విజేతలను గౌరవించి, తద్వారా అందరిలోనూ స్ఫూర్తిని, ఉత్సాహాన్ని నింపి యావత్ భారతీయ చిత్ర పరిశ్రమలకు మార్గదర్శిగా నిలుస్తుందని ఆశిద్దాం.

గీత రచయితగా అవకాశాలు ఇచ్చి, ప్రోత్సహించిన సంగీత దర్శకులను, దర్శకులను, నిర్మాతలను, నటీనటులను.. ఇలా తన కెరీర్ ఉన్నతికి దోహదపడిన ప్రతి ఒక్కరినీ చంద్రబోస్ కలిసి ఆస్కార్ రూపంలో కృతజ్ఞతను చాటుకున్నారు.



నవచిత్రం

రావణాసుర హిట్టు ఖాయం..

రవితేజ నటిస్తున్న క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'రావణాసుర'. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్ టీ టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మించారు. ఈనెల 7న సమ్మర్ స్పెషల్‌గా ఈ సినిమా రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రీరిలీజ్ ఈవెంట్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు.

ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ, 'మా ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ ప్రతి సెట్ చాలా అద్భుతంగా వేశారు. డివోపీ విజయ్ కన్నన్ ఎక్స్ టార్డినరీగా చేశారు. రెండు పాటలు చేసిన జికే విష్ణు, దివాకర్ మణి, ప్రసాద్ మురెళ్ళకి థ్యాంక్స్. వెంకట్, శివ ఫైట్స్ ఇరగదీశారు. మా డ్యాన్స్ మాస్టర్ శేఖర్ ఎక్సలెంట్‌గా చేశారు. ఈ సినిమా మ్యూజిక్‌కి స్పెషల్ ఎప్పియరెన్స్ భీమ్స్. నాకు ఇష్టమైన టెక్నిషియన్. ఈ సినిమాకి హర్ష వర్ధన్.. అద్భుతమైన సౌండ్ ఇచ్చాడు. మీ అందరూ ఎంజాయ్ చేస్తారు. రైటర్ శ్రీకాంత్ ఈ సినిమాతో నెక్స్ట్ లెవల్‌కి వెళ్ళాలి. తనతో 'టైగర్ నాగేశ్వరరావు' చేస్తున్నాను. మేఘా, దక్ష, పూజిత, అను, ఫరియా... హీరోయిన్స్ అంతా పర్ఫెక్ట్‌గా చేశారు. ఆదితో నాకు మంచి టైమింగ్ కుదిరింది. మా ఎడిటర్ నవీన్ నూలి.. ఈ సినిమా గురించి చాలా బాగా చెప్పాడు. చాలా నమ్మకంగా ఉన్నాం. ఈ సినిమా అందరినీ ఎంతగానో అలరిస్తుందని నా ప్రగాఢ నమ్మకం. ఏప్రిల్ 7న విజిల్స్ పడతాయి. ఈ సినిమా చాలా బావుంటుంది. నిర్మాతలుగా నాకు, అభిషేక్‌కి మంచి కాంబినేషన్ ఏర్పడుతుందని భావిస్తున్నాను. సుశాంత్ చాలా సాఫ్ట్ పర్సన్. ఈ సినిమాలో తనది ఎక్సలెంట్ క్యారెక్టర్. చాలా అద్భుతంగా చేశాడు. ఈ సినిమాతో కొత్త సుశాంత్‌ని చూడబోతున్నారు. సుధీర్ వర్మ నాకు ఇష్టమైన డైరెక్టర్. ఈ సినిమాతో నెక్స్ట్ లెవల్‌కి వెళ్లాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా ఖచ్చితంగా హిట్ అవుతుంది. చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. థియేటర్స్‌లో ఇరగదీసేద్దాం. మామూలుగా ఉండదు. సౌండ్ దద్దరిల్లుతుంది' అని తెలిపారు.



సుధీర్‌వర్మ, సుశాంత్, రవితేజ, మేఘా ఆకాష్, దక్ష

'మాస్ మహారాజాని ఎప్పుడూ ఇలా చూసి ఉండరు. సుధీర్ అద్భుతమైన డైరెక్టర్. రవితేజతో పని చేయడం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్' అని సుశాంత్ చెప్పారు.

దర్శకుడు సుధీర్ వర్మ మాట్లాడుతూ,'ఈ సినిమాలో థ్రిల్ అవుతారు, షాక్ అవుతారు. ఇందులో సుశాంత్ మరో సర్‌ప్రైజ్. ఆయన్ని కొత్తగా చూపించానని భావిస్తున్నాను. శ్రీకాంత్ అద్భుతమైన కథ ఇచ్చారు. రవితేజ గురించి ఎంత చెప్పినా తక్కువే' అని అన్నారు.

నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ,'ఈ వేడుక చూస్తుంటే 50 రోజుల పండగలా వుంది. ఈనెల 7 తర్వాత .. ఇక్కడే యాభై రోజుల పండగ చేసి బ్లాక్ బస్టర్ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుందాం' అని అన్నారు.

కాస్ట్యూమ్స్ కృష్ణ కన్నుమూత


సీనియర్ నటుడు, నిర్మాత కాస్ట్యూమ్ కృష్ణ కన్నుమూశారు. గత కొన్నాళ్ళుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని స్వగృహంలో ఆదివారం తుదిశ్వాస విడిచారు. విజయనగరం జిల్లా లక్కవరపు కోటలో జన్మించిన కృష్ణ 1954లో చెన్నై వెళ్లి అసిస్టెంట్ కాస్ట్యూమర్‌గా సినిమా రంగంలోకి ప్రవేశించారు. అతి తక్కువ కాలంలోనే కాస్ట్యూమ్ డిజైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన ఎన్టీఆర్, ఏఎన్నార్, చిరంజీవి లాంటి స్టార్ హీరోలతో పాటు వాణిశ్రీ, జయసుధ, జయప్రద, శ్రీదేవిలాంటి



అగ్ర కథానాయికలను కూడా తన అత్యద్భుతమైన కాస్ట్యూమ్స్ డిజైనింగ్‌తో ప్రేక్షకులను మెప్పించారు. కోడి రామకృష్ణ దర్శకత్వంలో వచ్చిన 'భారత్ బంద్' సినిమాతో నటుడిగా పరిచయం అయ్యారు. 'పెళ్లాం చెబితే వినాలి', 'అల్లరి మొగుడు', 'దేవుళ్ళు', 'మా ఆయన బంగారం', 'విలన్', 'పుట్టింటికి రా చెల్లి', 'పెళ్ళిపందిరి' వంటి తదితర సినిమాల్లో విలన్‌గా, తాతగా, తండ్రిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఇలా విభిన్నమైన పాత్రలను పోషించి అలరించారు. ముఖ్యంగా ఆయన డైలాగ్ డిక్షన్, హావభావాలు మెస్మరైజ్ చేసేవి. నటుడిగానే కాకుండా అభిరుచిగల నిర్మాతగానూ ఆయన తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. 8 చిత్రాలను నిర్మించడంతోపాటు అప్పట్లో డిస్ట్రిబ్యూటర్‌గా నష్టాల్లో ఉన్న దిల్‌రాజుకు లిఫ్ట్ ఇచ్చిన నిర్మాతగానూ కాస్ట్యూమ్స్ కృష్ణకి మంచి పేరు దక్కింది. నిర్మాతగా, నటుడిగా, కాస్ట్యూమ్ డిజైనర్‌గానే కాకుండా మంచి మనసున్న మనిషి కాస్ట్యూమ్స్ కృష్ణ మృతిపట్ల పలువురు పరిశ్రమ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

పరారీకి విశేష ప్రేక్షకాదరణ

యోగేశ్వర్, అతిథి జంటగా సాయి శివాజీ దర్శకత్వంలో జివివి గిరి నిర్మించిన లవ్ అండ్ క్రైమ్ కామెడీ ఎంటర్టైనర్ 'పరారీ'. గాలి ప్రత్యూష సమర్పణలో శ్రీ శంకర ఆర్ట్స్ పతాకంపై రూపొందిన ఈ చిత్రం మార్చి 30న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చి, విడుదలైన అన్నీ థియేటర్స్‌లో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో సుమన్ మాట్లాడుతూ, 'మా నిర్మాత గిరికి ఈ సినిమా హిట్ కావడం చాలా సంతోషంగా ఉంది. ప్రతి గురు, శుక్రవారం ఎంతో మంది హీరోలు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంటారు. అయితే యోగేష్ నటించిన ఈ సినిమా చాలా బాగుంది. ఇందులో హీరో ఫైట్స్, పాటలు బాగా చేశాడు అనే కామెంట్స్ వచ్చాయి. రిలీజ్ అయిన ప్రతి చోట ప్రేక్షకులనుండి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇందులో నేను పోలీస్ ఆఫీసర్‌గా మంచి పాత్రలో నటించాను. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి ధైర్యంగా వెళ్లి చూసే విధంగా తెరకెక్కిన సినిమా ఇది' అని తెలిపారు. 'మా సినిమాకు మంచి టాక్ రావడం ఆనందంగా ఉంది. ఇందులో హీరో సాంగ్స్, ఫైట్స్ బాగా చేశాడని చాలా మంది ఫోన్ చేసి అభినందిస్తున్నారు. అలాగే డిస్ట్రిబ్యూటర్స్ కూడా సినిమా బాగుంది చెపుతున్నారు. అందుకే సోమవారం నుండి థియేటర్స్ కూడా పెంచుతున్నాం' అని నిర్మాత గిరి చెప్పారు. హీరో యోగేశ్వర్ మాట్లాడుతూ, 'ఇది నా మొదటి చిత్రం. సినిమాని చూసిన వారందరూ చాలా బాగా చేశావని కాంప్లిమెంట్స్ ఇస్తుంటే చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు.



యోగేశ్వర్

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

హుగ్లీలో మళ్లీ ఘర్షణలు

- నిప్పు రాజేస్తున్న పరివార్ మూకలు



హుగ్లీ : పశ్చిమ బెంగాల్‌లో మత ఘర్షణలను రాజేసేందుకు సంఘపరివార్ శ్రీరామనవమి ర్యాలీలను అవకాశంగా వినియోగించుకుంటోంది. రామనవమి నాడు రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికిపైగా ర్యాలీలను బీజేపీ, ఆర్ఎస్ఎస్ నిర్వహించాయి. పలుచోట్ల రంజాన్ వేడుకలు నిర్వహించుకుంటున్న మసీదుల వద్ద ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించాయి. పొరుగున ఉన్న హౌరా జిల్లాలో అల్లర్లు, గృహ దహనాలు, వాహన దహనాలు చోటుచేసుకున్నాయి. నవమి ముగిసి రెండు రోజులైన తరువాత ఆదివారం సాయంత్రం హుగ్లీ జిల్లా రిష్రా పోలీస్ స్టేషన్ పరిధి జీటి రోడ్డులో బీజేపీ, ఆర్ఎస్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. ఆ సమయంలో రాళ్లు పడటంతో ఉద్రిక్తత నెలకొందని, పరిస్థితిని అదుపు చేశామని పోలీసులు తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యే బిమన్‌ఘోష్ గాయపడినట్లు ఆ పార్టీ నాయకులు చెప్పారు. ర్యాలీలో ఉన్న వారు, స్థానికులు, పోలీసులు కూడా గాయపడ్డారని చెప్పారు. రంజాన్ మాసంలో ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు నవమి ముగిసిన రెండు రోజుల తర్వాత ర్యాలీ నిర్వహించారని టీఎంసీ అధికార ప్రతినిధి మజుందార్ విమర్శించారు.

మతోన్మాద కుట్రలను తిప్పికొట్టండి : సలీం

శాంతి, సామరస్యాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్రలను తిప్పికొట్టాలని సిపిఎం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం పిలుపునిచ్చారు. హౌరాలో ఆదివారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

సాహిత్యంతోనే సమాజ వికాసం

- ప్రజా గాయని విమలక్క

నవతెలంగాణ-ముషీరాబాద్

సాహిత్యం సమాజ వికాసానికి దోహదపడుతుందని ప్రజా గాయని విమలక్క అన్నారు. ప్రపంచంలో ప్రజల కోసం జరిగిన పోరాటాలన్నింటికీ సాహిత్యం బాసటగా నిలిచిందని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర 6వ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విమలక్క మాట్లాడుతూ.. బహుజన సాహిత్య అకాడమీ దేశస్థాయిలో బహుజనుల చైతన్యం కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ.. దేశంలో బహుజన రాజ్యాధికారం చైతన్యం కోసం అన్ని రాష్ట్రాల్లో రాష్ట్ర సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేశారు. ఢిల్లీలో ఆల్ ఇండియా బహుజన రైటర్స్ నేషనల్ కాన్ఫరెన్స్ అక్టోబర్ 15న నిర్వహించినట్టు తెలిపారు కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జంపన శ్రీనివాస్ గౌడ్, మహారాష్ట్ర కార్యదర్శి అంది శ్రీనివాస్, ఉత్తరాఖండ్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాదేవి రమేష్, అధ్యక్షులు కనుకుంట్ల విజయకుమార్, నాయకులు నేరేడు కృష్ణ, ఆరు వనిత, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశాలకు ఆహ్వానం లేదు

- సీఎం కేసీఆర్ మాటే శిరోధార్యం:

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు జరుగుతున్నాయనీ, దురదృష్టం ఏమిటంటే తన నియోజకవర్గంలో ఆత్మీయ సమావేశాలకు మాత్రం తనకు ఆహ్వానం లేదని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ మాటే తనకు శిరోధార్యం అన్నారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తానెందుకు కార్యక్రమాల్లో పాల్గొనడంలేదని.. ఇటీవల జరిగిన ధర్మసాగర్ ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి అడగటం వల్ల వివరణ ఇస్తున్నట్టు చెప్పారు. తన వెంట ఉండే కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులకు కొన్ని అనుమానాలు నివృత్తి చేసే బాధ్యత తనపై ఉందనీ, లేదంటే తప్పుడు సమాచారం వెళ్లే అవకాశం ఉందన్నారు. పార్టీ పటిష్టతకు దోహదపడే ఆత్మీయ సమావేశాలకు నియోజకవర్గంలోని ఎంపీ, ఎమ్మెల్సీ, జిల్లా, కార్పొరేషన్ చైర్మెన్, రాష్ట్ర స్థాయి కార్యవర్గ ప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, అందరినీ పిలుచుకొని ఆత్మీయంగా నిర్వహించుకోవాలని స్పష్టంగా సీఎం కేసీఆర్ సూచించారని చెప్పారు. 2014, 2018 శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ బీఫామ్ ఇచ్చిన అభ్యర్థికి ప్రతి ఒక్కరం సహకరించామని, సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీ గెలుపు కోసం చిత్తశుద్ధితో పనిచేసి వాళ్లని గెలిపించుకున్నామని గుర్తుచేశారు. ఇటీవల సోడాశ్‌పల్లిలో కేటీఆర్ బహిరంగసభ నిమిత్తం తన దగ్గరికి వచ్చి సాయమడిగారనీ, కానీ పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు మాత్రం పిలవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా సీఎం కేసీఆర్, పార్టీ గమనిస్తున్నదనీ, ఇలాంటి పద్ధతి సరైంది కాదన్నారు. ఇక్కడ తన నిజాయితీ, తాను చేసిన పనులే తనని ఇప్పటివరకు కాపాడుతున్నాయని తెలిపారు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గొర్రెల మందపై కుక్కల దాడి

- పలు జిల్లాల్లో 55 జీవాలు మృత్యువాత



నవతెలంగాణ-ముస్తాబాద్/కడెం

పలు జిల్లాల్లో పెరుగుతున్న వీధి కుక్కల దాడి గ్రామస్తులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా గొర్రెల మందలపై దాడిచేస్తూ వాటి మృతికి కారణమవుతున్నాయి. దాంతో గ్రామస్తులు తీవ్రంగా నష్టపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆదివారం రాజన్న సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల్లో గొర్రెల మందపై వీధి కుక్కల దాడి చేయడంతో 55 జీవాలు మృత్యువాత పడ్డాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని రైతు చిట్టవేని నరసింహులకు చెందిన గొర్రెల మందపై వీధికుక్కలు దాడిచేయగా, 35జీవాలు మృతిచెందాయి. సుమారు రూ. 3.50 లక్షల విలువ చేసే జీవాలు మృత్యువాత పడ్డాయని బాధిత నిరుపేద రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.నిర్మల్ జిల్లాలోని కడెం మండలం అంబారిపేట్ గ్రామంలో గొర్రెల యజమాని కొండవేణి కొమురయ్యకు చెందిన గొర్రెల కొట్టంలోకి చొరబడిన వీధి కుక్కలు గొర్రెలపై దాడిచేశాయి. ఈ దాడిలో దాదాపు 20 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో 5 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు రూ. 2.50 లక్షలకు పైగా ఉంటుందని బాధితుడు తెలిపారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ తమకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు. గ్రామంలో వీధి కుక్కలు ప్రజలు, గొర్రెలు, కోళ్లపై దాడులు చేస్తూ వీరంగం సృష్టిస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

పార్టీకి, ప్రజలకు వారధిగా ఆత్మీయ సమ్మేళనాలు

- సీఎం కేసీఆర్ సందేశంతో ప్రారంభించండి
- సోషల్ మీడియా కమిటీలు బలోపేతం చేయాలి
- టెలికాన్ఫరెన్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల, గ్రామస్థాయిల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కే తారకరామారావు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమ్మేళనాలు పార్టీకి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు రాసిన సందేశంతోనే ఇవి ప్రారంభం కావాలని చెప్పారు. ప్రజలకు దగ్గరయ్యేందుకు, ప్రతిపక్షాల ఆరోపణలను ధీటుగా తిప్పికొట్టేందుకు సోషల్ మీడియా కమిటీలను మరింత బలోపేతం చేసుకోవాలని అన్నారు. ఆత్మీయ సమ్మేళనాలపై ఆదివారంనాడాయన ఆయా జిల్లాల బాధ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణను ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కేసీఆర్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనాల నిర్వహణపై పార్టీ సీనియర్ నేత, మాజీ స్పీకర్ మధుసూదనాచారి ఆధ్వర్యంలో పది మందితో కమిటీని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్న తీరును పరిశీలిస్తుందన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్యేలు కమిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కమిటీ ద్వారానే సీఎం కేసీఆర్ పార్టీ కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ తీరు, అభిప్రాయాలు తీసుకుంటారని తెలిపారు. ఎన్నికల సంవత్సరం అయినందున ఎమ్మెల్యేలందరూ అత్యంత చురుకైన పార్టీ కార్యకర్తలతో ఒక బందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ బందం ద్వారా అటు పార్టీకి ప్రజలకు నిరంతరం సమాచారం అందించడం, పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునేలా ప్రణాళిక చేసుకోవాలని చెప్పారు.

అన్ని నియోజకవర్గాల్లో సామాజిక మాధ్యమాల ద్వారా పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకుపోయేందుకు సోషల్ మీడియా కమిటీలు మరింత బలోపేతం చేసుకోవాలని తెలిపారు. మే నెల వరకు ఈ సమ్మేళనాలు నిర్వహించుకోవచ్చని సీఎం కేసీఆర్ అనుమతి ఇచ్చారన్నారు. సీఎం కేసీఆర్ రాసిన ఆత్మీయ సందేశం ప్రతి కార్యకర్తకు అందేలా అవసరమైన కరపత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. పార్టీ తరఫున ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పదవుల్లో కొనసాగుతున్న ప్రతి ఒక్కరూ ఈ సమ్మేళనాల్లో పాల్గొనేలా ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు చొరవ తీసుకోవాలని చెప్పారు. తెలంగాణ రాకముందు ఉన్న పరిస్థితులు, రాష్ట్రం వచ్చిన తర్వాత జరిగిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు.

సరళ భాషలో బిల్లులు రూపొందించండి

సామాన్యులు అర్థం చేసుకునేలా ఉండాలి : పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

న్యూఢిల్లీ : బిల్లుల ముసాయిదాలను సామాన్యులు అర్థం చేసుకునేలా సరళమైన భాషలో రూపొందించాలని పార్లమెంటరీ ప్యానెల్ సిఫార్సు చేసింది. పార్లమెంట్‌కు న్యాయ, సిబ్బందికి సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన నివేదికను సమర్పించింది. ప్రస్తుతం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖలోని ముసాయిదా బిల్లులన్నీ దేశంలోని మేధావులు, చట్టపరమైన చతురత, పరిజ్ఞానం ఉన్నవారే అర్థం చేసుకోగలరని పేర్కొంది. "పార్లమెంటుకు సమర్పించే బిల్లులను సామాన్యులు అర్థం చేసుకోవడం చాలా కష్టం. అందువల్ల, ప్రతిపాదిత లక్ష్యం గురించి సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా సరళమైన భాషలో బిల్లులను రూపొందించాలి. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు-2022, ఇండియన్ టెలికమ్యూనికేషన్ బిల్లు-2022 వంటి బిల్లులను ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చింది. వాటిని అర్థం చేసుకోవడం సామాన్యులకు చాలా కష్టం" అని కమిటీ పేర్కొంది. "శాసన విభాగం కీలకమైన ఆదేశం ఏమిటంటే, కీలకమైన ప్రభుత్వ పత్రాలను పరిశీలించడం, వివిధ మంత్రిత్వ శాఖల ముసాయిదా ఆర్డినెన్స్‌లు, బిల్లులను రూపొందించడంలో సహాయపడటం, తద్వారా అవి పార్లమెంటరీ, న్యాయపరమైన పరిశీలన సమయంలోమంచిగా ఉండగలవు" అని కమిటీ తెలిపింది.

ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకంతో సహా ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఈ విభాగం నోడల్ ఏజెన్సీగా కూడా ఉందని, ఇది ప్రజాప్రాతినిధ్య చట్టం-1950, 1951, సంబంధిత ఎన్నికల నియమాలతో కూడా వ్యవహరిస్తుందని తెలిపింది. 2022 జనవరి 1 నుంచి 2022 డిసెంబర్ 31 వరకు 28 శాసన బిల్లులను ప్రవేశపెట్టడానికి పార్లమెంటుకు పంపినట్టు శాసన విభాగం కమిటీకి తెలిపింది. పార్లమెంటు ముందు పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ఈ కాలంలో ప్రవేశపెట్టిన వాటిలో 23 చట్టాలుగా రూపొందించబడ్డాయని పేర్కొంది. అలాగే, ఈ కాలంలో ఆర్టికల్ 240 కింద ఆరు నిబంధనలను రాష్ట్రపతి ప్రకటించారు. 2,332 సబార్డినేట్ నియమాలు, నిబంధనలు, ఆదేశాలు, నోటిఫికేషన్‌లు డిపార్ట్‌మెంట్‌తో పరిశీలించబడ్డాయని తెలిపింది.

ఎస్‌సీఐలో ప్రయివేటీకరణ సహేతుకం కాదు

పీఎస్‌యుల్లో పెట్టుబడుల ఉపసంహరణపై పునరాలోచించాలి

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

న్యూఢిల్లీ : దేశంలోని ఏకైక ప్రభుత్వ యాజమాన్య షిప్పింగ్ కంపెనీ అయిన షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌సిఐ)లో పెట్టుబడుల ఉపసంహరణ (ప్రయివేటీకరణ) సహేతుకం కాదని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొంది. అలాగే లాభదాయక, ప్రధాన రంగ ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యు)ల్లో పెట్టుబడుల ఉపసంహరణ చర్యను తప్పుపట్టింది. ఇటీవల పార్లమెంట్‌లో రవాణా, పర్యాటకం, సంస్కృతి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ వైసీపీ ఎంపీ వి.విజయసాయి రెడ్డి సమర్పించిన నివేదిక లాభదాయకమైన, ప్రధాన ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణను వ్యతిరేకించింది. "నష్టాల్లో ఉన్న పీఎస్‌యుల (ప్రభుత్వ రంగ సంస్థలు) పెట్టుబడుల ఉపసంహరణను సమర్థించవచ్చు. అయితే ముఖ్యంగా ప్రధాన రంగాలలో మంచి పనితీరు కనబరుస్తున్న పిఎస్‌యులు స్వల్పకాలిక ఆర్థిక లాభాల కోసం త్యాగం చేయకూడదు"అని పేర్కొంది. లాభదాయకమైన పిఎస్‌యుల, ముఖ్యంగా ప్రధాన రంగాలలో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రభుత్వం పునరాలోచించాలని సిఫార్సు చేస్తూ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి వ్యూహాత్మక ఆస్తి దాని ఆర్థిక విధానానికి మాత్రమే కాకుండా సముద్ర భద్రతకు కూడా కీలకమని పార్లమెంటరీ కమిటీ పేర్కొంది.

2020 నవంబర్‌లో ఎస్‌సీఐలో పెట్టుబడుల ఉపసంహరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. నెల తరువాత డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) ఎస్‌సిఐలో తన మొత్తం 63.75 శాతం వాటాను ఉపసంహరించుకోవడానికి ఆసక్తి వ్యక్తీకరణని ఆహ్వానించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొమ్మిది నెలల్లో ఎస్‌సీఐ రూ.468 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇది 5.311 మిలియన్ డిడబ్ల్యుటి (డెడ్‌వెయిట్ టన్నేజ్), 2.94 మిలియన్ జీటి (స్థూల టన్నేజ్), దాదాపు 26 శాతం భారతీయ టన్నులతో 59 నౌకలను కలిగి ఉంది.

జాతీయ వ్యూహాత్మక ప్రయోజనాలను పరిరక్షించడానికి సమతుల్యతను కొనసాగించాలని స్టాండింగ్ కమిటీ పేర్కొంది. "ఎస్‌సిఐ దేశంలోని అతిపెద్ద వ్యాపారి కార్గో క్యారియర్ మాత్రమే కాదు, ఇది భారతీయ ఆఫ్‌షోర్ మెరైన్ వ్యాపారంలో కూడా వైవిధ్యభరితంగా ఉంది. అత్యంత ప్రత్యేకమైన నౌకలను నిర్వహించడంలో, నిర్వహణలో నైపుణ్యాన్ని పొందింది" అని కమిటీ తన నివేదికలో పేర్కొంది.

కేంద్రం తీరుతో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకం

- విపక్షాలు ఏకమవడం అవసరం : శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో భవిష్యత్‌లో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారనుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు మోడీ ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. దేశాన్ని సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలు పాలిస్తున్నాయని, ఇది దేశమనుగడకు ప్రమాదకరమన్నారు. పార్లమెంటరీ వ్యవస్థకు విఘాతం కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర హక్కులను జీఎస్టీ పేరుతో హరించి వేస్తుందని, గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధికి అడ్డం పడుతున్నారని విమర్శించారు. దేశంలోనే తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,17,578 ఉందని కేంద్రమే ప్రకటించిందని, దేశంలోనే అగ్రభాగంలో ఉన్నామని చెప్పారు. అభివృద్ధి పథంలోనూ తెలంగాణ ముందంజలో ఉందన్నారు. కేంద్రం తీరు పట్ల కేసీఆర్ బలంగా కొట్లాడుతున్నారని, దీనికి అన్ని పక్షాలు కలిసి రావాలని కోరారు. భవిష్యత్‌లో బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలు అన్ని కలిసే అవకాశం ఉందని చెప్పారు. పేపర్ లీకేజీపై ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదన్నారు. పరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే 1.36 లక్షల ఉద్యోగాలు కల్పించారని, మరో 80 వేల ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సమయం వచ్చినప్పుడు, అవసరం అనుకున్నప్పుడు తన వారసుడు రాజకీయాల్లోకి వస్తారని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. బీజేపీని అడ్డుకున్నందుకే కమ్యూనిస్టు పార్టీలతో బీఆర్ఎస్ కలిసి పనిచేస్తుందని, భవిష్యత్ లో కూడా కలిసి పని చేస్తారని చెప్పారు. మిర్యాలగూడ నియోజకవర్గం భాస్కర్‌రావు నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. భవిష్యత్‌లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికమన్నారు.

పెరిగిన నిరుద్యోగ రేటు..తగ్గిన ఉపాధి రేటు

మూడు నెలల్లో ఇదే గరిష్ట స్థాయి



- మార్చిలో 7.8 శాతానికి పెరుగుదల
- 36.7 శాతానికి పడిపోయిన ఉపాధి రేటు
- హర్యానాలో అత్యధికం...ఛత్తీస్‌గఢ్ అత్యల్పం
- సీఎంఐఈ నివేదిక స్పష్టం

న్యూఢిల్లీ : దేశంలో నిరుద్యోగ రేటు మళ్లీ పెరిగింది. మరోపక్క ఉపాధి రేటు తగ్గింది. మూడు నెలల్లో గరిష్ట స్థాయికి చేరుకుంది. ఆదివారం సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నది. మార్చిలో 7.80 శాతం నిరుద్యోగ రేటు నమోదైంది. పట్టణ నిరుద్యోగ రేటు 8.51శాతం కాగా, గ్రామీణ నిరుద్యోగ రేటు 7.47 శాతం. ఇందులో జనవరిలో 7.14 శాతమున్న నిరుద్యోగ రేటు ఫిబ్రవరి నాటికి 7.45 శాతానికి పెరిగింది. అదికాస్తా మార్చిలో 7.80 శాతానికి పెరిగింది. దేశంలో అత్యధికంగా నిరుద్యోగ రేటు నమోదైన అయిన రాష్ట్రాల్లో 26.8 శాతంతో హర్యానా, 26.4 శాతంతో రాజస్థాన్, 23.1 శాతంతో జమ్మూ కాశ్మీర్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. 20.7 శాతంతో సిక్కిం, 17.6 శాతంతో బీహార్, 17.5 శాతంతో జార్ఖండ్, 15.9 శాతంతో గోవా, 11.7 శాతంతో హిమాచల్ ప్రదేశ్, 9.7 శాతంతో ఢిల్లీ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మిగిలిన రాష్ట్రాలన్నీ జాతీయ సగటు కంటే తక్కువ నిరుద్యోగ రేటును నమోదు చేసుకున్నాయి. 0.8 శాతంతో ఛత్తీస్‌గఢ్ అత్యల్ప నిరుద్యోగ రేటు నమోదు చేసుకుంది.

ఉపాధి రేటు ఫిబ్రవరిలో 36.9 శాతం నుంచి మార్చిలో 36.7 శాతానికి పడిపోయింది. సంఖ్య పరంగా ఉపాధి రేటు 409.9 మిలియన్ల నుంచి 407.6 మిలియన్లకు పడిపోయింది. "మార్చిలో దేశ కార్మిక మార్కెట్లు క్షీణించాయి. నిరుద్యోగిత రేటు ఫిబ్రవరిలో 7.5 శాతం నుంచి మార్చిలో 7.8 శాతానికి పెరిగింది. శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు ఏకకాలంలో పడిపోవడంతో దీని ప్రభావం 39.9 శాతం నుంచి 39.8 శాతానికి పడిపోయింది" అని సీఎంఐఈ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ వ్యాస్ తెలిపారు.

ఏపీలో స్వల్పంగా పెరుగుదల

తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో 7.5 శాతంతో జాతీయ సగటు కంటే తక్కువ నిరుద్యోగ రేటు నమోదైంది. అయితే ఏపీలో జనవరి నెలలో 5.5 శాతం నిరుద్యోగ రేటు నమోదు కాగా, ఫిబ్రవరి నాటికి 6.6 శాతానికి పెరిగింది. మార్చిలో 7.5 శాతానికి పెరిగింది. తెలంగాణలో 5.2 శాతంతో జాతీయ సగటు కంటే తక్కువ నిరుద్యోగ రేటు నమోదైంది. అయితే గత నెల ఫిబ్రవరి (5.8 శాతం) కంటే స్వల్పంగా తగ్గింది.

జనరిక్ మెడిసిన్స్‌నే రాయాలి

- కామ్రేడ్ శేఖర్ జనరిక్ మెడికల్ షాపు ప్రారంభోత్సవంలో డాక్టర్ ఇక్బాల్ జవేద్



నవతెలంగాణ సంతోష్‌నగర్

జనరిక్ మెడిసిన్స్‌నే ప్రభుత్వ వైద్యులు ప్రిస్క్రిప్షన్‌గా రాయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇక్బాల్ జావేద్ సూచించారు. హైదరాబాద్‌లోని సంతోష్ నగర్ ఐఎస్ సదన్ చౌరస్తాలో సీఐటీయూ కార్యాలయం ముందు భాగంలో ఆదివారం కామ్రేడ్ శేఖర్ జనరిక్ మెడికల్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ జావేద్ మాట్లాడుతూ.. వ్యాధులు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించే పని ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రూల్స్ ప్రకారం బ్రాండెడ్ మందులను కాకుండా జనరిక్ మందులనే ప్రభుత్వ వైద్యులు ప్రిస్క్రిప్షన్‌గా రాయాలని ఉన్నప్పటికీ అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల బడా ఫార్మా కంపెనీలు వేలకోట్ల రూపాయలను సామాన్య ప్రజల నుంచి దోపిడీ చేస్తున్నాయని తెలిపారు. ఎస్‌వీకే ట్రస్ట్ కార్యదర్శి ఎస్. వినయ్ కుమార్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుంచి 12 శాతం మందుల ధరలు పెంచుకోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వీలు కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎండీ అబ్బాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, శేఖర్ సత్తేమని, డాక్టర్ శారద, డాక్టర్ ఫర్విన్ సుల్తానా, ట్రస్ట్ మెంబర్ సోమయ్య, సోషల్ ఆర్గనైజర్ ఉమర్, ఎండీ.అబ్దుల్ సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

'పేపర్ లీకేజీని సీబీఐకి అప్పగించాల్సిందే'

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పేపర్ లీకేజీ కేసును సీబీఐకి అప్పగించాలని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం నాంపల్లిలోని మదీనా ఎడ్యూకేషనల్ సొసైటీలో కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి అధ్యక్షతన 'టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ-ప్రభుత్వ వైఫల్యం' అనే అంశంపై రాజకీయ పార్టీ అధ్వర్యంలో రౌండ్‌టేబుల్ జరిగింది. ఈ సందర్భంగా ప్రశ్నా పత్రాల వ్యాపార పెద్దలను రాష్ట్ర ప్రభుత్వం రక్షించే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. అందుకే కేసును సిబిఐకి అప్పగించాలనీ, పరీక్షలు సక్రమంగా జరుగుతాయన్న నమ్మకం లేదనీ, అందుకే చైర్మెన్, సెక్రటరీలను తొలగించాలనీ, పరీక్షలు వాయిదా కారణంగా నష్టపోయిన విద్యార్థులందరికి రూ 50వేలు ఇవ్వాలనీ, టీఎస్‌పీఎస్సీ సంస్కరణలను గుర్తించేందుకు సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సమావేశం తీర్మానించింది.

టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశప్ప, సీపీఐ(ఎంఎల్) నేతలు గోవర్ధన్, చలపతిరావు, ప్రొఫెసర్లు విశ్వేశ్వరరావు, గాలి వినోద్ కుమార్, కాశీం, గద్దర్, విద్యార్థి, యువజన సంఘాల అధ్యక్షులు, ప్రజాసంఘాల నేతలు మాట్లాడారు.

బెల్లంపల్లి ఎమ్మెల్యేకు మావోయిస్టుల హెచ్చరిక

నవతెలంగాణ-హాజీపూర్

బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు సీపీఐ(మావోయిస్టు) కోల్ బెల్ట్ ఏరియా కమిటీ కార్యదర్శి ప్రభాత్ వార్నింగ్ ఇస్తూ లేఖ విడుదల చేశారు. లేఖలో పొందుపర్చిన వివరాల ప్రకారం.. సమస్యలతో వచ్చే మహిళలను ప్రలోభపెట్టి లొంగదీసుకోవడం అలవాటుగా మారిందని, పలు మార్లు హెచ్చరించినా తన పద్ధతి మార్చుకోవడం లేదని పేర్కొన్నారు. రౌడీయిజం చేస్తూ, భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆరిజిన్ డైరీకి ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని, ఎమ్మెల్యే వల్లనే రైతులు నష్టపోయారని తెలిపారు. ఎమ్మెల్యేకు డైరీ నిర్వాహకులు అమ్మాయిలను సరఫరా చేశారని ఆరోపించారు. రైతుల నుంచి వసూలు చేసిన డబ్బులను వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ లేఖపై పోలీసులు విచారణ చేపట్టినట్టు సమాచారం.

పబ్లిక్ సర్వెంట్ల ఆస్తుల తనిఖీ యంత్రాంగం ఉండాలి

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

న్యూఢిల్లీ : పబ్లిక్ సర్వెంట్లు (ఐఎఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు) దాఖలు చేసిన ఆస్తుల వివరాల వాస్తవికతను తనిఖీ చేయడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, లా అండ్ జస్టిస్ సంబంధిత స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేసింది. పార్లమెంట్‌కు స్టాండింగ్ కమిటీ తన నివేదికను సమర్పించింది. పెద్ద సంఖ్యలో ఐఎఎస్ అధికారులు వార్షిక స్థిరాస్తి రిటర్న్‌లను దాఖలు చేయలేదని పేర్కొంటూ, పార్లమెంటరీ కమిటీ దానిని పరిశీలించేందుకు ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖను కోరింది. 2011 నుంచి 2022 కాలంలో 1,393 మంది ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) అధికారులు తమ ఆస్తుల వివరాలను దాఖలు చేయలేదని కమిటీ పేర్కొంది. "ప్రభుత్వ పరిపాలనలో అవినీతి విస్తృత పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ ఉద్యోగులు వార్షిక స్థిరాస్తి రిటర్న్‌లను సమర్పించని అంశాన్ని వివరంగా పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అవినీతిని నిరోధించే లక్ష్యంతో సమర్థవంత పద్ధతులను రూపొందించి, ప్రోత్సహించాలని ఆదేశించే అవినీతికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్ (యుఎన్‌సిఎసి)పై భారతదేశం సంతకం చేసిందని గుర్తు చేసింది. యుఎన్‌సిఎసికి సంబంధించిన అంశాలతో సహా అవినీతి నిరోధక శాఖకు పర్సనల్, ట్రైనింగ్ డిపార్టమెంట్ నోడల్ విభాగమని కమిటీ పేర్కొంది. ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్), ఇతర ఆలిండియా సర్వీస్‌లో ఉన్నభార్యా భర్తల జంటను ఒకే దగ్గర పోస్టింగ్ ఇచ్చే అంశాన్ని పరిగణనలోకి తీసుకొని, తగిన మార్గదర్శకాలు రూపొందించాలని కమిటీ సూచించింది.

డొనాల్డ్ ట్రంప్ అభిశంసన..దివాళాకోరు రాజకీయ డైవర్షన్

వాషింగ్టన్: ఒక మాజీ పోర్న్‌స్టార్‌కు డొనాల్డ్ ట్రంప్ తరపున కొంత పైకం చెల్లించటం జరిగిందనే ఆరోపణపై న్యూయార్క్ గ్రాండ్ జూరీ ట్రంప్‌ను అభిశంసించింది. ఒక మాజీ అమెరికా అధ్యక్షుడిపైన ఇటువంటి ఆరోపణలు రావటం అమెరికా రాజకీయాల దిగజారుడుతనాన్ని సూచిస్తోంది. ఈ అభిశంసనకు ప్రజాస్వామిక, రాజకీయ ప్రాధాన్యత లేదు. డెమోక్రాటిక్ పార్టీ తన రాజకీయ ప్రత్యర్థి ట్రంప్ పైన ఇంత నీచమైన దాడికి దిగటానికి సిద్ధపడటం ఆశ్చర్యం. సదరు పోర్న్ సినిమా తార స్టోర్మీ డేనియల్స్‌కి 2016లో అమెరికా అధ్యక్షుడు కాకముందు చెల్లించిన మొత్తాన్ని గురించి ట్రంప్ అబద్ధం ఆడాడనీ, తప్పుడు లెక్కలు రాశాడని అతనిపై అభియోగం మోపబడింది. ఈ విషయంపైనా డెమోక్రాటిక్ పార్టీ దృష్టిని కేంద్రీకరించటంవల్ల రిపబ్లికన్ పార్టీలోని ఫాసిస్టు విభాగం బలోపేతం అవుతుంది. తనను బలిపశువును చేశారని చెప్పుకునే అవకాశం ట్రంప్‌నకు ఇచ్చినట్టవుతుంది. 2021లో జరిగిన అధ్యక్ష ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు చేసిన తిరుగుబాటుతో పాటు ట్రంప్ అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం జరిగింది. వాటినన్నింటినీ వదలి ట్రంప్ పైన ఇటువంటి పనికిమాలిన ఆరోపణపైన డెమోక్రాటిక్ పార్టీ ఎందుకు తన దృష్టిని కేంద్రీకరిస్తున్నదన్న ప్రశ్న ముందుకు వస్తోంది. దీనికి కారణం రష్యా, చైనాలతో అమెరికా-నాటో కూటమి యుద్ధం చేయటానికి రిపబ్లికన్లతో రాజీపడి ఐక్యతను సాధించే ప్రక్రియలో భాగంగా ఇదంతా జరుగుతుందనే అభిప్రాయం అమెరికా రాజకీయాలను నిశితంగా పరిశీలించే వారిలో ఉంది.